అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 10-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 191 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

రిపోర్ట్ కార్డు

ప్రశ్నాపత్రాల లీకేజీ, వంతెనలు కూలటం, రైలు ప్రమాదాలు

మొదటి నెలలో మోడీ ప్రభుత్వ పనితీరు

1952లో జరిగిన మొదటి పార్లమెంటరీ ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఇంతగా తన రేటింగ్‌ను దిగజార్చుకోలేదు. అలాంటిది వరుసగా మూడో సారి తక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన.. మోడీ రేటింగ్ మాత్రం దిగజారిందనే చెప్పాలి. అయితే ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



న్యూఢిల్లీ : మూడోసారి అధికారంలో వచ్చిన మోడీ సర్కార్ విఫలమవుతోందన్న చర్చ నడుస్తోంది. అది నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) (నీట్..యూజీ) పేపర్ లీక్ కావచ్చు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నీట్) రద్దు కావచ్చు. ఇలాంటి మరెన్నో మచ్చుతునకలు ఉండొచ్చు. ఏదేమైనా ఆ తర్వాత నీట్-పీజీ పరీక్ష వాయిదా పడింది. ఢిల్లీ విమానాశ్రయంలో పందిరి కూలింది. అయితే ప్రాణనష్టమేమీ జరగకపోవటంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. అలాగే ఇలాంటి ప్రమాదాలే గుజరాత్‌లోనూ జరిగాయి. మధ్యప్రదేశ్, బీహార్‌లలో పదిహేను రోజుల వ్యవధిలోనే డజనుకుపైగా వంతెనలు కూలి పోయాయి. జూన్ 4 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజు నుంచి దాదాపు ప్రతిరోజూ ఇలాంటి వార్తలే ప్రముఖ శీర్షికలుగా నిలిచాయి.



రామమందిరంలోనూ..

అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో నీరు చేరడం, దాని కాంప్లెక్స్‌లో నీరు నిండిపోవడం కూడా చూశాం. ఇది వర్షాకాలంలో అక్కడి డ్రెయినేజీ వ్యవస్థను సైతం బహిర్గతం చేసింది. ఈ విషయంపై ఆలయ ట్రస్ట్ నిరాకరించినప్పటికీ, రామమందిరం ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్, రుతుపవనాల సీజన్‌లో కురిసిన వర్షం నీరు పైకప్పు నుంచి ఆలయంలోకి వచ్చిందని వెల్లడించారు.

సస్పెన్షన్ డ్రామా

రామమందిర కట్టడంలో ఉన్న లోపాలను ఎత్తిచూపడం యోగి సర్కార్‌కు ఆగ్రహం తెప్పించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ నీటి ఎద్దడి, రోడ్లపై గుంతల కారణంగా ఆరుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు వేసింది. అది చాలదన్నట్టు ఇటీవల హత్రాస్‌లో తొక్కిసలాటలో భోలే బాబా 121 మందిని పొట్టనపెట్టుకుంటే.. ఆయన పేరేలేకుండా సిట్ నివేదిక ఇచ్చి చేతులు దులుపుకున్నదని యూపీ జనం మండిపడుతున్నారు. ఈ పరిణామాలన్నీ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) పాలిత రాష్ట్రాల్లోనే చోటు చేసుకోవడంతో కేంద్రంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రతిష్ట దిగజారింది.

బీహార్, ఉత్తరప్రదేశ్ లేదా మరెక్కడైనా సరే, ఇంజినీర్లను, నిర్మాణ పనులలో నిమగ్నమైన సంస్థలను నిందించడం ద్వారా ప్రభుత్వాలు సరిపెట్టుకున్నాయి. ఆదిత్యనాథ్ ప్రభుత్వ చర్యను నితీశ్ కుమార్ నేతృత్వంలోని సర్కార్ కూడా ఫాలో అయ్యింది. ఏకంగా 16 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేసింది. వంతెనలు కూలిపోవడానికి వారినే బాధ్యులను చేసింది. కానీ నిర్మాణ పనులు చేపట్టిన ప్రముఖ సంస్థల జోలికెళ్లకపోవటం విశేషం.ఈ ఘటనలన్నీ కేవలం ఒక నెలలోనే జరిగాయి. అది కూడా చాలా ఏండ్లుగా డబుల్ ఇంజిన్ సర్కార్‌లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే జరుగుతున్న తీరు పలు అనుమానాలు, సందేహాలకు ...3లో

పరీక్షలు
వాయిదా వేయం..



విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు

పేద విద్యార్థులను దీక్షల పేరుతో రెచ్చగొట్టొద్దు

దమ్ము ధైర్యం ఉంటే కేటీఆర్,

హరీశ్ కలిసి ఓయూలో దీక్ష చేయండి..

ప్రభుత్వమే వారికి రక్షణ ఇస్తుంది

నిరుద్యోగులతో వ్యాపారం సరికాదు

రుణమాఫీ తర్వాతే 'స్థానిక' ఎన్నికలు :

మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

రూ.వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

క్రికెటర్ సిరాజ్‌కు ఇంటి స్థలం,

ప్రభుత్వ ఉద్యోగం

సీఎం రేవంత్‌రెడ్డి



వివరాలు 3లో

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

"నోటిఫికేషన్లు వాయిదా వేయాలని కొందరు విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారు.. దళారీ మోసగాళ్ల ఉచ్చులో మీరు పడొద్దు. పేద విద్యార్థులను, పేద నేతలను దీక్ష పేరుతో రెచ్చగొట్టొద్దు.. దమ్ము ధైర్యం వుంటే, పరీక్షలు వాయిదా వేయాలని చేసే డిమాండ్‌లో వాస్తవం ఉంటే కేటీఆర్, హరీశ్‌రావు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే మా ప్రభుత్వం, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు రక్షణ కల్పిస్తారు" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. వన మహోత్సవంలో భాగంగా కలెక్టరేట్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యరంగం, ఆరోగ్యపై సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా కేంద్రంలో ఎఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సభలో సీఎం ప్రసంగించారు."11 వేలకు పైగా పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. ఎన్నో ఏండ్లుగా జరగని డీఎస్సీని అడ్డుకోవాలని చూస్తున్నారు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని దొంగలు గూడుపుఠాని చేస్తున్నారు. పదేపదే పరీక్షలు వాయిదా వేయాలని ప్రతిపక్షం కుట్ర చేస్తోంది. పరీక్షలు పోస్ట్‌పోన్ చేయాలనే డిమాండ్ వెనుక కోచింగ్ సెంటర్ల కుట్ర దాగి ఉంది. వాళ్ల ధనదాహం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పరీక్షలు రద్దు చేయాలని కొన్ని కోచింగ్ సెంటర్ల యజమానులు నన్ను కూడా కలిశారు. ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ధైర్యం చేస్తే.. ఎప్పుడు పార్టీ బలహీనపడితే.. అప్పుడు కేసీఆర్ విద్యార్థులను ముందుకు తీసుకొస్తున్నారు. గతంలో శ్రీకాంతాచారి సహ ఎంతోమందిని పొట్టన పెట్టుకుని రాజకీయం నడిపారు. విద్యార్థుల చావులతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. పరీక్షలు వాయిదా వేయాలని అమాయక విద్యార్థులు, నిరుద్యోగులను రెచ్చగొట్టడం కాదు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే బావ-బామ్మర్దులు ఇద్దరూ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోండి. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ దీక్ష చేయండి. మా ప్రభుత్వంలో విద్యార్థి, యువజనులకు నష్టం జరుగుతుందని నిజంగా వారు అనుకుంటే బిల్లా రంగాలు కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగండి' అని రేవంత్ అన్నారు.

నిరుద్యోగులు నష్టపోకూడదనే ప్రభుత్వ ఆలోచన

గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో పిలవాలని ప్రతిపక్షం ...13లో

జాతీయ రహదారుల నిర్మాణానికి సహకరిస్తాం

ఆర్ఆర్ఆర్‌ను వేగవంతం చేయండి :

ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సీఎం రేవంత్ 3లో..

నకిలీ విత్తన వ్యాపారులపై ఏం చర్యలు తీసుకున్నారు?

రేవంత్‌రెడ్డి పిల్‌పై

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్

నకిలీ విత్తనాలను అమ్ముతున్న వ్యాపారులపై ఏం చర్యలు తీసుకున్నారు? అనే దానిపై పూర్తి వివరాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2016లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వేసిన పిల్‌ను హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ...13లో

యుద్ధంతో పరిష్కారం రాదు

చర్చలతోనే సాధ్యం : పుతిన్‌కు స్పష్టం చేసిన మోడీ

- ద్వైపాక్షిక సదస్సులో సహకారం సహా పలు అంశాలపై విస్తృత చర్చలు
- రష్యా మిలటరీ నుంచి భారతీయుల విడుదలకు పుతిన్ అంగీకారం



మాస్కో : యుద్ధానికి పరిష్కారమనేది కదనరంగంలో దొరకదని, చర్చల ద్వారానే శాంతిని కనుగొనాలని ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సుస్థిరతకు భారత్ కట్టుబడి వుందని పేర్కొన్నారు. శాంతికి సానుకూలంగా భారత్ స్పందిస్తుందని, పుతిన్‌తో చర్చల అనంతరం ఈ విషయంలో ఆశాభావంతో వున్నామని చెప్పారు. యుద్ధంతో ఏ సమస్యలనూ పరిష్కరించలేమన్నారు. మాస్కోలో రెండో రోజు పర్యటనలో 22వ వార్షిక ద్వైపాక్షిక సదస్సు సందర్భంగా పుతిన్‌తో మోడీ మంగళవారం కీలక సమావేశం జరిపారు. ఆకర్షణీయమైన వేతనాలకు ఆశపడి ఉక్రెయిన్‌తో రష్యా జరుపుతున్న యుద్ధం కోసం రష్యా మిలటరీలో చేరిన భారతీయుల్లో స్వదేశానికి రావాలనుకునేవారిని వదిలిపెట్టాల్సిందిగా మోడీ పుతిన్‌ను కోరారు. ఈ అభ్యర్థనను పుతిన్ ఆమోదించారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. భారతీయులు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో, ఏ ఏ పదవుల్లో వున్నారో తెలుసుకుని వారిని విడుదల చేయడానికి కొద్ది వారాలు పట్టవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి.

ఈ సమావేశం అనంతరం రష్యాలోని భారతీయులను ఉద్దేశించి మోడీ ...13లో



సమస్యల్లో సాగు

ఈ సీజన్‌కు అందని రైతు భరోసా

● రుణమాఫీ ఆలస్యం ! ● లోటు వర్షపాతం ● వ్యవసాయ ప్రణాళికేది ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో వ్యవసాయ సాగు పరిస్థితి ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా తయారైంది. వానాకాలం సీజన్ ప్రారంభమై నెల దాటినా బాలారిష్టాలు తప్పడం లేదు. సాగుకు సమస్యల వాన ముసురుకున్నది. సరైనవిధంగా ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు లేకపోవడం, లోటు వర్షపాతం రైతులను ఇబ్బంది పెడుతున్నాయి. సాధారణ సాగుకు ఇది ఆటంకంగా మారింది. రైతు భరోసా అందరికీ రాకపోగా, రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. ఇక కౌలు రైతుల పరిస్థితి ముందు నుయ్యి, వెనుకగొయ్యిని తలపిస్తున్నది.

వర్షపాతం..విస్తీర్ణం

రాష్ట్రంలో జూన్ ఒకటి నుంచి 19 వరకు నైరుతి రుతు పవనాలు, ఉపరితల ద్రోణితో వర్షాలు కురిశాయి. 78.5 మి.మీ పడాల్సి ఉండగా, 85.3 మి.మీ అంటే 8.7 శాతం అదనంగా పడింది. కాగా 11 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఆదిలాబాద్, కామారెడ్డి, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, కొత్తగూడెం తదితర జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైనట్టు రికార్డులు చెబుతున్నాయి. 20 మీ.మీ మేర వానలు పడటంతో పత్తిని విత్తారు. ఇప్పటివరకు 1.56 లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు వేయగా, 30 వేల ఎకరాల్లో తేమ లేకపోవడంతో మొలకెత్తలేదు. తిరిగి రెండోసారి నాటే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక వరి విషయానికొస్తే 60 లక్షల ఎకరాలకుగాను ఇప్పటికీ 40 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేయ గలిగారు. ముతక ధాన్యాలు 6.33 లక్షల ఎకరాలకుగాను 51 వేల ఎకరాల్లో, పప్పు ధాన్యాలు 8.52 లక్షల ఎకరాలకుగాను 5.48 ఎకరాల్లో సాగు చేశారు. నూనెగింజలు 5.48 ఎకరాలకుగాను 15 వేల ఎకరాల్లో వేశారు. జూన్ ముగింపు నాటికి సాగు చేయాల్సిన పంటల్లో దాదాపు 50 శాతం వేయాలి. సరైన వానల్లేక విత్తనాలు విత్తే పరిస్థితి లేదని వ్యవసాయరంగ నిపుణులు అంటున్నారు. కృష్ణా పరివాహక ప్రాంతంల్లోని ప్రాజెక్టుల్లోకి నీరు రాలేదు. చాలా వరకు చెరువులు, కుంటల్లో నీరు చేరకపోవడంతో భూగర్భజలాలు తగ్గాయి. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు మే ఏడు-పదో తేదీ మధ్యన కురిసిన వర్షాలకు మే 29న వచ్చిన రేమాల్ తుఫాన్‌కు మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాల్లో పంట నష్టం చోటుచేసుకుంది.

పంట రుణాలు

ప్రభుత్వం ఇప్పటిదాకా పంటల రుణ ...13లో

పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

ఆయారాం...గయారాం సంస్కృతికి శ్రీకారం

ఆరు గ్యారంటీలను మరిచి..పలువురిని చేర్చుకుంది

రాష్ట్రపతి, స్పీకర్‌ను కలుస్తాం

సుప్రీం కోర్టులో పిటిషన్ వేస్తాం : కే. తారకరామారావు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ ఫిరాయింపులకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు విమర్శించారు. ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత కఠినతరం చేస్తామన్న కాంగ్రెస్ దాన్ని గాలికొదిలేసి ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని మండిపడ్డారు. మంగళవారం నాడిక్కడ బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆయారాం.. గయారాం సంస్కృతికి శ్రీకారం ...3లో



ఏటీఎం మిషన్ ఎత్తుకెళ్లారు

బిచ్కుంద ఎస్‌బీఐలో ఘటన

వివరాలు 6లో..

---

14 ఉత్పత్తుల సేల్స్ ఆపేశాం

పతంజలి గ్రూపు సంస్థ వెల్లడి

సుప్రీంకోర్టు మందలింపుతో వెనక్కి..



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ ద్వారా తయారీ అనుమతులు రద్దు చేసిన 14 ఉత్పత్తుల విక్రయాలు నిలిపివేసినట్టు సుప్రీంకోర్టుకు పంతలి ఆయుర్వేద్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న తమ 5,606 ఫ్రాంచైజీ స్టోర్లకు ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ...13లో

భోలేబాబా పేరు గాయబ్..

నిర్వాహకులు, స్థానిక అధికారులే బాధ్యులు

హత్రాస్ ఉదంతంపై సిట్ నివేదిక

ఆరుగురు అధికారుల సస్పెన్షన్



లక్నో : హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటపై విచారణ జరిపిన ఇద్దరు సభ్యుల సిట్ బృందం మంగళవారం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ ఘటనకు సత్సంగ్ నిర్వాహకులు, స్థానిక పోలీసు, ఇతర అధికారులను బాధ్యులుగా తేల్చింది. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర ...13లో

చట్నీలో చిట్టెలుక



సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో విద్యార్థుల ఆందోళన

నవతెలంగాణ-పుల్కల్

సంగారెడ్డి జిల్లా పుల్కల్ ఉమ్మడి మండలం సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని జేఎన్టీయూ కాలేజీ క్యాంటీన్‌లో సోమవారం రాత్రి చట్నీలో చిట్టెలుక కనిపించింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. కాగా గతంలో సాంబార్‌లో పలుమార్లు బొద్దింకలు, ఈగలు వచ్చాయని విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. నాణ్యమైన భోజనం పెట్టట్లేదని కొన్ని రోజుల క్రితం ధర్నాలు కూడా చేసినట్టు చెప్పారు. అయినప్పటికీ అధికారుల్లో చలనం లేదని వాపోయారు. ఫుడ్ కాంట్రాక్టర్‌ను ...13లో

ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు : మంత్రి రాజనర్సింహ 6లో..

పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం : మంత్రి పొన్నం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నారనీ, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పబోమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ ఉర్దూ జర్నలిస్టు ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్‌రెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు విరహత్ అలీ, తెలంగాణ ఫొటో జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎస్.హరి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి.కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఉర్దూ జర్నలిస్టు ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డును మంత్రి చేతుల మీదుగా ఐజేయూ కార్యదర్శి నరేందర్‌రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్కాల యాదగిరిని మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు.

ఎస్సై శ్రీనివాస్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అశ్వారావుపేట ఎస్సై, శ్రీరాముల శ్రీనివాస్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి సంబంధిత నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితుడైన ఎస్సైని సీఐతో పాటు మరికొంతమంది కానిస్టేబుళ్లు, ఇతర అధికారులు కులం పేరుతో దూషించడంతోపాటు పలుమార్లు అవమానించటంతో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన అధికారులే తోటి ఎస్సై పట్ల అమానుషంగా, అవమానకరంగా వ్యవహరించడం, కులం పేరుతో దూషించటం దారుణమని పేర్కొన్నారు. పలుమార్లు ప్రయివేటు సెటిల్మెంట్ల విషయంలో సీఐ ఎస్సైని బలవంతంగా భాగస్వాములు చేశారని తెలిపారు. దానిని నిరాకరించడంతో ఎస్సైపై కక్ష పెంచుకున్నాడని తెలిపారు. దీంతో పలుమార్లు తన విధులకు ఆటంకాలు కలిగించడం, మెమోలు జారీ చేయడం, రకరకాల కారణాల చేత వేధింపులకు గురి చేయడంతో తీవ్రమనస్థాపానికి గురయ్యాడని పేర్కొన్నారు. ఎస్సై మృతిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశవారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనీ, ఎస్సై భార్యకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నష్టపరహారం చెల్లించాలని కోరారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కుల వివక్ష పేరుతో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

గ్రూప్-4 వినికిడి లోప అభ్యర్థులకు..

- రేపటి నుంచి కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిలో పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 పోస్టులకు ఎంపికైన వినికిడి లోపం ఉన్న వికలాంగ అభ్యర్థులకు గురువారం నుంచి ధ్రువపత్రాల పరిశీలనతోపాటు హైదరాబాద్‌లోని కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రిలో మెడికల్ బోర్డు పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. వినికిడి లోపం ఉన్న వికలాంగులు మెడికల్ బోర్డు వద్ద ఉదయం తొమ్మిది గంటలకు హాల్‌టికెట్‌తోపాటు హాజరు కావాలని కోరారు. మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, పాత ధ్రువపత్రాలతోపాటు ఔట్ పేషెంట్ (ఓపీ) టికెట్‌ను వెంట తెచ్చుకోవాలని సూచించారు. రోజువారి షెడ్యూల్‌ను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022, డిసెంబర్ ఒకటిన నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

ఒకే చట్టం చేయండి

- జీహెచ్ఎంసీకి, కార్పొరేషన్లు, మున్సిపాల్టీలకు వేర్వేరు చట్టాలెందుకు?
- తప్పుచేసినా ఇక్కడే ఉంటామనే ధీమాతో అధికారులు
- దీంతో పెరుగుతున్న అవినీతి : ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా ఓ చట్టం, రాష్ట్రంలోని ఇతర కార్పొరేషన్లకు, మున్సిపాల్టీలకు మరో చట్టం అవసరం లేదనీ, వాటిని కలిపి ఒకే చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు ఎం.పద్మనాభరెడ్డి సూచించారు. మంగళవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. జీహెచ్ఎంసీకి ప్రత్యేక చట్టం ఉండటంతో ఒక యూనిట్‌గా పరిగణిస్తున్నారని తెలిపారు. దీంతో ఆ యూనిట్‌లోని సిబ్బంది నియామకం, పదవీ విరమణ అన్నీ ఇక్కడే జరుగుతున్నాయని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో అవినీతి పెరిగిపోవడానికి ఇది కూడా ఒక కారణమని ప్రస్తావించారు. పనుల్లోనూ నాణ్యత లోపిస్తున్నదనీ, అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గుర్తిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసినా వేరే ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ కాదనీ, హైదరాబాద్‌లోనే పోస్టింగ్ ఉంటుందనే ధీమాతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అక్రమ కట్టడాలకు జీహెచ్ఎంసీ అధికారులే అనుమతి ఇస్తున్నారనీ, మళ్లీ వారే వాటిని కూల్చేస్తున్నారని ఉదహరించారు. జీహెచ్ఎంసీలో అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడం మొదలుపెడితే ఒక్కరు కూడా మిగలరు అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను ప్రస్తావించారు. ఆయన మాటలను బట్టి చూస్తేనే అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ఉద్యోగులు తప్పు చేస్తే శిక్షతో పాటు సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తారనే భయం ఉండాలంటే మున్సిపాల్టీలకు, కార్పొరేషన్లకు ఒకే చట్టం చేయాలని కోరారు.

ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు



హైదరాబాద్: కర్నాటక బ్యాంక్, బజాజ్ అలయంజ్ జనరల్ ఇన్సూరెన్స్ సంయుక్తంగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయి. ఆదివారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్‌ను ఉషా ఎన్‌క్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు శర్మ లాంచనంగా ప్రారంభించారు. వివిధ హాస్పిటళ్లకు చెందిన వైద్యులు 70 మందికి పలు వైద్య పరీక్షలు చేశారు. తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటక బ్యాంక్ చీఫ్ మేనేజర్ బసిరెడ్డి, సీనియర్ మేనేజర్ రాంమోహన్ రెడ్డి, బజాజ్ అలయన్జ్ ప్రతినిధులు శ్రీకాంత్, దేవీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రీజినల్ హెడ్ శేషాద్రికి ధన్యవాదాలు తెలిపారు.



10 కోట్లకు చేరువలో చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం

బీజింగ్ : ఈ ఏడాది చివరి నాటికి చైనా కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం 10కోట్లకు చేరువ కానుంది. గతేడాదికి 9.9 కోట్లకు చేరిన సభ్యులు 2024 చివరికల్లా 10కోట్లు పూర్తి చేసుకుంటారని తాజా అధికారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ ఏడాది 11.4లక్షల మంది సభ్యులు పెరిగారని, అంటే 1.2 శాతం మేర వృద్ధి చెందిందని పార్టీ సెంట్రల్ ఆర్గనైజేషన్ డిపార్ట్‌మెంట్ తెలియజేసింది. 2022లో పార్టీ సభ్యత్వం 1.4శాతం పెరిగి, కొత్తగా 13.2లక్షల మంది సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యుల్లో 56.2శాతంమంది డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదువుకున్నవారే వున్నారు. మహిళా సభ్యత్వం 88,300 పెరిగి 30.4 శాతానికి చేరుకోగా, జాతిపరమైన మైనారిటీలు 7.7 శాతంగా వున్నారు. సభ్యత్వం గణాంకాలను నిశితంగా పరిశీలించినట్టైతే, 30ఏళ్లలోపు సభ్యుల సంఖ్య 2022తో పోలిస్తే 0.18శాతం తగ్గింది. 2021తో పోలిస్తే యువత సభ్యత్వం 1.5శాతం మేర తగ్గింది. పార్టీ వ్యవస్థాపక ఉత్సవాల నేపథ్యంలో ఈ డేటాను విడుదల చేశారు.

జాతీయ రహదారుల నిర్మాణానికి సహకరిస్తాం

- ఆర్ఆర్ఆర్‌ను వేగవంతం చేయండి: ఎన్‌హెచ్ఏఐ అధికారులతో సీఎం రేవంత్
- సమస్యల పరిష్కారానికి
- నేడు మరోసారి ప్రత్యేక భేటీ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ రోడ్ల నిర్మాణానికి ఎదురయ్యే ఆటంకాలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌తో మంగళవారం ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఇందులో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టుల సభ్యులు అనిల్‌చౌదరి, ఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన , సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూసేకరణతోపాటు తలెత్తున్న ఇతర ఇబ్బందులను అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. స్పందించిన సీఎం ఆయా సమస్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారనీ, ఆయా సమస్యలపై చర్చించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు.

ఆ పనులు మొదలుపెట్టండి..

హైదరాబాద్-మన్నెగూడ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను సీఎం అధికారుల దష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో చేర్చాలని ప్రధానమంత్రి మోడీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్(ఓఆర్ఆర్), రీజినల్ రింగ్ రోడ్(ఆర్ఆర్ఆర్) మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రైపోర్ట్ ఏర్పాటు చేయనున్నామనీ, ఇందుకోసం బందర్‌పోర్టును అనుసంధానించేలా హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

హైదరాబాద్-కల్వకుర్తి జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు.

వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో ప్రముఖ దేవస్థానం తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్నాటకతో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణంపైన ప్రతివారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీంను సీఎం ఆదేశించారు.

ఎన్‌హెచ్ఏఐ లేవనెత్తిన అంశాలు

- మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ (ఎన్‌హెచ్ 163జీ) కారిడార్ నిర్మాణానికి భూముల అప్పగింత
- ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63) భూ సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేయడం
- వరంగల్-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి , ప్లయాష్ సేకరణ
- ఎన్‌హెచ్-44తో కాళ్లకల్-గుండ్లపోచంపల్లి రహదారి ఆరు వరుసల విస్తరణకు భూ సేకరణ
- జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతో తలెత్తున్న సమస్యల పరిష్కారం
- ఖమ్మం- దేవరపల్లి, ఖమ్మం- కోదాడ రోడ్ల నిర్మాణంలో పోలీస్ భద్రత ఏర్పాటు



క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం

సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంతర్జాతీయ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో ఇంటి స్థలం, ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో దేశానికి, రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చిన ఆల్‌రౌండర్ అంటూ సీఎం సిరాజ్‌ను అభినందించారు. టీ-20 వరల్డ్‌కప్‌ను గెలుచుకున్న అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్ మంగళవారం రేవంత్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిరాజ్‌ని ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో సిరాజ్ తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడనీ, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడుగా పేరు సంపాదించుకున్నారని ప్రశంసించారు. టీమిండియా జెర్సీని సిరాజ్ ఈ సందర్భంగా సీఎంకి బహూకరించాడు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత అజహరుద్దీన్ పాల్గొన్నారు.



చిన్నారికి రాహుల్ పరామర్శ

రాయ్‌బరేలీలో ఎయిమ్స్ ఆస్పత్రి సందర్శన

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మంగళవారం తన పార్లమెంటరీ నియోజకవర్గంలో పర్యటించారు. లక్నో విమానా శ్రయం నుంచి రోడ్డు మార్గంలో ఆయన రాయ్‌బరేలీకి వెళ్లారు. తర్వాత అమర వీరుడు కెప్టెన్ అన్షుమన్ సింగ్ తల్లిదండ్రులను కలిశారు. అక్కడి నుంచి రాయ్‌బరేలీ ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)ను సందర్శించారు. అక్కడ రోగులు, వారి కుటుంబీకుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఆస్పత్రి బెడ్‌పై ఉన్న ఓ చిన్నారితో రాహుల్ 'లూడో గేమ్' ఆడారు. ఆ చిన్నారితో కాసేపు ముచ్చటించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ అమరవీరుల స్మారక స్థూపాన్ని సందర్శించి అక్కడే ఒక మొక్కను నాటి నివాళు లర్పించారు.

గాంధీజీ చెప్పిన ఆ మాటలు మరువొద్దు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



భువనేశ్వర్: నూతన సాంకేతిక పరిణామాలు సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తున్నాయని, అదే సమయంలో మానవాళికి కొత్త సవాళ్లను కూడా విసురుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 13వ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "శాస్త్రసాంకేతిక రంగాల్లో ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సైన్స్ వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో, అంతే స్థాయిలో దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. కొత్త సాంకేతికత వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. అదే సమయంలో మానవాళికి అది సరికొత్త సవాళ్లను విసురుతుంది. ఉదాహరణకు క్రిస్పర్-క్యాస్9 సాంకేతికత వల్ల మానవుల జన్యువులల్లో మార్పులు చేయడం చాలా సులభమైంది. ఎన్నో రకాల వ్యాధులను నయం చేసేందుకు సహకరించింది. అయితే, ఈ సాంకేతికత సామాజికంగా ఎన్నో రకాల సమస్యలు సృష్టించింది. అంతేకాకుండా ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన కృత్రిమమేధ వల్ల డీప్ ఫేక్ సమస్య ఎదురైంది. సాంకేతికతను సక్రమ మార్గంలో ఉపయోగించకపోతే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఊహించలేం" అని ద్రౌపది ముర్ము అన్నారు సైన్స్ హేతుబద్ధతకు సంప్రదాయ విలువలను జోడిస్తూ ఎన్ఐఎస్ఈఆర్ ముందుకు వెళ్తుండటం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. తమ వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, సమాజసేవ చేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. "జాతిపిత మహాత్మాగాంధీ ఏడు సామాజిక రుగ్మతలు ఉంటాయని విశ్వసించేవారు. అందులో 'దయలేని సైన్స్' కూడా ఒకటి. జాలి, దయ, మానవత్వం గురించి ఆలోచించకుండా సైన్స్‌ని ప్రచారం చేయడం మహా పాపం. ప్రతి ఒక్కరూ దీనిని గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు. శాస్త్రపరిజ్ఞానంపై పరిశోధనలు చేసేందుకు చాలా ఓర్పు సహనం అవసరమని, ఫలితం రాబట్టేందుకు చాలా కాలం వేచి చూడాల్సి రావొచ్చని ముర్ము అన్నారు. అందువల్ల ఎప్పుడూ నిరుత్సాహ పడకుండా లక్ష్యం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



(మొదటి పేజీ తరువాయి)

దారితీస్తోంది. కిక్‌బ్యాక్‌లు, కమీషన్లు గత పాలనలో కూడా చాలా ఆచరణలో ఉన్నాయి. అనేక ఇతర హిందీ మాట్లాడే రాష్ట్రాలలో కూడా అవి వాస్తవికతను అంగీకరించటం కోసమెరుపు.

ఇదేం తీరు..

ఇంజినీర్లను తప్పుపట్టడం సరైంది కాదన్న వాదన వినిపిస్తోంది. ప్రతిదానికీ వారిని మాత్రమే నిందించటం తప్పు అనే అభిప్రాయం ఆయా వర్గాల్లో వినిపిస్తోంది. పొలిటీషియన్-బ్యూరోక్రాట్-ఇంజినీర్ అనుబంధం యొక్క సుదీర్ఘ చరిత్రను దృష్టిలో ఉంచుకుని నిందను సమానంగా పంచాలి. కానీ అలా జరగటం లేదు. పొలిటీషియన్-బ్యూరోక్రాట్ సురక్షితంగా తప్పించుకుంటున్నారనే చెప్పవచ్చు.

కఠిన వాస్తవాలేమిటంటే..

ఇటీవల నిర్మించిన చాలా నిర్మాణాలు నిర్ణీత కాలవ్యవధి ప్రకారం జరగలేదని స్పష్టమవుతోంది. అందువల్లే చిన్నపాటి వర్షానికి నేలకూలుతున్నాయి .లీకేజీలు జరుగుతున్నాయి. నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లే కాదు.. నిర్మాణంలో పాల్గొన్న కార్మికులందరిపై ఒత్తిడి పెరుగుతోంది. హడావుడిగా ప్రారంభోత్సవాల కోసం.. తక్కువ గడువులోపు పని చేయాల్సివస్తోంది. సార్వత్రిక ఎన్నికలలోపు పూర్తి చేయాలని రాజకీయ నాయకులు కోరుతుండడంతో అవి తక్కువ రోజుల్లోనే కూలిపోతున్నాయి.

రైలు ప్రమాదాలు

మూడోసారి మోడీ అధికారంలోకి వచ్చాక..తన క్యాబినెట్‌లో మరోసారి రైల్వేమంత్రిగా అశ్విని వైష్ణవ్‌ను ఎంపిక చేశారు. అయినా రైలు ప్రమాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. చరిత్రను తిరగేస్తే.. గూడ్స్ రైలు పట్టాలు తప్పితేనే నాటి కేంద్రరైల్వేమంత్రి రాజీనామా చేశారు. కానీ ఇప్పుడు లెక్కలేనన్ని రైలు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవటంలేదు. ఎక్స్‌గ్రేషియాలు ఇచ్చేసి...తమ పని అయిపోయింది అనుకుంటున్నారు. మరో రైలు ప్రమాదం జరిగినప్పుడు చూసుకుందామనే ధోరణి మోడీ సర్కార్‌లో కనిపిస్తోంది. వాస్తవానికి రైలు ప్రమాదాలు అరికట్టడానికి నిపుణులిచ్చే సలహాలను ఈ ప్రభుత్వం తేలిగ్గా తీసుకుంటోంది. నెలరోజుల రిపోర్టు కార్డు చూస్తే..మోడీ చెప్పిన అభివృద్ధి జనం కండ్లకు కనిపించటంలేదు. అధికారంలోకి వచ్చినప్పటినుంచి పార్లమెంట్ ఆవరణలో ఉన్న గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను తొలగించటం వరకే పరిమితమైంది. మండుతున్న మణిపూర్‌కు వెళ్లి పరామర్శించటం కానీ, జలదిగ్బంధంలో ఉన్న అసోం సహా పలు రాష్ట్రాలకు వెళ్లి..బాధితులను పట్టించుకోవటం లేదు గానీ దేశ సమస్యల్ని ప్రధాని గాలికొదిలేసి, విదేశీ చక్కర్లు కొడుతున్నారని ప్రతిపక్షాలు, జనం చర్చించుకుంటున్నారు.

అవయువ మార్పిడి రాకెట్ గుట్టు రట్టు

న్యూఢిల్లీ : ఢిల్లీ-దేశరాజధాని ప్రాంతం(ఎన్‌సిఆర్)లో సాగుతున్న అవయవ మార్పిడి రాకెట్ గుట్టును పోలీసులు చేధించారు. ఈ రాకెట్‌తో భాగమున్న ఏడుగుర్ని అరెస్టు చేసినట్లు ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అరెస్టు చేసిన వారిలో ఢిల్లీకి చెందిన మహిళా డాక్టర్, ముగ్గురు బంగ్లాదేశీయులు ఉన్నారని తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఈ కేసును గత రెండు నెలలుగా ఢిల్లీ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ విచారణ చేస్తోంది.

పార్టీ ఫిరాయింపులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

(మొదటి పేజీ తరువాయి)

చుట్టింది ఆ పార్టీయేనని అన్నారు. 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. 'ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావిస్తాం. రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారు. తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏకంగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. సీఎం రేవంత్ స్వయంగా ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి కండువాలు కప్పుతున్నారు. రాజ్యాంగ రక్షణ చేస్తున్నామని ఒక పక్క కాంగ్రెస్ గొప్పలు చెబుతోంది. ఆయారాం.. గయారాం సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే. ఇప్పుడు అది పోచారం దాకా వచ్చింది. ఆటోమేటిక్‌గా అనర్హత వేటు వేసేలా పదో షెడ్యూల్‌కు సవరణలు చేస్తామని కాంగ్రెస్ న్యాయ పత్రలో హామీ ఇచ్చి తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని కూడా చెప్పింది. కానీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. కాంగ్రెస్ ఈ ఆరు గ్యారంటీలను మరిచి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలను చేర్చుకుంది' అని కేటీఆర్ విమర్శించారు.

'గోవా, కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తున్నదన్న రాహుల్ గాంధీ.. ఇప్పుడు తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్ తమ పార్టీలోకి చేర్చుకుంటోంది. మణిపూర్‌లో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయిస్తే.. ఆ ఎమ్మెల్యేపై సుప్రీకోర్టు అనర్హత వేటు వేసింది. ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ పార్టీ ఫిరాయిస్తే వారిపై అనర్హత వేటు పడేలా చట్టం తీసుకురావాలని రాహుల్ చెప్పారు. పార్లమెంట్‌లో ఆయన రాజ్యాంగాన్ని చూపిస్తారు కానీ ఆ రాజ్యాంగాన్ని అనుసరించరు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కలుస్తాం. లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తాం. సుప్రీంకోర్టులో కేసు వేస్తాం. రాజ్యాంగ రక్షకుడిగా రాహుల్ గాంధీ ఆస్కార్ అవార్డు స్థాయిలో నటిస్తున్నారు. ఆచరణలో రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కొనడానికి ఎంత ఖర్చు పెడుతున్నారు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

ప్రజలతో గ్యాప్ వచ్చింది

ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తమ వైఖరి మార్చుకోవాల్సి ఉందని, ప్రజలది తప్పు అనడమంటే.. తమది తప్పు అని అనడమేనని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని సీట్లు గెలిచామని, అభివృద్ధిని తాము చెప్పుకోలేదని అన్నారు. తెలంగాణ పేరు మార్చడం వల్ల ఓడిపోయామనడానికి ఆధారం లేదని, పేదలకు పెద్ద ఎత్తున పథకాలు ఇచ్చినా జగన్ ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. అయినా 40 శాతం ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదని పేర్కొన్నారు. పవన్ విడిగా పోటీ చేసి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవని, ప్రతిరోజూ జనంలోకి వెళ్లే కేతిరెడ్డి ఓడిపోయారని, సంచులతో దొరికినవాడు సీఎం అయ్యారని ఆరోపించారు. జగన్‌ను ఓడించేందుకు షర్మిలను ఒక వస్తువులా ఉపయోగించారని, అంతకు మించి షర్మిలది ఏమీ లేదని అన్నారు. తమకు అహంకారం ఉందని కృత్రిమంగా సృష్టించారని, ఆత్మవిశ్వాసం, అహంకారానికి తేడా తెలియదని ఎద్దేవా చేశారు.

ఫిరాయింపులతో లాభం జరగలేదు : హరీశ్‌రావు

ఫిరాయింపులతో తమకు లాభం జరగలేదని మాజీ మంత్రి టీ. హరీశ్‌రావు అన్నారు. తమ పార్టీలో చేరిన వారిలో పది మంది ఓటమి చెందారని తెలిపారు. సుప్రీంతీర్పు ప్రకారం ఫిరాయింపులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. ప్రజలు ప్రస్తుత ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి వ్యత్యాసం చూస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని, పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారని అన్నారు. అధికారులు తమ చేతుల్లో ఉన్నారంటే అది వారి చేతగాని తనం అన్నట్టేనని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత కూడా లేదని, ప్రజలు డెంగ్యూ, మలేరియా బారిన పడుతున్నారని అన్నారు.

'ఇగో'ను పక్కనపెడితే సమస్యలే ఉండవు

'ఏడీఆర్-2024' జాతీయ సదస్సులో హైకోర్టు న్యాయమూర్తి నాగేష్ భీమపాక



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహాభారతంలో శ్రీకృష్ణుని రాయబారం మధ్యవర్తిత్వ తొలి ఫెయిల్యూర్ అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నాగేష్ భీమపాక అన్నారు. బైబిల్‌లో కూడా తోటివారిని ప్రేమించమని చెప్పారనీ, కానీ మనుషుల్లోని అహంకారం (ఇగో) దాన్ని అమలు చేయనివ్వదని తెలిపారు. కౌన్సిల్ ఫర్ ఆల్టర్నేట్ డిస్ప్యూట్ రిజల్యూషన్స్ ట్రస్ట్ (సీఏడీఆర్టీ) ఆధ్వర్యంలో 'సంగ్రహ మధ్యవర్తిత్వ చట్టం-2023 మరియు న్యాయవాదులు, న్యాయస్థానాల పాత్ర' అంశంపై మంగళవారంనాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కోర్టుల్లో 3.50 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయనీ, అన్ని ఖాళీలు భర్తీచేసి, 24 గంటలు కోర్టులు పనిచేస్తూ రోజుకు వంద కేసుల చొప్పున పరిష్కరిస్తే 34 ఏండ్లు సమయం పడుతుందని వివరించారు. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లో న్యాయవాదులు, న్యాయస్థానాలు పనిచేస్తున్నాయని చెప్పారు. వ్యక్తుల మాటల్ని త్వరగా అంగీకరించకపోవడం వల్లే సమస్యలు పెరుగుతున్నాయని విశ్లేషించారు. 'ఇగో'ను పక్కనపెడితే సమస్యలే ఉండవని చెప్పారు. మధ్యవర్తిత్వాలను మొదలు పెట్టడంలోనూ, లొసుగులు వెతికే పరిస్థితులు రాకూడదని అన్నారు. సదస్సులో కీలకోపన్యాసం చేసిన అడిషనల్ సొలిసిటర్ జనరల్ బీ నర్సింహాశర్మ మాట్లాడుతూ వివాద పరిష్కారాల్లో ఇరుపార్టీల మధ్య మధ్యవర్తిత్వం అత్యవసరమనీ, దీనివల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు. అయితే దీన్ని అంగీకరించే విశాల దృక్పథం ఇరు పార్టీలకు ఉండాలని చెప్పారు. న్యాయస్థానాల్లో ఇప్పటికే లోక్ అదాలత్‌ల పేరుతో మధ్యవర్తిత్వాలు జరుగుతున్నాయనీ, కోర్టులు దాన్ని ఆమోదిస్తున్నాయని విశ్లేషించారు. వ్యక్తులు, సంస్థలు, సమాజాలు, దేశాల మధ్య మధ్యవర్తిత్వాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత పెరగుతున్నదనీ, దాన్ని గుర్తించే సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ చట్టాన్ని తెచ్చిందని గుర్తుచేశారు. ఒప్పందాలు, ముందస్తు సమస్యలు, ఆన్‌లైన్ వంటి మూడు దశల్లో జరిగే మధ్యవర్తిత్వాలకు న్యాయస్థానాలు గుర్తింపును ఇస్తున్నాయని వివరించారు. సీఏడీఆర్టీ వైస్‌చైర్మెన్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రామచంద్రరావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వాల ద్వారా త్వరగా పరిష్కారమయ్యే కేసులు, కోర్టుల్లో ఆలస్యం కావడానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ రవీందర్‌రెడ్డి, తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్‌చైర్మెన్ కే సునీల్ గౌడ్, సీఏడీఆర్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ వైస్ చైర్మెన్ ఎమ్ రాజేందర్‌రెడ్డి, ఎస్ నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



20 ఏండ్ల కనిష్టానికి పెట్టుబడులు

- కార్పొరేట్ల వ్యయాల్లో మందగమనం
- బాండ్ల జారీలోనూ తగ్గుదల

న్యూఢిల్లీ : భారత్‌లో పెట్టుబడులు 20 ఏండ్ల కనిష్టానికి పడిపోయాయి. అధిక ధరలతో ప్రజల్లో కొనుగోలు శక్తి హరించుకుపోవడంతో వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో నూతన పెట్టుబడి ప్రణాళికలు రూ.44,300 కోట్లకు పరిమితమయ్యాయి. కార్పొరేట్ల వ్యయాలు 20 ఏండ్ల కనిష్టానికి పడిపోయాయని ది హిందూ ఓ కథనంలో తెలిపింది.

భారత్‌లోని గత రెండు సాధారణ ఎన్నికలు జరిగిన సమయం 2014-15, 2019-20 మొదటి త్రైమాసికంలోని కొత్త పెట్టుబడుల ప్రణాళికలతో పోల్చితే కార్పొరేట్ల వ్యయాలు భారీగా తగ్గాయి. రూ. 2014-15 తొలి త్రైమాసికంలో కొత్త పెట్టుబడులు 2.9 లక్షల కోట్లుగా ఉండగా.. 2019-20లో ఇదే కాలానికి రూ. 2.1 లక్షల కోట్లకు తగ్గాయి. 2023-24 క్యూ1లో కొత్త పెట్టుబడులు రూ.7.9 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి. 2024-25 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో సాధారణంగా తక్కువ పెట్టుబడి ప్రకటనలు ఉన్నాయని.. ఇది చాలా తక్కువని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) డేటా ఆధారంగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక పరిశోధన విభాగం ఒక నోట్‌లో తెలిపింది. గతంలో ఎన్నికలు జరిగినప్పుడు ఈ ధోరణి ఎప్పుడూ లేదని పేర్కొంది. గత రెండేండ్లలో అధిక పెట్టుబడి ప్రకటనలు కూడా మందగమనానికి మరొక కారణమని పేర్కొంది.

2023-24 క్యూ1లో రూ.2.86 లక్షల కోట్ల కార్పొరేట్ల బాండ్లు జారీ చేయగా.. గడిచిన తొలి త్రైమాసికంలో రూ.1.73 లక్షల కోట్లకు తగ్గాయి.

2024 ఏప్రిల్ 1 నుంచి జూన్ 14 మధ్య బ్యాంక్‌ల రుణాల జారీ రూ.2.78 లక్షల కోట్లకు తగ్గింది. గతేడాది ఇదే కాలంలో రూ.3.78 లక్షల కోట్ల రుణాల జారీ నమోదయ్యింది. దేశంలో పెట్టుబడులు పడిపోవడం మందగమనానికి ప్రధాన సంకేతం. దీంతో నిరుద్యోగం మరింత ఎగిసే ప్రమాదం ఉంది.

కాల్పుల విరమణ పై చర్చల పునరుద్ధరణ

- నేడు దోహాలో , రేపు కైరోలో

కైరో: గాజాలో కాల్పుల విరమణపై చర్చలు బుధవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా గూఢచారి సంస్థ సీఐఏ డైరక్టర్ విలియమ్ బర్న్స్‌తో సమావేశం అనంతరం ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ అల్ ఫతా శిశి ఒక ప్రకటన చేస్తూ, దోహాలో బుధవారం, కైరలో గురువారం రెండు విడతలుగా ఈ చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈజిప్టు భద్రతా శాఖకు చెందిన ప్రతినిధి బృందం ఖతార్ రాజధాని దోహాకు ముందుగానే చేరుకుంది. హమాస్, ఇజ్రాయిల్ మధ్య ఏకీభావం ఉన్న అంశాలేమిటి, కాల్పుల విరమణ సాధ్యం కావడానికి అనువైన భూమికను తయారు చేసేందుకు ఈ బృందం యత్నిస్తుంది. చాలా అంశాలపై ఏకీభావం ఉన్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం తరువాత కూడా సైనిక చర్య కొనసాగించేందుకు అనుమతించాలన్న ప్రతిపాదనను ఈజిప్టు అధ్యక్షుడు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. గాజా సంఘర్షణ మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూడడం చాలా ముఖ్యమని ఈజిప్టు నేత అన్నారు.

విద్యార్థులకు రాజకీయాలు వద్ద అనేవారు బహుశా అజ్ఞానులై ఉండాలి. లేదా దోపిడీదారులు, అవినీతిపరులు అయివుండాలి - జవహర్‌లాల్ నెహ్రూ

సంపాదకీయం

స్వాగతించాల్సిందే.. అయితే...

విభజన సమస్యల పరిష్కారానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఇటీవల భేటీ కావటం ఇందుకు సంబంధించిన తొలిఅడుగు. ఎలాంటి సమస్యనైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోగలమన్న సందేశాన్ని వారు ప్రజలకు ఇవ్వటం హర్షణీయం. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాల సీఎంలు తీసుకున్న చొరవను అభినందించాల్సిందే. చర్చలను స్వాగతించాల్సిందే. అయితే రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి నేటి వరకూ గత పదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలు ఇటు తెలంగాణకు, అటు ఆంధ్రాకు పీటముడిలా ఉన్నాయి. విభజన సందర్భంగా 'భౌగోళికంగా ఎక్కడి ఆస్తులు అక్కడి వారికే...' అనే ఒప్పందం జరిగింది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి 23 జిల్లాల ప్రజాధనంతో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, ఆర్టీసీ బస్‌భవన్, నిథమ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) లాంటి సంస్థలను నెలకొల్పామని ఏపీ చెబుతోంది. అందువల్ల ఆయా సంస్థలు, వాటి ఆస్తులను లెక్కగట్టి రూ.లక్షా 42 వేల కోట్లను తెలంగాణ తమకు చెల్లించాలంటూ అక్కడి ప్రభుత్వం కోరుతోంది. ఈ లెక్క సరికాదనీ, ముందుగా చేసుకున్న ఒప్పందానికి విరుద్ధమని తెలంగాణ సర్కార్ వాదిస్తోంది. ఇదొక జఠిలమైన సమస్య. దీంతోపాటు విభజన చట్టంలో పేర్కొన్న ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఎన్టీపీసీ ఆధ్వర్యంలోని నాలుగు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం పదేండ్ల నుంచి తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డులను ఏర్పాటు చేయకుండా కేంద్రం తాత్సారం చేసింది.

> భద్రాచలం చుట్టుపక్కలనున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలనే డిమాండ్ ఉంది. దీన్ని అన్ని రాజకీయ పార్టీలు బలపరిచాయి. అయితే ఒక సమస్య. రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం రాష్ట్రాల హద్దులను నిర్ణయించాల్సింది కేంద్ర ప్రభుత్వం. గతంలో ఈ ఐదూళ్లను ఏపీలో కలిపింది కూడా అప్పటి బీజేపీ ప్రభుత్వమే. తిరిగి తెలంగాణలో కలపాల్సింది కూడా మోడీ సర్కారే. వెరసి బంతి కేంద్ర ప్రభుత్వ కోర్టులో ఉంది. ఇక్కడే మరో కీలకమైన అంశం, చంద్రబాబునాయుడు ఎన్డీయే భాగస్వామి అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వ గమనంలో ఉండటం అవసరం. ఈ ప్రక్రియంతా సజావుగా, సుహృద్భావ వాతావరణంలో జరగాలంటే కేంద్రం చొరవ కూడా అంతే ముఖ్యం.



మన రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలను కలిపేందుకు ఉద్దేశించిన రహదారుల నిర్మాణాలను మోడీ సర్కార్ ఇంకా ప్రారంభించనే లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఉద్యోగుల సమస్యలు ఇంకా నానుతూనే ఉన్నాయి. వీటితో పాటు విభజన సందర్భంగా ఏపీలో విలీనమైన భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామాల ప్రజలు తీవ్రమైన ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. తమ గ్రామాలను తిరిగి భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో కలపాలంటూ వారు మొత్తుకుంటున్నారు. భద్రాచలం పట్టణం చుట్టూ ఆంధ్రా ప్రాంతమే విస్తరించి ఉండటం వల్ల కనీసం ఆ భద్రాచలానికి డంప్‌యార్డు లేకుండా పోయింది. పోలవరం బ్యాక్‌వాటర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సి ఉంది. ఇలాంటి సమస్యలను రెండు ప్రభుత్వాలు త్వరితగతిన పరిష్కరించాలి. వీటి కోసం మూడు కమిటీలను ఏర్పాటు చేస్తున్నామంటూ రేవంత్, చంద్రబాబు ప్రకటించటం సంతోషదాయకం. మొదట ఉన్నతాధికారుల కమిటీ, అక్కడ పరిష్కారం కాకపోతే మంత్రుల కమిటీ, అక్కడా తేలకపోతే సీఎంల స్థాయిలో చర్చలు, సంప్రదింపులు, నిర్ణయాలు తీసుకునేందుకు అంగీకరించటం హర్షణీయం. అయితే 'కమిటీలు కాలయాపనకే...' అనే మాట మన భారత రాజకీయాల్లో తరచూ వినబడుతూ ఉంటుంది. గతంలో అనేక విషయాల్లో వేసిన అనేకానేక కమిటీల పరిస్థితి ఇదే. రేవంత్, బాబు చెప్పిన కమిటీలు ఆ రకంగా మారకుండా చూడాల్సిన బాధ్యత కూడా వారిద్దరిదే.

భద్రాచలం చుట్టుపక్కలనున్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపాలనే డిమాండ్ ఉంది. దీన్ని అన్ని రాజకీయ పార్టీలు బలపరిచాయి. అయితే ఒక సమస్య. రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం రాష్ట్రాల హద్దులను నిర్ణయించాల్సింది కేంద్ర ప్రభుత్వం. గతంలో ఈ ఐదూళ్లను ఏపీలో కలిపింది కూడా అప్పటి బీజేపీ ప్రభుత్వమే. తిరిగి తెలంగాణలో కలపాల్సింది కూడా మోడీ సర్కారే. వెరసి బంతి కేంద్ర ప్రభుత్వ కోర్టులో ఉంది. ఇక్కడే మరో కీలకమైన అంశం, చంద్రబాబునాయుడు ఎన్డీయే భాగస్వామి అన్న విషయం రాష్ట్ర ప్రభుత్వ గమనంలో ఉండటం అవసరం. ఈ ప్రక్రియంతా సజావుగా, సుహృద్భావ వాతావరణంలో జరగాలంటే కేంద్రం చొరవ కూడా అంతే ముఖ్యం. దానిపై ఒత్తిడి తీసుకురావటం పైనే ఆయా గ్రామాల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఈ ఐదూళ్లే కాదు, ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలను ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ వీలైనంత త్వరగా తేలుస్తారని ఆశిద్దాం.

మెయిల్ @ నవతెలంగాణ

'మత్తు' వదలరా!

హైదరాబాద్ పాతికేళ్ల క్రితం ఒక ప్రసిద్ధమైన సాంస్కృతిక నగరం. ఇక్కడి ప్రజలు, వారి సంప్రదాయాలు, పండుగలు, జీవన శైలి విశిష్టమైనవి. కానీ, ఈ మధ్యకాలంలో నగరం ఒక కొత్త సమస్యను ఎదుర్కొంటోంది. అదే మాదక ద్రవ్యాల వినియోగం. పోలీసు, నార్కోటిక్స్ విభాగం గణాంకాల ప్రకారం హైదరాబాద్‌లో మాదక ద్రవ్యాల వినియోగం గత ఐదేళ్లలో 40శాతం పెరిగినట్టు వెల్లడైంది. 2023లో, నగరంలో మాదక ద్రవ్యాల కేసులు 1,200 నమోదు చేయబడ్డాయి. ఈ సంఖ్య 2018లో కేవలం 700 మాత్రమే. ఈ ఐదేండ్లలో ఈ సంఖ్య పెరగడం సమస్య తీవ్రతను తెలుపుతున్నది. కొంతమంది డాక్టర్లు, మానసిక నిపుణుల అధ్యయనం మేరకు యువతలో పెరుగుతున్న ఆందోళన ఒక కారణంగా పరిణమించి మాదకద్రవ్యాల వినియోగం పెరుగు తున్నదనేది ఒక అభిప్రాయం. ఈ పోటీ ప్రపంచంలో కష్టపడి పొందిన విద్య, సరైన ఉద్యోగ అవకాశాలు లభించక పోవడం, భవిష్యత్తు ఎలా వుండబోతుందోనన్న ఆందోళన యువతను మాదకద్రవ్యాల వైపునకు ఆకర్షితులను చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనికితోడు మాదకద్రవ్యాలు సులభంగా లభ్యమవడం, ఎక్కడపడితే అక్కడే అడ్డ దారులు, రహస్య మార్గాల్లో వీటిని అమ్మడం జరుగుతున్నది. ఈ మధ్యనే పట్టుబడిన ఒక పబ్‌లో డిజె నిర్వాహకులే మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టుగా పత్రికల్లో వచ్చిన వార్తలు. ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల వినియోగం స్నేహితుల ప్రభావం వల్ల కూడా పెరుగుతుందనాలి. ఒకరిని చూడగానే మరొకరు, ఇలా ఇప్పటి వరకు పరిచయం లేని వారు కూడా ఇందులో ఏదో ఆనందం ఉందని మత్తుకు అలవాటు పడుతున్నారు. అది రానురానూ వారిని మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుస్తున్నది. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తోంది. మాదక ద్రవ్యాల కారణంగా ఆరోగ్య సమస్యలు, ఆర్థిక కష్టాలు, నేరాలు పెరుగుతున్నాయి.మాదక ద్రవ్యాల వినియోగం వలన గుండె సంబంధిత వ్యాధులు, మానసిక రుగ్మతలు, కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయని తెలుస్తుంది.వందలు, వేల రూపాయలు ఖర్చు పెట్టి డ్రగ్స్ తీసుకోవడం వల్ల వారి వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి క్షీణించిపోతుండడం సహజం. మాదక ద్రవ్యాల మీద ఖర్చు పెరిగి, ఇతర అవసరాలకు డబ్బు లేకపోవడం మరో సమస్యగా పరిణమించి నేరాలు చేసే స్థితి కలగడం కూడా సాధారణం అయిపోయింది. మాదక ద్రవ్యాల కోసం నేరాలు చేయడమే కాదు, దొంగతనాలు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి. ఈ సమస్యను ఎదుర్కోవడానికి కొన్ని పరిష్కారాలు అవసరం. అందులో ముఖ్యంగా పాఠశాలలు, కాలేజీలు, సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల హాని గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి ఈ మాదక ద్రవ్యాల వల్ల దుష్పరిణామాల గూర్చి విస్తృత ప్రచారం కల్పించేలా చలన చిత్రాలు తీయాలని చిత్ర పరిశ్రమతో చెప్పడం మంచి విషయం. అయితే విచ్చలవిడిగా లభ్యమవుతున్న మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎక్కడికక్కడే నిఘాను కట్టుదిట్టం చేయాలి. అలాగే మాదక ద్రవ్యాలకు బలైన వారికి కౌన్సెలింగ్, చికిత్స అందించాలి. మాదక ద్రవ్యాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసు విభాగం మరింత చురుకుగా పనిచేయాలి. ప్రతి ఒక్కరూ ఈ సమస్యను అర్థం చేసుకుని, బాధితులకు సహాయం చేయాలి.హైదరాబాద్, పాత కాలం నుండి ఒక గొప్ప సాంస్కృతిక నగరంగా నిలిచింది. మాదక ద్రవ్యాల సమస్యను ఎదుర్కొని, ఈ నగరం తన సాంప్రదాయాలను, సమాజాన్ని రక్షించుకోవాలి. ఈ నగరానికి ఏమైంది? అన్న ప్రశ్నకు సమాధానం మన ప్రయత్నాల్లోనే ఉందని గుర్తించాలి. మాదక ద్రవ్యాల మత్తు నుంచి యువతను రక్షించుకోవాలి.ఈ సమస్యకు మనమే ఒక పరిష్కార మార్గం చూపాలి.

- డా. చిట్యాల రవీందర్,
7798891795

ఫ్రాన్స్, బ్రిటన్ ఎన్నికల్లో ఫాసిస్టు, మితవాద శక్తులకు చావుదెబ్బ!

ఎం కోటేశ్వరరావు
8331013288

ఈ ఏడాది ప్రపంచంలో 50కి పైగా దేశాల్లో ఎన్నికలు జరుగుతుండగా ఇప్పటివరకు 25 దేశాల్లో పాలకులు మారారు. ఆ పరంపరలో ఫ్రాన్స్, బ్రిటన్ చేరాయి. రెండు చోట్లా మధ్యంతర ఎన్నికలు జరిగాయి, అనూహ్య, ఉత్తేజం కలిగించే పరిణామాలు సంభవించాయి. అధ్యక్ష తరహా పాలన ఉన్న ఫ్రాన్సులో హంగ్ పార్లమెంటు ఏర్పడింది. నాలుగు కూటములు, అనేక స్వతంత్ర పార్టీలు పోటీపడినా ఏ కూటమి కూడా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యలో సీట్లు తెచ్చుకోలేదు. పార్లమెంటులోని 577 స్థానాలకు గాను వామపక్షాల కూటమి 188 సీట్లతో పెద్ద పక్షంగా అవతరించింది. ఫాసిస్టు శక్తుల ముప్పు తప్పింది. బ్రిటన్ ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది అనటం కంటే టోరీ(కన్సర్వేటివ్) పార్టీ చరిత్రలో తొలిసారిగా ఓటర్ల చేతిలో ఊచకోతకు గురైంది, అతి తక్కువ సీట్లు తెచ్చుకుంది. ఈ ఘనత భారతీయ మూలాలున్న రిషి సునాక్ ఏలుబడిలో జరిగింది. పార్లమెంటులోని 650 సీట్లకు గాను లేబర్ పార్టీ 411తో తిరుగులేని మెజారిటీ సాధించింది. ఫ్రెంచి పార్లమెంటు ఎన్నికల తొలిదశలో ఫాసిస్టు శక్తులది పైచేయిగా ఉండటమే కాదు,ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 289 సీట్ల కంటే ఎక్కువగా 297 స్థానాలలో ప్రథమ స్థానంలో ఉంది. పచ్చి మితవాద నేషనల్ ర్యాలీ-ఆర్ఎన్ (గతంలో నేషనల్ ఫ్రంట్) ఐరోపా పార్లమెంటు ఎన్నికల్లో 31శాతం ఓట్లతో విసిరిన సవాలుతో అధ్యక్షుడు మక్రాన్ పార్లమెంటును రద్దు చేసి మధ్యంతర ఎన్నికలకు తెరతీశాడు. ఈ ఎన్నికల తొలిరౌండులో 33.21శాతం తెచ్చుకుంది.రెండవ రౌండ్‌లో 37.06శాతానికి పెంచుకుంది.వామపక్షాలతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్(ఎన్ఎఫ్ఇ) తొలి దఫా 28.21శాతం తెచ్చుకోగా మలి దశలో 25.81శాతం పొందింది. అధికారపక్షమైన టుగెదర్ కూటమి 21.28 నుంచి 24.53 శాతానికి పెంచుకుంది.

పార్లమెంటులోని 577 స్థానాలకు గాను జూన్ 30న జరిగిన ఎన్నికల్లో 76 నియోజకవర్గాలలో ఫలితాలు తేలాయి. ఆర్ఎస్ పార్టీ 37, వామపక్ష కూటమి 32, అధికార పక్షం రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఇతరులు ఐదు చోట్ల గెలిచారు. మిగిలిన స్థానాలకు ఏడవ తేదీన పోలింగ్ జరిగింది. త్రిముఖ పోటీ జరిగితే దేశ చరిత్రలో తొలిసారిగా పచ్చిమితవాదులు అధికారాన్ని కైవసం చేసుకుంటారని తేలింది. ఈ ముప్పును తప్పించేందుకు విధానపరంగా ఎన్ని విబేధాలు ఉన్నప్పటికీ వామపక్ష కూటమి, అధికార పార్టీ ఒక అవగాహనకు వచ్చాయి. అదేమంటే ఆర్ఎస్ పార్టీ ఆధిక్యత ఉన్న చోట రెండవ స్థానంలో ఉన్న అభ్యర్థికి అనుకూలంగా మూడవ అభ్యర్థి ఉపసంహరించుకొని మద్దతివ్వటంతో ఫాసిస్టు పార్టీ ఓట్ల రీత్యా పెద్దదిగా ఉన్నా సీట్లలో మూడవ స్థానానికి పడిపోయింది. రెండో దశలో సీట్ల సర్దుబాటు కారణంగా వామపక్ష కూటమి, అధికార కూటమి లబ్ధి పొందాయి. వామపక్ష సంఘటనలో ఉన్న పార్టీలకు గతంలో 130 ఉండగా ఈసారి 188, అధికార ఐక్యత కూటమికి 245 నుంచి 161కి పడిపోగా ఆర్ఎన్ పార్టీ కూటమికి 89 నుంచి 142కు పెరిగాయి. ప్రస్తుతానికి ఆ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు ముప్పు తప్పినా ఓట్లపరంగా 37శాతానికి పెంచుకోవటం ప్రమాదకర పరిణామం. వామపక్ష కూటమి ఏర్పాటు చేసే ప్రభుత్వానికి అధికార ఐక్యత కూటమి మద్దతివ్వటం లేదా సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి కావటం తప్ప మరొక మార్గం లేదు. ఈ పరిణామంతో రానున్న రోజుల్లో అనేక అంశాలపై మక్రాన్ వైఖరిలో మార్పులు కూడా ఉంటాయని భావిస్తున్నారు.

ఫలితాల్లో ఫాసిస్టు పార్టీ అధికారానికి రాదనే తీరు కనిపించగానే పారిస్‌తో సహా దేశమంతటా జనం వీధుల్లోకి వచ్చారు. సంతోషం, ఆనందంతో కన్నీటి బాష్పాలు రాల్చారు.ఫలితాల మీద తొలి ప్రకటన వెలువడగానే ఎదురుగా ఉన్న వారు పరిచితులా, అపరిచితులా అన్నదానితో నిమిత్తం లేకుండా ఎవరుంటే వారిని వారిని హత్తుకున్న దృశ్యాలు కనిపించాయి. నిమిషాల తరబడి చప్పట్లు చరిచారు. ఫాసిస్టు శక్తులను ఓడించేందుకు పరస్పర విరుద్ధ వైఖరులతో పని చేస్తున్న పార్టీలు ఐక్యమైనపుడు విబేధాలను పక్కన పెట్టి అదే జనం మద్దతు ఇచ్చి గెలిపించినపుడు ఇలాంటి దృశ్యాలు ఆశ్చర్యం కలిగించవు. ఐరోపా పార్లమెంటు, తొలిదశ ఎన్నికల్లో ఫాసిస్టు పార్టీ పెద్దదిగా అవతరించటంతో ఆందోళనకు గురైన అనేకమంది బరువు దించుకున్నారు. మరోవైపు ఫాసిస్టు పార్టీ అభిమానులు చిక్కినట్లే చిక్కి అధికారం దూరమైందన్నట్లుగా తీవ్ర ఆశాభంగం చెందారు.అయినా తమ కూటమి ప్రతిసారీ బలం పెంచుకుం టున్నదని సంతృప్తిని కూడా వెల్లడిస్తున్నారు. 2027లో అధ్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉన్నందున ఏ కూటమి కూడా పార్లమెంటు



> ముందే చెప్పుకున్నట్లు బ్రిటన్‌లో కూడా కొన్ని నెలల ముందే పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. పద్నాలుగు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టోరీ(కన్సర్వేటివ్ పార్టీ)ని ఓటర్లు ఊచకోత కోశారని కొందరు వ్యాఖ్యానించారు. రిషి సునాక్‌ను నేతగా ఎన్నుకొని తప్పుచేశామని అనేక మంది టోరీలు తలలు పట్టుకుంటున్నారు.గడచిన వందేండ్లలో ఇంత తక్కువ సీట్లు ఎప్పుడూ రాలేదని అంటున్నారు. పొదుపు చర్యల పేరుతో అమలు జరిపిన విధానాలతో జనజీవితం అతలాకుతలమైంది. అందుకనే ఈ సారి 650 స్థానాలకు గాను ఆ పార్టీకి 53 నుంచి 131 మధ్యలో సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్‌లో పేర్కొనగా 121 వచ్చాయి. గతంలో ఉన్నవాటిలో 251 స్థానాలను కోల్పోయారు. మాజీ ప్రధాని లిజ్ ట్రస్, పన్నెండు మంది మంత్రులు మట్టికరిచారు. ఆశ్చర్యం ఏమిటంటే మూడవ పక్షమైన లిబరల్ పార్టీ ఈ ఎన్నికల్లో పదకొండు నుంచి 72 స్థానాలకు తన బలాన్ని పెంచుకుంది.

ఎన్నికల సమయంలో ప్రకటించిన విధానాల నుంచి వైదొలిగే అవకాశాలు ఉండవు. ప్రజలిచ్చిన తీర్పుతో ఫ్రెంచి రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయా, మక్రాన్ సర్కార్‌కు కొత్త ప్రభుత్వం గుదిబండగా మారుతుందా ? విదేశీ, అంతర్గత విధానాలపై మక్రాన్‌తో వామపక్షాలు విబేధిస్తున్న సంగతి తెలిసిందే. ఇలా అనేక సందేహాల మీద చర్చ ప్రారంభమైంది. ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని గాబ్రియెల్ అతల్ రాజీనామా లేఖను పంపాడు. దాన్ని తాను ఆమోదించటం లేదని మక్రాన్ ప్రకటించాడు. ప్రభుత్వ ఏర్పాటుకు తొలి అవకాశాన్ని తమకే ఇవ్వాలని, ప్రభుత్వ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని వామపక్ష కూటమి నేత జీన్ లక్ మెలెన్‌చోన్ ప్రకటించాడు. తాము గెలిస్తే హమాస్ అణచివేత పేరుతో మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే వైఖరి ఉపసంహరించు కుంటామని, జనానికి ఉపశమనం కలిగించేందుకు భారీ మొత్తంలో ప్రభుత్వ ఖర్చు పెంచుతామని వామపక్షాలు ఎన్నికల ప్రణాళికల్లో వాగ్దానం చేశాయి. వామపక్షాల తీరు తీవ్రంగా ఉందని, ప్రభుత్వ ఖర్చు పెంచేందుకు అవసరమైన నిధులు కొన్ని సంపద పన్ను, అధికాదాయం వచ్చేవారి మీద పన్ను పెంపుదల వంటి అంశాలను అమలు జరిపితే దేశం నాశనం అవుతుందని, ఇప్పటికే దేశం అప్పుల ఊబిలో ఉందని మక్రాన్ వ్యాఖ్యానించాడు.

> ప్రజలిచ్చిన తీర్పుతో ఫ్రెంచి రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయా, మక్రాన్ సర్కార్‌కు కొత్త ప్రభుత్వం గుదిబండగా మారుతుందా? విదేశీ, అంతర్గత విధానాలపై మక్రాన్‌తో వామపక్షాలు విబేధిస్తున్న సంగతి తెలిసిందే. ఇలా అనేక సందేహాల మీద చర్చ ప్రారంభమైంది. ఫలితాలు వెలువడిన వెంటనే ప్రధాని గాబ్రియెల్ అతల్ రాజీనామా లేఖను పంపాడు. దాన్ని తాను ఆమోదించటం లేదని మక్రాన్ ప్రకటించాడు.ప్రభుత్వ ఏర్పాటుకు తొలి అవకాశాన్ని తమకే ఇవ్వాలని, ప్రభుత్వ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని వామపక్ష కూటమి నేత జీన్ లక్ మెలెన్‌చోన్ ప్రకటించాడు. తాము గెలిస్తే హమాస్ అణచివేత పేరుతో మారణకాండ సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు మద్దతిచ్చే వైఖరి ఉపసంహరించుకుంటామని, జనానికి ఉపశమనం కలిగించేందుకు భారీ మొత్తంలో ప్రభుత్వ ఖర్చు పెంచుతామని వామపక్షాలు ఎన్నికల ప్రణాళికల్లో వాగ్దానం చేశాయి.

బ్రిటన్ ఎన్నికలు: 'లేబర్' సునామిలో కొట్టుకుపోయిన సునాక్

ముందే చెప్పుకున్నట్లు బ్రిటన్‌లో కూడా కొన్ని నెలల ముందే పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. పద్నాలుగు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టోరీ(కన్సర్వేటివ్ పార్టీ)ని ఓటర్లు ఊచకోత కోశారని కొందరు వ్యాఖ్యానించారు. రిషి సునాక్‌ను నేతగా ఎన్నుకొని తప్పుచేశామని అనేక మంది టోరీలు తలలు పట్టుకుంటున్నారు.గడచిన వందేండ్లలో ఇంత తక్కువ సీట్లు ఎప్పుడూ రాలేదని అంటున్నారు. పొదుపు చర్యల పేరుతో అమలు జరిపిన విధానాలతో జనజీవితం అతలాకుతలమైంది. అందుకనే ఈ సారి 650 స్థానాలకు గాను ఆ పార్టీకి 53 నుంచి 131 మధ్యలో సీట్లు వస్తాయని ఎగ్జిట్ పోల్స్‌లో పేర్కొనగా 121 వచ్చాయి. గతంలో ఉన్నవాటిలో 251 స్థానాలను కోల్పోయారు. మాజీ ప్రధాని లిజ్ ట్రస్, పన్నెండు మంది మంత్రులు మట్టికరిచారు. ఆశ్చర్యం ఏమిటంటే మూడవ పక్షమైన లిబరల్ పార్టీ ఈ ఎన్నికల్లో పదకొండు నుంచి 72 స్థానాలకు తన బలాన్ని పెంచుకుంది. టోరీ ప్రధానులుగా పనిచేసిన డేవిడ్ కామెరాన్, థెరెసామే ప్రాతినిధ్యం వహించిన స్థానాలను ఈ పార్టీ కైవసం చేసుకుంది.ఈ ఎన్నికలు మరొక రికార్డును కూడా సృష్టించాయి. 1918 తరువాత రెండు ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్లు 57.4 శాతమే. లేబర్ పార్టీ 33.7శాతం ఓట్లతో 411 సీట్లు(63.2శాతం) తెచ్చుకోగా టోరీ 23.7శాతం ఓట్లు, 121 సీట్లు(18.6శాతం) తెచ్చుకున్నాయి. గ్రీన్స్ పార్టీకి 6.7శాతం ఓట్లు వచ్చినప్పటికీ కేవలం నాలుగు స్థానాలు(0.6శాతం) మాత్రమే వచ్చాయి. రిఫామ్(సంస్కరణ) యుకె పార్టీకి లిబరల్స్ కంటే ఎక్కువగా 14.3శాతం ఓట్లు వచ్చినా కేవలం 5(0.8శాతం) సీట్లు వచ్చాయి. డెమోక్రటిక్ యూనియనిస్టు పార్టీకి కూడా ఐదు సీట్లు వచ్చినా దానికి వచ్చిన ఓట్లు కేవలం 0.6శాతమే ఈ తీరును చూసిన కొందరు ఎన్నికల సంస్కరణలు అవసరమని సూచించారు. బ్రిటన్ పార్లమెంటు చరిత్రలో అధికారానికి వచ్చిన పార్టీ తక్కువ ఓట్లు తెచ్చుకోవటం ఒక రికార్డు, దాన్ని లేబర్ పార్టీ సొంతం చేసుకుంది.

మూడు ప్రధాన పార్టీలకు 69.6 శాతం ఓట్లు 92.9 శాతం సీట్లు వచ్చాయి. చిన్న పార్టీలు ఓట్లు గణనీయంగా తెచ్చు కున్నట్లు ఈ గణాంకాలు వెల్లడించాయి. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి 7.4శాతం తగ్గి 59.9శాతం ఓట్లు పోలయ్యాయి. దీన్ని బట్టి ఓటర్లు ఎన్నికల పట్ల పెద్దగా ఆసక్తి చూపలేదన్నది స్పష్టమైంది. లేబర్ పార్టీ గత ఎన్నికల కంటే కేవలం 1.7శాతం, లిబరల్ పార్టీ 0.6శాతం మాత్రమే అదనంగా తెచ్చుకోగా టోరీలు 19.9శాతం కోల్పోయారు.అధికారంలోకి లేబర్ పార్టీ వస్తుందా లేదా అన్నదాని కంటే టోరీ పార్టీని వదిలించుకోవాలని ఓటర్లు భావించినట్లు ఈ అంకెలు స్పష్టం చేశాయి.

లేబర్ పార్టీ పెద్ద విజయాన్ని సాధించగానే సమస్యలన్నీ పరిష్కారమైనట్లు భావించనవసరం లేదు. దాని ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి.ప్రతిపక్షంలో ఉండగా పౌరుల కోసం కడవల కొద్దీ కన్నీరు కార్చే లేబర్ పార్టీ నేతలు అధికారానికి వచ్చిన తరువాత జనాన్ని మరచిపోతారనే నానుడి ఉంది. గతంలో అది నిరూపితమైంది. దాని నేత కెయిర్ స్టామర్ కార్పొరేట్లకు అనుకూలమనే అభిప్రాయం ఉంది. దీనికి అనుగుణంగానే ఫలితాలు వెలువడిన తరువాత తొలిరోజు స్టాక్‌మార్కెట్ సూచీ0.86పెరిగిందన్నది ఒక అభిప్రాయం.ఈ ఏడాది తొలి మూడు మాసాల్లో జిడిపి వృద్ధి కేవలం 0.6శాతమే పెరగ్గా ధరలు రెండు పెరిగాయి. ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే కరోనాకు ముందున్న ఉత్పాదకత, పెట్టుబడి రేట్లు తక్కువగా ఉన్నాయి. 1980 దశకంలో పెట్టుబడి రేటు 23శాతం ఉండగా రెండువేల సంవత్సరం నుంచి 17శాతానికి అటూ ఇటూగా ఉంది. అదే ఇతర జి7 దేశాలలో 20-25శాతంగా ఉంది.ఆదాయపన్నుతో సహా ఇతర పన్నులేవీ పెంచబోమని లేబర్ పార్టీ ఎన్నికల్లో చెప్పింది. పెంచకపోతే మరింత అప్పులపాలౌ తామని, స్పష్టంగా వైఖరిని వివరించాలని టోరీల నేత రిషి సునాక్ పదే పదే లేబర్ పార్టీ నేతలను ప్రశ్నించాడు. ప్రస్తుతం జిడిపితో పోలిస్తే 100శాతం అప్పుల్లో, ద్రవ్యోల్బణంతో బ్రిటన్ ఉంది.దాన్ని అధిగమించాలంటే జనాన్ని పన్నులతో బాదాలని టోరీలు చెబుతున్నారు. జనంలో వ్యతిరేకత కనిపించటంతో మాజీ ప్రధాని లిజ్ ట్రస్ సర్కార్ పెద్ద ఎత్తున రుణాలు తీసుకున్నది. గత పద్నాలుగేండ్లుగా ఏదో ఒక పేరుతో ప్రభుత్వరంగ సిబ్బందికి వేతనాలను స్తంభింపచేశారు. కార్మిక సంఘాలన్నీ లేబర్ పార్టీ నిర్వహణలో ఉన్నందున వేతన సమస్య ప్రధానంగా ముందుకు రానుంది. దేశంలోని అతి పెద్ద థేమ్స్ నీటి కంపెనీ అప్పులపాలైంది. అయినా వాటాదార్లకు డివిడెండ్లు చెల్లిస్తున్నది. దివాలా తీసే స్థితిలో ఉన్నదాన్ని నిలబెట్టటం ఒక సమస్య. దీన్ని జాతీయం చేయవచ్చుని, అందుకు పెద్ద మొత్తంలో చెల్లిం చాల్సి ఉంటుందని చెబుతున్నారు. జైళ్లన్నీ 99శాతం నిండి ఉన్నాయి.న్యాయవ్యవస్థ విఫలమైందనే విమర్శ కూడా ఉంది. నేరాలను ఎలా తగ్గించాలనే దాని కంటే కొత్తగా జైళ్ల నిర్మాణం గురించి పాలకులు ఆలోచిస్తున్నారు. విశ్వవిద్యాలయాల నిర్వహణ ఖర్చు పెరిగింది, 2012తరువాత ట్యూషన్ ఫీజులను పెంచలేదు.విదేశాల నుంచి వచ్చే విద్యార్థులు కూడా తగ్గుతున్నారు.దీంతో వాటి రాబడి పడిపోతున్నది.బ్రిటన్ పెద్ద సమస్యల్లో ఇదొకటి. ఆరోగ్యరంగ బడ్జెట్ లోటులో ఉంది.చికిత్సకు పట్టే వ్యవధి రోజు రోజుకూ పెరుగుతోంది, మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్నాయి.సేవలను మెరుగుపరచాల్సి ఉంది.టోరీల పొదుపు చర్యల కారణంగా స్థానిక సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయి. 2018 నుంచి ఇప్పటి వరకు ఎనిమిది సంస్థలు దివాలా ప్రకటించాయి.ప్రస్తుతం ప్రతి ఐదింటిలో ఒకటి అదే బాటలో ఉన్నది.ఈ పూర్వరంగంలో లేబర్ పార్టీ ముందు పెద్ద సవాలే ఉంది.

ప్రజలను దోచుకుంటున్న జియో,ఎయిర్‌టెల్ కంపెనీలు

- అభిమన్యు

జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు సెల్ రీచార్జీలను భారీగా పెంచాయి. జియో 12 నుంచి 25 శాతానికి పెంచితే, ఎయిర్ టెల్ 11 నుంచి 21 శాతానికి పెంచింది. ఈ పెంపుదలతో జియో, ఎయిర్ టెల్ కంపెనీల లాభాలు రూ. 20 వేల కోట్లకు పెరుగుతాయని మీడియా చెపుతున్నది. మరోవైపు, ఈ చార్జీల పెంపుదల ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటటంతో కుదేలైన తక్కువ ఆదాయం గల ప్రజలను, ముఖ్యంగా శ్రామిక వర్గాన్ని బాగాదెబ్బతీస్తుంటే ఈ చార్జీల పెరుగుదల పిడుగుపాటు అయింది.ఒక్కొక్క వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం పెరుగుదల (యావరేజి రెవిన్యూ పర్ యూజర్) కోసం ఈ పెంపుదలను చేశామని టెలికం కంపెనీలు సమర్థించుకుంటున్నాయి.ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే ప్రకటన. ప్రయివేటు టెలికం కంపెనీలు ఇంత భారీగా చార్జీల ధరలు పెంచటానికి గల కారణం కనపడటం లేదు. జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు ఇప్పటికే అత్యధిక లాభాలు దండుకున్నాయనేది కాదనలేని సత్యం.

2023-24 ఆర్థికసంవత్సరంలో జియో రూ. 20,607కోట్లు నికర లాభం సంపాదించింది. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ టెల్ రూ.7467 కోట్లు నికరలాభం సంపాదించింది. అందుచేత, సామాన్య ప్రజలను పిండి వసూలు చేసే ఈ చార్జీల పెంపుదల బొత్తిగా అనవసరమైనది. టెలికం రంగంలో ట్రాయ్ (TRAI) నియంత్రణాసంస్థ ఉంది. లాభ దాహార్తితో పనిచేసే ప్రయివేట్ టెలికం కంపెనీలు ప్రజలను దోచుకోకుండా చూడటం కూడా ఈ ట్రాయ్ విధుల్లో ఒకటి. అయితే, ఆచరణలో ఈ ట్రాయ్ ప్రయివేట్ టెలికం కంపెనీల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నది. 2016లో జియో తన సేవలను ప్రారంభించి నప్పుడు నియంత్రణా సంస్థ నిబంధనలన్నిటినీ జియో అతిక్రమిం చింది. అప్పుడు ట్రాయ్ మూగజీవిలా చూస్తూ ఉండి పోయింది. ఆ సమయంలో జె.ఎస్ దీపక్ అనే సీనియర్ అధికారి టెలికం డిపార్ట్మెంట్‌కి కార్యదర్శిగా ఉన్నారు. ఇతను జియో చేసిన తీవ్ర ఉల్లంఘ నలపట్ల అభ్యంతరాలు లేవనెత్తుతూ, జియోపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ట్రాయ్‌కి లేఖ రాశారు. ట్రాయ్ ఎటువంటి చర్యను తీసుకోలేదు సరికదా, మోడీ ప్రభుత్వం టెలికం డిపార్ట్మెంట్ నుంచి జెఎస్ దీపక్‌ని రాత్రికి రాత్రే బయటకు నెట్టింది. ఇటువంటి పరిస్థితుల్లో, బిఎస్ఎన్ఎల్ మాత్రమే టెలికం రంగంలో నిజమైన నియంత్రణా సంస్థగా పనిచేసింది. బిఎస్ఎన్ఎల్ నుంచి ఉన్న తీవ్ర పోటీ కారణంగా తమ ఇష్టానుసారం టారిఫ్ చార్జీలను పెంచలేకపోయినాయి. ఈ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఏమైనా, ఈరోజు దాకా బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించలేకపోయింది. దీని ఫలితంగా ప్రవేటు కంపెనీలతో సమాన స్థాయిలో పోటీ పడటానికి అవరోధం ఏర్పడింది.



> బిఎస్ఎన్ఎల్ లో 4జి, 5జి సేవలు అందుబాటులో లేనందువల్ల బిఎస్ఎన్ఎల్ వినియోగ దారులు హై స్పీడ్ డాటా సేవలు పొందే అవకాశం కోల్పోతున్నారు. దీనితో తప్పనిసరై, వినియోగ దారులు పెద్ద సంఖ్యలో బిఎస్ఎన్ఎల్‌ను వదిలి, జియో, ఎయిర్ టెల్ వైపు మరలుతున్నారు. ట్రాయ్ విడుదల చేసిన లెక్కల ప్రకారం, 2023-24 ఒక ఏడాదిలోనే బిఎస్ఎన్ఎల్ భారీస్థాయిలో 1.8 కోట్ల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. 2024 మార్చి ఒక్క నెలలోనే 23.54 లక్షల మంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వదిలి వెళ్లారు. అదే నెలలో రిలయన్స్ జియో 21.43 లక్షల మంది కొత్త వినియోగదారులను, ఎయిర్ టెల్ 17.5 లక్షలమంది కొత్త వినియోగదారులను పొందగలిగాయి.

బిఎస్ఎన్ఎల్‌లో 4జి, 5జి సేవలు అందుబాటు లో లేనందువల్ల బిఎస్ఎన్ఎల్ వినియోగ దారులు హై స్పీడ్ డాటా సేవలు పొందే అవకాశం కోల్పోతున్నారు. దీనితో తప్పనిసరై, వినియోగ దారులు పెద్ద సంఖ్యలో బిఎస్ఎన్ఎల్‌ను వదిలి, జియో, ఎయిర్ టెల్ వైపు మరలుతున్నారు. ట్రాయ్ విడుదల చేసిన లెక్కల ప్రకారం, 2023-24 ఒక ఏడాదిలోనే బిఎస్ఎన్ఎల్ భారీస్థాయిలో 1.8 కోట్ల మంది వినియోగదారులను పోగొట్టుకుంది. 2024 మార్చి ఒక్క నెలలోనే 23.54 లక్షల మంది వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వదిలి వెళ్లారు. అదే నెలలో రిలయన్స్ జియో 21.43 లక్షల మంది కొత్త వినియోగ దారులను, ఎయిర్ టెల్ 17.5 లక్షలమంది కొత్త వినియోగదారులను పొందగలిగాయి. ఈ పరిణామాలన్నీ జియో, ఎయిర్ టెల్ భారీగా టారిఫ్ చార్జీలు పెంచడానికి ప్రోత్సహించాయి. ఎందువలన ఇప్పటిదాకా బిఎస్ఎన్ఎల్ తన 4జి, 5జి సేవలను ప్రారంభించలేక పోయింది? ఎందువలనంటే మోడీ ప్రభుత్వం బిఎస్ ఎన్ఎల్‌కు రెండు ప్రతిబంధకాలు కల్పించింది. ఒకటి: 2019లో బిఎస్ఎన్ఎల్‌కు అప్పుడున్న 3జి నెట్వర్క్ ను 4జి నెట్వర్క్‌గా అప్ గ్రేడ్ చేయడానికి అనుమతించలేదు. రెండు: తిరిగి 2020లో రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్‌లతో విదేశీ అమ్మకందారుల నుంచి ప్రామాణికమైన 4జి పరికరాలను బిఎస్ఎన్ఎల్ కొనుగోలు చేయటాన్ని నిషేధించారు. భారతదేశ పరికరాల తయారీదారుల నుంచి మాత్రమే 4జి పరికరాలు బిఎస్ఎన్ఎల్ కొనవలసిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది.

2023 మే నెలలో, మాజీ సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఇక కొద్ది వారాలలో బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభిస్తుందని, అదే ఏడాది నవంబరు లేక డిసెంబర్ నాటికల్లా ఈ సేవలనే 5జికి అప్‌గ్రేడ్ చేస్తామని గొప్పలు చెప్పారు. అయితే, బిఎస్ఎన్ఎల్ కనీసం 4జి సేవలను సైతం ఈనాటికి కూడా ప్రారంభించలేకపోయింది ఈ కారణాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (BSNLEU), బిఎస్ ఎన్ఎల్ తన కస్టమర్లకు 4జి సేవలు అందించడానికి వోడాఫోన్ ఐడియానెట్వర్క్‌ను వాడుకోవడానికి అనుమతివ్వ మని డిమాండ్ చేసింది. వోడాఫోన్ ఐడియాలో ప్రభుత్వమే అతిపెద్ద వాటాదారిగా ఉన్నప్పుడు, ఈ ప్రతిపాదనను తేలికగా అమలులో పెట్టవచ్చు. కానీ అలా జరగలేదు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఈ డిమాండ్‌ను అమలులో పెట్టమని దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించింది.జియో, ఎయిర్ టెల్ తమ చార్జీలను భారీగా పెంచిన సందర్భంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్, బిఎస్ఎన్ఎల్ తక్షణమే 4జిసేవలు ప్రారంభించ టానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, దానిని త్వరగా 5జిగా అప్‌గ్రేడ్ చేయాలని సమాచార శాఖ మంత్రికి మరోసారి లేఖ రాసింది. 4జి, 5జి సేవలు ప్రారంభిస్తే సామాన్య ప్రజానీకానికి హైస్పీడ్ డాటా సేవలను, తక్కువ టారిఫ్ చార్జీలతో బిఎస్ఎన్ఎల్ అందించ గలుగుతుంది.

అగ్రికల్చర్‌కే అగ్రతాంబూలం!

బడ్జెట్‌లో రూ.60వేల కోట్ల కేటాయింపు దిశగా కసరత్తు

- పంటల బీమాకు పెద్దపీట
- యాంత్రీకరణకు పూర్వవైభవం
- రైతు బీమాకు ప్రీమియం బాధ్యత సర్కారుదే
- ఉద్యాన పంటలకు ఊపు
- సమపాళ్లలో సాగుకు ప్రోత్సాహం



రైతు రుణమాఫీకి రూ 31వేల కోట్లు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వనుంది. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆ రంగానికి అగ్రతాంబులం వేయనుంది. ఆ దిశగా వ్యవసాయ, ఆర్థిక శాఖలు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నాయి. ఇప్పటికే వ్యవసాయ శాఖ తన ప్రాధాన్యతలను ఆర్థిక శాఖకు తెలిపింది.

ఎన్నడూ లేని విధంగా ఈసారి బడ్జెట్‌లో ఆ శాఖకు రూ.60వేల కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం రెడీ అవుతున్నది. ఆగస్టు 15లోపు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు సిద్ధమైన సర్కారు...రెండు రోజుల్లో అందుకు సంబంధించిన విధి, విధానాలను విడుదల చేయనుంది. దీని కోసం రూ.31వేల కోట్లు అవుతుందని ఆర్థిక శాఖ ఇప్పటికే అంచనా వేసింది. దీంతోపాటు రైతు భరోసాకు ఏడాదికి రూ. 21వేల కోట్లు, పంటల బీమాకు రూ. 3వేల కోట్లు, రైతుబీమాకు రూ.1500 కోట్లు, యాంత్రీకరణకు రూ వెయ్యి కోట్లు, పామాయిల్ సాగు కోసం రూ. వెయ్యి కోట్లు అవుతుందని అంచనా వేసింది. ఈ రకంగా ఆ రంగానికి బడ్జెట్‌లో అత్యధికంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయాన్ని సమపాళ్లలో ప్రోత్సహించేందుకు కసరత్తు చేస్తున్నది.

కేసీఆర్ సర్కారు ఒక రైతు బంధుకే ప్రాధాన్యత ఇచ్చి మిగతా అనుబంధ రంగాలను అటకెక్కించింది. ముఖ్యంగా మార్కెట్ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఉద్యాన, పశుసంవర్థక శాఖలను నిర్వీర్యం చేసింది. యాంత్రీకరణ, బిందుసేద్యం, విత్తన, ఎరువుల సబ్సిడీ, పంటల కాలనీలు, పాలీహౌస్ వంటి పథకాలను ఆ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులతో లక్షల ఎకరాలు నీట మునిగి, రైతు నష్టపోతే వారికి కన్నీళ్లే మిగిలాయి తప్ప పరిహారం అందలేదు. దీంతో వ్యవసాయాన్ని నమ్మి సాగు చేయడం వల్ల లాభం కంటే నష్టపోతున్నామన్న అభిప్రాయం రైతుల్లో నాటుకుపోయింది. ఈ క్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి రైతులకు అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా వచ్చే బడ్జెట్‌లో ఆ రంగానికి పెద్ద పీట వేయాలని సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకున్నది.

బీఆర్ఎస్ హయాంలో...

వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని బతుకీడుస్తున్న అన్నదాతల కష్టాలను గత ప్రభుత్వం తీర్చలేకపోయింది. తొలి ఐదేండ్లలో రైతులకు విత్తనాలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చినా కాలక్రామేణా వాటిని అమలు చేయలేదు. ఆ తర్వాత రైతు బంధు పథకాన్ని పెద్ద ఎత్తున తీసుకొచ్చింది. ఎకరాకు రూ 4వేల చొప్పున ఎన్ని ఎకరాలు ఉన్నా సరే రైతు బంధు ఇస్తామని ప్రకటించింది. ఏ కారణంతోనైనా రైతు మరణిస్తే రూ. 5 లక్షల బీమా పథకాన్ని కూడా తీసుకొచ్చింది. మిగతా సౌకర్యాలను మాత్రం పట్టించుకోలేదు. ఆధునిక సేద్య పద్ధతులను క్షేత్ర స్థాయిలోకి తెచ్చి రైతులకు చేరువ చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది. కానీ వారికి ఇతర పనులు అప్పగించడం వల్ల అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. ముఖ్యంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించినప్పటికీ దాన్ని అమలు చేసే చర్యలు తీసుకోలేదు. రైతులు తమకు ఇష్టమెచ్చిన పంటలు వేశారు. దీని వల్ల వారు నష్టపోయిన సందర్భాలున్నాయి. పత్తి పంటకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇతర పండ్లు, చిరుధాన్యాల పంటల సాగు తగ్గిపోయింది. చివరకు ఆకుకూరలు, కూరకాయలను సైతం ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితులొచ్చాయి. ఏ నేలలో ఏ పంట వేయాలో, అందుకు ప్రభుత్వం ఏ విధంగా సాయం పడుతుందో, ఆ పంటకు మార్కెట్ గ్యారంటీ ఉంటుందా? ఉండదా? ఇలా అనేక అనుమానాలను కేసీఆర్ సర్కారు తీర్చలేకపోయింది. దీంతో పంటల సమతుల్యత కూడా దెబ్బతిన్నది. దీంతో రైతులకే కాకుండా వినియోగదారులకూ ఇబ్బందులు తలెత్తాయి. పండిన వివిధ పంటలకు మద్దతు నిర్ణయించడంలో కూడా గత ప్రభుత్వంలో వైఫల్యం కనిపిస్తున్నది. మార్కెట్లలో దళారుల వ్యవస్థను రద్దు చేయలేదు. దీంతో రైతులు ఆరుగాలంపాటు కష్టపడి పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకొస్తే...దాని ధరను దళారులే నిర్ణయించే పరిస్థితులు ఉన్నాయి. వీటన్నింటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించి వ్యవసాయాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని రైతులు కోరుతున్నారు.

రెండు రోజుల్లో రైతు రుణ మాఫీ గైడ్‌లైన్స్

- ప్రజాభిప్రాయ సేకరణ తరువాతే రైతు భరోసా
- ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ అసెంబ్లీకి రావాలి
- బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసే వరకు చేరికలు
- ఈనెలాఖరులో రాష్ట్ర బడ్జెట్‌కు ఆమోదం
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయిస్తాం: రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెండు రోజుల్లో రైతు రుణమాఫీ విధివిధాలను ప్రకటించనున్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. గతంలో ప్రకటించిన విధంగా 2024, ఆగస్ట్ 15లోగా రూ. 2 లక్షల అప్పును మాఫీ చేస్తామని తెలిపారు. నిధుల సమీకరణ వేగంగా జరగుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.8 వేల నుంచి రూ.9 వేల కోట్ల నిధులను సమకూర్చుకున్నామని మిగతా నిధులను వివిధ మార్గాల్లో సేకరించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రైతు భరోసాకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి 23 వరకు 9 ఉమ్మడి జిల్లాలో సదస్సులు ఏర్పాటు చేసి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. రైతులు, ఉద్యోగులు, మేధావులు, రైతు సంఘాల నేతలతో పాటు అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతు బంధు పక్కదారి పట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం సేకరించిన భూములతో పాటు నేషనల్ హైవే, రాష్ట్ర హైవేల కోసం సేకరించిన 6లక్షల ఎకరాల భూములకు రైతుబంధును చెల్లించి అప్పుల పాలు చేసిందని ఆయన ఆరోపించారు. .2018 ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 88 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 19 సీట్లు వచ్చాయనీ, అయినా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ విలీనం చేసుకుందన్నారు. ప్రస్తుతం తాము బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనం అయ్యే వరకు చేరికలు ఉంటాయని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరారు. ఈనెలాఖరులో రాష్ట్ర బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతామని పేర్కొన్నారు. 24 తరువాత అసెంబ్లీ సమావేశాలను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే రెవెన్యూ చట్టాన్ని సవరించి పలు మార్పులు తీసుకొస్తామన్నారు. ధరణిలో రిజిస్ట్రేషన్ కోసం రైతులు డబ్బులు చెల్లించి ఆ రిజిస్ట్రేషన్ రద్దు చేసుకున్నప్పుడు వారికి తిరిగి ఇవ్వాల్సిన డబ్బులు నాలుగేళుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే వాటిని అయా రైతులకు తిరిగి చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. భూముల మార్కెట్ విలువలకు సంబంధించి 2021, 2022 ఆర్థిక సంవత్సరంలో రెండుసార్లు గత ప్రభుత్వం భూముల విలువలను అడ్డగోలుగా పెంచిందని విమర్శించారు తాము ఈసారి శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువలను పెంచాలని నిర్ణయించామని తెలిపారు. గతంలో తెల్ల రేషన్ కార్డులు అనర్హులకు ఇచ్చారనీ, ఈసారీ అలా కాకుండా నిజమైన పేదలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

లర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని మంత్రి పొంగులేటి హామీనిచ్చారు. త్వరలోనే దీనిపై అధికారులతో చర్చిస్తాననితెలిపారు. అర్హులను ఎలా గుర్తించాలన్న దానిపై మీడియా అకాడమీతోనూ చర్చలు జరుపుతున్నామని త్వరలోనే జర్నలిస్టులు శుభవార్త వింటారని ఆయన తెలిపారు. తాను మాట ఇస్తే తప్పననీ, , ఎవరూ ఆ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

గురుకులాల్లో సీనియర్ టీచర్లకు న్యాయం చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్ చేసింది. అవసరానికి మించి ఉపాధ్యాయులు పనిచేస్తున్నారంటూ ఆ సొసైటీ కార్యదర్శి హడావుడిగా బదిలీకి ఆదేశాలివ్వడాన్ని తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం అదనపు ఉపాధ్యాయు లను బదిలీ చేయాల్సిన సందర్భంలో సీనియర్ల అంగీకారం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బలవంతంగా బదిలీ చేయాల్సి వస్తే జూనియర్లను మాత్రమే చేయాలని కోరారు. కానీ ఏకపక్షంగా రాత్రికి రాత్రే సీనియర్ టీచర్లతో జాబితా విడుదల చేసి తెల్లారేసరికి కౌన్సెలింగ్‌కు రమ్మని పిలవడం సమంజసంగా లేదని తెలిపారు. అదనపు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసే సందర్భంలో రీడిప్లాయ్ మెంట్ నిబంధన లను పాటించి సీనియర్ టీచర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాధిత ఉపాధ్యాయులు మంగళవారం సేవాలాల్ బంజారా భవన్ వద్ద మెరుపు ధర్నా నిర్వహించి నిరస న తెలిపారని వివరిం చారు. వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

25 వేల మహిళా సంఘాలకు రూ.కోటి చొప్పున ఆర్థిక సహాయం

- రాష్ట్ర వ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు
- నేటి నుంచి 23 వరకు రైతు భరోసా సదస్సులు
- సీజనల్ వ్యాధులపై ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రానున్న ఐదేండ్లలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వనమహోత్సవం, మహిళాశక్తి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక బందాల్లో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించడంతో పాటు ఇందిరా క్యాంటీన్లు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలని కోరారు. అసంపూర్తిగాగా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించామనీ, అందుకనుగుణంగా జిల్లాల వారీగా మొక్కలను నాటేందుకు చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. నాటిన ప్రతీ మొక్కను జియోట్యాగింగ్ చేయడంతో పాటు వాటి రక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. గతేడాది రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్‌లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ, వాటి పంపిణీని కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని ఆమె స్పష్టం చేశారు. బుధవారం నుంచి 23 వరకు రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో రైతు భరోసా సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సదస్సులకు ఆయా జిల్లాలోని రైతులు, రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో అతిసార, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో 24/7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను అందుబాటులో ఉంచాలన్నారు. భూ సంబంధిత వివాదాలకు సంబంధించి అందిన ఫిర్యాదుల పరిష్కారంపై మరింత శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20లోగా పూర్తి చేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే శాఖల వారీగా ఖాళీల వివరాలను ప్రకటించామనీ, నియమ నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మించనున్న 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 20 ఎకరాల చొప్పున ప్రభుత్వ భూమి వెంటనే సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర గ్రాంట్ పొందేలా లబ్ధిదారుల వివరాలను సంబంధిత సైట్లో వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. సమీక్షలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్‌నదీమ్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్ఎం.డోబ్రియాల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, గ్రామీణాభివద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డులంతా డిమాండ్ల డేలో పాల్గొనాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రం ప్రభుత్వం అనురిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా బుధవారం తలపెట్టిన కార్మికుల డిమాండ్ల డేలో సెక్యూరిటీ గార్డులు, ఆ రంగం అనుబంధ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ప్రయివేటు సెక్యూరిటీ గార్డులు, అలైడ్ వర్కర్ల కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. అందులో గోడపత్రులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడారు. దేశంలో 22,000 కంటే ఎక్కువ ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీ సేవలు అందిస్తున్నాయనీ, అందులో కోటి మంది సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. వారికి పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. మహిళా కార్మికులైతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రయివేటు సెక్యూరిటీ గార్డులు, అలైడ్ వర్కర్ల కో ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటల సోమన్న మాట్లాడుతూ..ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీల (నియంత్రణ) చట్టం- 2005ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీగార్డులకు, హౌస్‌కీపర్లకు 45వ ఐఎల్‌సీ సిఫారసుల ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించాలని కోరారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బోనస్, వార్షిక సెలవులు, ప్రసూతి ప్రయోజనం, గ్రాట్యుటీ, తదితరాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. కోటంరాజు, సెక్యూరిటీ గార్డు కె.అనిల్, పాల్గొన్నారు.

అక్రమంగా ఫీజుల వసూళ్లపై ఓ తండ్రి వినూత్న నిరసన

- పాఠశాల ఎదుట అర్ధనగ్న ప్రదర్శన



నవతెలంగాణ -నాగోల్

ప్రయివేటు పాఠశాలలో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఓ తండ్రి వినూత్నంగా నిరసన తెలిపాడు. స్కూల్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేపట్టాడు. తన పిల్లల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని నాగోల్ డివిజన్‌కు చెందిన ధర్మారెడ్డి గతంలో తన ఇద్దరి పిల్లలను స్థానికంగా ఉన్న అక్షర టెక్నో స్కూల్లో చదివించాడు. అయితే ఆ పాఠశాలలో ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తుండటంతో మరో స్కూల్‌కు పిల్లలను మార్పించాడు. అయితే పిల్లలకు సంబంధించిన బోనఫైడ్, టీసీ సర్టిఫికెట్స్‌ను అక్షర పాఠశాల యాజమాన్యం ఇవ్వలేదు. దాంతో తమ పిల్లలు చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం ధర్మారెడ్డి అక్షర టెక్నో స్కూల్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేపట్టాడు. తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని కాళ్లు మొక్కినా పాఠశాల యాజమాన్యం కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో విసిగెత్తి ప్రయివేటు పాఠశాలల్లో అక్రమంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టి తనలాంటి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టినట్టు చెప్పాడు. ఈ ధర్నాతోనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి తనలాంటి పరిస్థితి మరొకరికి రాకుండా చర్యలు చేపట్టాలని కోరాడు.

మేయర్‌పై అసభ్యకర వీడియోలు..!

- సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోషల్ మీడియాలో తనపై అసభ్యకర వీడియోలు పోస్టు చేశారని హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు తనను ట్రోల్స్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే విధంగా వీడియోలు ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు ఎక్కడెక్కడ వీడియోలు పోస్ట్ చేశారో ఆ వివరాలతో పోలీసుల దృష్టికి మేయర్ తీసుకెళ్లారు. అసభ్యకర వీడియోలు పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రూప్-2 వాయిదాకే మొగ్గు?

- త్వరలోనే ప్రకటించే అవకాశం
- డిసెంబర్‌లో నిర్వహించాలంటూ అభ్యర్థుల ఆందోళన
- టీజీపీఎస్సీతో సర్కారు సంప్రదింపులు
- చైర్మెన్ మహేందర్‌రెడ్డితో కోదండరామ్, హరగోపాల్ భేటీ
- నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి
- 18 నుంచి డీఎస్సీ పరీక్షలు యధాతథం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'గ్రూప్-2, గ్రూప్-3 పోస్టుల పెంపుపైనా చర్చించాం. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులను పెంచటం కూడా నోటిఫికేషన్‌ను ఉల్లంఘించినట్టే అవుతుంది. అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుంది. గ్రూప్-1కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైంది. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదు.'అని సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు.

'గ్రూప్-2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారు. ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదు వరకు డీఎస్సీ పరీక్షలున్నాయి. ఆ వెంటనే వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 పరీక్షలున్నాయి. దీంతో సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు.'అని విద్యార్థి సంఘాల నేతలు సీఎం దృష్టికి తెచ్చారు.

'డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటాం'అని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన సమీక్షలో అన్నారు.

డీఎస్సీ రాతపరీక్షలు ఈనెల 18 నుంచి ప్రారంభమవుతున్నాయి. వచ్చేనెల ఐదో తేదీ వరకు జరుగుతాయి. గ్రూప్-2 రాతపరీక్షలు వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నది. ఈ రెండు పరీక్షలూ ఒకదాని తర్వాత మరొకటి వెంటవెంటనే ఉన్నాయి. ఆ రెండు పరీక్షలకూ సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు సమయమే లేదు. దీంతో డీఎస్సీ వాయిదా పడుతుందా?, గ్రూప్-2 వాయిదా పడుతుందా? అన్న ప్రశ్న అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నది. ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు డీఎస్సీ రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో యధాతథంగా జరుగుతాయని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈనెల 11 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటూ అభ్యర్థులకు సూచించింది. దీంతో డీఎస్సీ రాతపరీక్షలు వాయిదా పడే అవకాశం లేదని తేలిపోయింది. డీఎస్సీకి 2,79,966 దరఖాస్తులొచ్చిన విషయం తెలిసిందే. డీఎస్సీ రాతపరీక్షల నిర్వహణపై స్పష్టత రావడంతో గ్రూప్-2 వాయిదా పడే అవకాశాలే మెండుగా ఉన్నాయి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచన చేస్తున్నది. ఇందుకోసం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్, కార్యదర్శితో ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. గ్రూప్-2 వాయిదా వేస్తే జరిగే పరిణామాలు, మళ్లీ రాతపరీక్షలు ఎప్పుడు నిర్వహించే అవకాశమున్నదీ, అభ్యర్థులకు మేలు జరుగుతుందా?, మరింత నష్టం కలుగుతుందా? అన్న విషయాలపై చర్చిస్తున్నారు. గ్రూప్-2 వాయిదా వేస్తున్నట్టు త్వరలోనే ప్రకటించే అవకాశమున్నది. ఇంకోవైపు గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలనీ, పోస్టులను పెంచాలంటూ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆందోళన బాటపట్టారు. ఇటీవల టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. అదేరోజు గ్రూప్స్ పరీక్షలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించడం గమనార్హం.

అభ్యర్థులకు న్యాయం చేయాలి : కోదండరామ్

పోటీ పరీక్షల అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ టీజేఎస్ అధినేత కోదండరామ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు హరగోపాల్‌తో కలిసి టీజీపీఎస్సీ చైర్మెన్ ఎం మహేందర్‌రెడ్డితో మంగళవారం సమావేశయ్యారు. నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ నిరుద్యోగుల ఆందోళనల గురించి చైర్మెన్‌కు వివరించామని చెప్పారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి ప్రకారం ఎంపిక చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. డీఎస్సీకి, గ్రూప్-2 రాతపరీక్షలకు మధ్య ఎక్కువ సమయం లేదని వివరించారు. సన్నద్ధమయ్యేందుకు సమయమివ్వాలనీ, గ్రూప్-2 వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు.

గ్రూప్-2 పోస్టుల పెంపుపై తర్జన భర్జన

రాష్ట్రంలో మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి పెరిగాయి. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కు పెరగడంతో టీజీపీఎస్సీ ఫిబ్రవరి 19న మళ్లీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇటీవల 1:50 నిష్పత్తి చొప్పున గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలను విడుదల చేసింది. గ్రూప్-1 మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులను టీజీపీఎస్సీ ఎంపిక చేసింది. గ్రూప్-1 తరహాలోనే గ్రూప్-2 పోస్టుల సంఖ్యను పెంచి మళ్లీ నోటిఫికేషన్ జారీ చేయాలంటూ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. రాతపరీక్షలను డిసెంబర్‌లో నిర్వహించాలని కోరుతున్నారు. గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేసేందుకు సానుకూలంగా ఉన్న ప్రభుత్వం పోస్టుల పెంపుపై తర్జన భర్జన పడుతున్నది. అవసరమైతే గ్రూప్-2 పోస్టులకు కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తామంటూ గతంలోనే మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఇంకోవైపు గ్రూప్-1 తరహాలో గ్రూప్-2,3 పోస్టులను పెంచే వెసులుబాటు లేదంటూ అధికారులు చెప్తున్నారు. దీంతో ప్రస్తుత నోటిఫికేషన్‌లో గ్రూప్-2 పోస్టులను పెంచే అవకాశం లేదని స్పష్టమవుతున్నది. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఆగస్టు ఏడు, ఎనిమిది తేదీల్లో గ్రూప్-2 రాతపరీక్షలు జరుగుతాయి.

గ్రూప్-2 వాయిదా వేయాలి : డీవైఎఫ్‌ఐ

ఈనెల 18 నుంచి వచ్చేనెల ఐదో తేదీ వరకు డీఎస్సీ రాతపరీక్షలు జరుగుతాయని డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్ చెప్పారు. గ్రూప్-2 రాతపరీక్షలు వచ్చేనెల ఏడు, ఎనిమిది తేదీల్లో జరుగుతాయని వివరించారు. ఆ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు అభ్యర్థులకు సమయమెక్కడుందని ప్రశ్నించారు. గ్రూప్-2 వాయిదా వేయాలనీ, పోస్టుల సంఖ్యను పెంచాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

- కేంద్ర కార్మిక సంఘాల వేదిక, స్వతంత్ర ఫెడరేషన్ల డిమాండ్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల వేదిక, స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి. ఈ మేరకు మంగళవారం పది కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా పాత చట్టాలను తిరిగి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రకటన విడుదల చేశాయి. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, ఏఐయూటీయూసీ, ఏఐసీసీటీయూ, యూటీయూసీ, ఎల్‌పీఎఫ్, టీయూసీసీ, ఎస్‌ఈడబ్ల్యూఏ వంటి పది కేంద్ర కార్మిక సంఘాల నేతలు సంయుక్తంగా ప్రకటనపై సంతకం చేశారు. ఏవైనా మార్పులు ప్రతిపాదిస్తే, వాటిని ఆమోదించడానికి, అమలు చేయడానికి ముందే పబ్లిక్ డొమైన్‌లో చర్చించాలని అన్నాయి. ఎందుకంటే సరైన సంప్రదింపులు లేకుండా, పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలను కూడా పట్టించుకోకుండా, బిల్లు ముసాయిదాను బహిరంగంగా అందుబాటులో ఉంచకుండా ఈ చట్టాలను ప్రజలపై బలవంతంగా రుద్దారని విమర్శించాయి. వీటిని బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో తీసుకొచ్చామని చెప్పి సమర్థించుకోవడం దారుణమని, ఇందులో గత చట్టాల్లోని అన్ని నిబంధనలు ఉన్నాయని తెలిపాయి. వాటిలో కొన్నింటిని మరింత కఠినతరం చేశారని విమర్శించాయి. ఉదాహరణకు దేశద్రోహం చట్టం కింద శిక్షించేందుకు ఉద్దేశించిన ఐపీసీ సెక్షన్ 124 (ఒక సాధారణ బ్రిటీష్ రాజ్ చట్టం)ను అలాగే ఉంచారు. మూడేండ్ల జైలు శిక్ష విధించే నిబంధనను ఏడేండ్లకు పెంచారని, అలాగే ప్రజలు, నాయకులు సమావేశాలు నిర్వహించుకుంటే ఎవరినైనా ఉగ్రవాదులుగా ప్రకటించవచ్చు. అన్ని కార్మిక సంఘాల కార్యకలాపాలను ఈ నిబంధన కిందకు తీసుకువస్తారని పేర్కొన్నాయి. వివిధ విభాగాలకు చెందిన అనేక నిబంధనలను మార్చారని, ఇది తీవ్ర గందరగోళానికి దారి తీస్తుందని తెలిపాయి. ఇది న్యాయస్థానాల్లో కేసుల పెండింగ్‌కు దారితీస్తుందని, ఇప్పటికే దిగువ కోర్టుల్లో 6.4 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విచారించడమే కష్టంగా ఉన్న నేపథ్యంలో ఈ చట్టాల వల్ల కేసుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వివరించాయి.ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసే అన్ని అధికారాలు ఎస్‌హెచ్‌ఓలకు ఉన్నాయని, అంటే కేసు నమోదు చేయడం కూడా వారి విచక్షణాధికారంగా మారుతుందని విమర్శించాయి. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం ప్రతి పౌరునికి ఉండే హక్కు అని, కానీ ఇప్పుడు అది ఎస్‌హెచ్‌ఓ విచక్షణకి వదిలేస్తున్నారని పేర్కొన్నాయి. పోలీసు కస్టడీ వ్యవధిని 15 రోజుల నుంచి 90 రోజులకు పెంచారని, తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపే నిరసనకారులు, ఘోరావ్ చేసే కార్మికులపై కేసు నమోదు చేయడానికి పోలీసులకు అధికారం ఉందని, ఇది పాలక యంత్రాంగం, దాని మార్గదర్శకుల అణచివేత ప్రదర్శించే పోలీస్ రాజ్‌ను తలపిస్తుందని పేర్కొన్నాయి. న్యాయస్థానాలను వర్ణించడానికి "కోర్ట్ ఆఫ్ జస్టిస్" అని నిర్వచిస్తూ నిబంధనలలో ఉన్న పదం కూడా, ఇప్పుడు కేవలం "కోర్టు"గా మాత్రమే ఉంటుందని ఎద్దేవా చేశాయి.రవాణా రంగ కార్మికుల నుంచి వచ్చిన ప్రతిఘటనతో హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన తీవ్రమైన నిబంధనలపై వెనక్కి తగ్గినట్టు చెబుతున్న ప్రభుత్వం, ఆ సెక్షన్లు అమలు చేయాలని చెప్పిందే, కానీ వాటిని రద్దు చేయలేదని పేర్కొన్నాయి. అలాగే ఈ చట్టాలను ఉచ్చరించడానికి హిందీ భాషను ప్రయోగించారని, అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 348, అధికార భాషల చట్టం ప్రకారం పార్లమెంట్, శాసన సభల అన్ని అంశాలు ఇంగ్లీష్‌లో ఉండాలనే ఆదేశాలున్నాయని తెలిపాయి. 2016లో జరిగిన నోట్ల రద్దు మాదిరిగానే, ఈ చట్టాలు కూడా చాలా ప్రమాదకరమైనవని కార్మిక సంఘాలు పేర్కొన్నాయి.

ఏటీఎం మిషన్ ఎత్తుకెళ్లారు

- బిచ్కుంద ఎస్‌బీఐలో ఘటన

నవతెలంగాణ-బిచ్కుంద

ఏటీఎంలోకి చొరబడ్డ దుండగులు.. ఏకంగా ఏటీఎం మిషిన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఎస్‌బీఐ ఏటీఎంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏటీఎంలో రూ. 3.95 లక్షల నగదు ఉన్నట్టు సమాచారం. ఘటనా స్థలాన్ని బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, సీఐ నరేష్ పరిశీలించారు. మూడు గంటల ప్రాంతంలో వచ్చిన దుండుగులు.. కేవలం మూడు నిమిషాల్లోనే ఏటీఎంను ఎత్తుకెళ్లి నట్టు సమాచారం. ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారు జామున 3 గంటలా 20 నిమిషాల సమయంలో దొంగలు చాకచక్యంగా ఏటీఎంలోకి చొరబడి డబ్బులతో సహా ఏటీఎం మెషిన్‌ను ఎత్తుకెళ్లారు. ఏటీఎంలో రూ. 3 లక్షలా 95 వేలు ఉన్నాయని, ఏటీఎంతో సహా దొంగలు ఎత్తుకెళ్లినట్టు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మోహన్‌రావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల రికార్డులను పరిశీలిం చగా.. ఏటీఎం ఎత్తుకెళ్లిన దొంగలు మహారాష్ట్ర వైపు వెళ్లినట్టు పోలీ సులు గుర్తించారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని తెలిపారు. ఏటీ ఎంను ధ్వంసం చేసి నగదు ఎత్తుకెళ్లిన ఘటనలు చూశాం కానీ.. ఏకంగా మిషిన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన ఇంతవరకు చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు.

కేటీఆర్‌కు ఫిరాయింపులపై మాట్లాడే అర్హత ఉందా?

- కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఫిరాయింపులను ప్రోత్సహించి, రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది రోజుల నుంచే ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటూ రెచ్చగొట్టిందెవరని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు 88 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే సిగ్గు లేకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నది ఎవరని నిలదీశారు. అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో ప్రతిపక్ష పార్టీలను చీల్చి రాజకీయాల్లో విలువలను దిగజార్చిన ఘన చరిత్ర కేసీఆర్ కుటుంబానికే దక్కిందన్నారు. గతేడాది 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలవగా, ఒక్కొక్కరిగా 12 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని కండువాలు కప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దోచుకున్న అవినీతి సొమ్ముతో మళ్లీ అధికారంలోకి వస్తామన్న అహంకారంతో ఎన్నికల్లో పోటీ చేసి, ప్రజలిచ్చిన తీర్పుతో బొక్కబోర్లా పడ్డారని విమర్శించారు.

రాజ్యాంగం గురించి మీరా మాట్లాడేది

- బీఆర్ఎస్, బీజేపీ నేతలపై ఎంపీ అనిల్ ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అనేక రకాలుగా బెదిరించి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు... రాజ్యాంగం గురించి మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను చూసేందుకు ఢిల్లీ వెళ్లిన కేటీఆర్ అక్కడ మీడియాతో మాట్లాడిన మాటలు చూసి జాలేస్తున్నదని చెప్పారు. పవర్ ఉన్నప్పుడు యువరాజుగా ఉండే కేటీఆర్ అధికారం పోయాక తికమకగా మాట్లాడుతు న్నారని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులను మొదలు పెట్టిందే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలను అడ్డ గోలుగా బీఆర్ఎస్ కొనుగోలు చేయలేదా? అని ప్రశ్నించారు. ప్రజా పాలన లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఆయన వివరించారు.

డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- స్పెషల్ డ్రైవ్‌ను ఆపాలి
- ప్రయివేట్ యాప్‌లను ప్రభుత్వం కంట్రోల్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది డ్రైవర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నగర కార్యదర్శి కె.అజయ్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్లను, రవాణా రంగాన్ని ఆదాయ మార్గంగా చూస్తున్నాయని చెప్పారు. చలాన్లు, పెనాల్టీలు, ఫీజులు, యూజర్ చార్జీలు వంటివి ఏదో ఒక పేరుతో ఆర్థిక భారాలు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పద్ధతిలో ప్రభుత్వాలు డ్రైవర్లను వేధిస్తే.. తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పదేండ్ల కాలంలో పాలకులు రవాణా రంగంలో తీసుకొచ్చిన అనేక మార్పులు డ్రైవర్లకు నష్టం చేకూర్చేవిధంగా ఉన్నాయని అన్నారు. మోటార్ వెహికల్ యాక్ట్ 2019 తెచ్చిన అగ్రిమెంట్ పేరుతో బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టడానికి అవకాశాలు కల్పించారన్నారు. దీని ఫలితమే ఇప్పుడు అనేక ప్రయివేటు యాప్స్ ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ప్రవేశించి డ్రైవర్లను





దోచుకుతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యాప్స్ విధానాలపై ప్రభుత్వ జోక్యం లేదని, దీని ఫలితంగా డ్రైవర్లు యాప్‌ల మేనేజ్‌మెంట్ ద్వారా వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు యాప్‌లను కంట్రోల్ చేసే విధంగా ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మధ్యకాలంలో స్పెషల్ డ్రైవ్ పేరుతో డ్రైవర్లపై విపరీతమైన చలాన్లు వేస్తున్నారని, తక్షణమే అది మానుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు పథకం ఆటో డ్రైవర్ల జీవితాన్ని ఆగం చేసిందన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా సంఘాలతో జరిపిన సమావేశంలో ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు కానీ అమలు చేయలేదన్నారు. తక్షణమే ఆటో డ్రైవర్లకు నెలకు రూ.4500 జీవన భృతి ఇవ్వాలని, సంవత్సరానికి రూ.12,000 హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. బీఎన్ఎస్ 2023 హిట్ అండ్ రన్ సెక్షన్ 1061ను వెనక్కి తీసుకోవాలన్నారు. డ్రైవర్లను దోషులుగా చూడకుండా తప్పు ఎవరిదైతే వారినే దోషిగా చూడాలని కోరారు. అందుకోసం 1061 సెక్షన్‌ను తగువిధంగా మార్చాలని కోరారు. తమలో ఐక్యత లేకపోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయని, ప్రయివేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని తెలిపారు. ఈ విషయం గమనించి డ్రైవర్లంతా ఐక్యం కావాలని పోరుమార్గంలో సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సభలో టీఆర్‌సీపీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.సతీష్, తెలంగాణ టూరిస్ట్ అండ్ ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.గోపాల్ రెడ్డి, జనార్ధన్, ముఖేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

కీచక ఉపాధ్యాయుడు

- విద్యార్థినులను వేధిస్తుండటంతో తల్లిదండ్రుల దేహశుద్ధి
- చక్రం తిప్పుతున్న పోలీస్ సిబ్బంది, విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)



పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయుడు.. అభం శుభం తెలియని చిన్నారులను లైంగికంగా వేధింపులకు గురిచేస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. వేధింపులు ఎక్కువ కావడంతో విద్యార్థినులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు సదరు ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ ఉన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. స్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న నరేందర్ ఓ వైపు విద్యార్థులకు పాఠాలు చెబుతూనే మరోవైపు విద్యార్థినుల పట్ల వెకిలిచేష్టలకు పాల్పడుతున్నాడు. టచ్ చేయకూడని చోట టచ్ చేస్తూ పైశాచిక ఆనందం పొందు తున్నాడు. సదరు హెచ్‌ఎం గతంలో కూడా విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మహోన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఉపాధ్యాయుడు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిదాల్సింది పోయి.. వారిని శారీరకంగా వేధింపులకు గురిచేస్తూ మానసికంగా వేధిస్తున్నారు. విద్యార్థినుల భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని వారి తల్లిదండ్రులు ఎవరికీ చెప్పుకోలేక మనోవేదనకు గురవుతున్నారు. తాజాగా శనివారం ఉదయం పాఠశాలలోని ల్యాబ్ గదిలోకి కొంత మంది విద్యార్థినులను తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించినట్టు సమాచారం. దాంతో సదరు హెచ్‌ఎం తీరును బాలికలు తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో తల్లిదండ్రులు సోమవారం స్కూల్‌కు వచ్చి హెచ్‌ఎం నరేందర్‌ను చితకబాదారు.

మ్యానేజ్ చేస్తున్న ఓ పోలీస్ సిబ్బంది, విద్యాశాఖ అధికారి

అభం శుభం తెలియని చిన్నారుల పట్ల హెచ్‌ఎం ప్రవర్తించిన తీరు, దాడి ఘటన విషయం బయటకు రాకుండా ఉండేందుకు సోమేశ్వర గ్రామానికి చెందిన ఓ పోలీస్ సిబ్బంది, విద్యాశాఖలో పని చేస్తున్న ఓ అధికారి చక్రం తిప్పినట్టు సమాచారం. బాధిత బాలికల కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇస్తామని లేకుంటే.. ఉల్టా కేసులు పెడతామని భయాందోళనకు గురి చేసినట్టు సమాచారం. వారి తీరుపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ పిల్లలపై అదే విధంగా జరిగితే ఇలానే సెటిల్‌మెంట్ చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ విషయం మండల విద్యాశాఖ అధికారులకు తెలిసినా మౌనంగా ఊరుకున్నారు. విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై అధికారులు తక్షణమే విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని పలువురు విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు కోరాయి. లేనిపక్షంలో పాఠశాల ఎదుట బైటాయించి పోరాటం చేస్తామని హెచ్చరించాయి.

ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కాలేజ్ క్యాంటీన్ సాంబార్ లో ఎలుక వచ్చిన ఘటనపై ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే విచారించి నివేదిక సమర్పించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక ఆర్డీఓ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న బోర్డింగ్, హాస్టళ్లను, క్యాంటీన్లలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఆహార పదార్థాలను తయారు చేసే నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ఎస్ఏఐ) లైసెన్సులను తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం హోటల్స్, రెస్టారెంట్స్‌తో పాటు బేకరీలు, బోర్డింగ్, హాస్టల్స్, క్యాంటీన్లలో ఆహార పదార్థాలు తయారు చేసే నిర్వాహకులపై నిఘా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

చిల్లర రాజకీయాలు మానుకోండి


- కేటీఆర్‌కు చనగాని దయాకర్ హెచ్చరిక



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగుల ముసుగులో చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ మాజీ మంత్రి కేటీఆర్‌ను హెచ్చరించారు. పేద పిల్లలను చదువుకు దూరం చేసే కుట్ర సరైందికాదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రూప్ 2 అభ్యర్థులను, నిరుద్యోగ యువతను పింక్ మీడియా బ్యాచ్ హింసకు పురిగొల్పుతున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదనీ, సీఎం రేవంత్‌రెడ్డి 11వేల ఉపాధ్యాయ పోస్టులతో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే కేటీఆర్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ గత పదేండ్లలో ప్రభుత్వ బడులను మూసేసి కార్పొరేట్ విద్యను ప్రోత్సహించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఊరిలో బడి ఉండాలనే సంకల్పంతో ముందుకు పోతున్నదని తెలిపారు. కేసీఆర్ హయాంలో ధర్నా చేసే అవకాశం ఉండేనా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఈ విషయంపై నిరుద్యోగులకు ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు.

ద.మ.రైల్వే సీపీఆర్వోగా ఏ శ్రీధర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి (సీపీఆర్వో)గా ఏ శ్రీధర్ నియమితుల య్యారు. మంగళవారం సికింద్రా బాద్‌లోని రైల్‌నిలయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2011 ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన ఆయన దక్షిణ మధ్య రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా పనిచేసారు. ఇప్పటి వరకు సీపీఆర్వోగా ఉన్న సీహెచ్ రాకేష్ దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (ట్రాఫిక్ అండ్ ఆర్పీఎఫ్)గా బదిలీ అయ్యారు. సీపీఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన ఏ శ్రీధర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎమ్ఏ పట్టా పొందారు. ఆయన తొలి పోస్టింగ్ సికింద్రాబాద్ డివిజన్, భద్రాచలం రోడ్‌లో ఏరియా ఆఫీసర్‌గా నియమితు లయ్యారు. అనంతరం రామగుండం ఏరియా ఆఫీసర్‌గా, హైదరాబాద్ అండ్ సికింద్రాబాద్ డివిజన్లలో డివిజినల్ కమర్షియల్ మేనేజర్‌గానూ పనిచేశారు. భారతీయ రైల్వేలో పలు కీలక పోస్టుల్లో ఆయన పనిచేశారు. విధినిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు 2022లో అధికారుల విభాగంలో ఆయన ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. నిబద్ధతతో పనిచేస్తూ, సానుకూల దృక్పథ వ్యక్తిత్వంతో వినూత్న పని పద్ధతుల వైపు మొగ్గు చూపే అధికారిగా ఆయనకు పేరు ఉంది.

గ్రేటర్‌లో రియల్ జోరు

- ఏడు నెలల్లో పెరిగిన రిజిస్ట్రేషన్లు
- పుంజుకున్న కొత్త భవన నిర్మాణాలు
- సర్కార్ చర్యలతో కొనుగోలు, అమ్మకాల్లో వృద్ధి
- గతేడాదితో పోలిస్తే పెరిగిన ఆదాయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. లేఅవుట్ల అనుమతులతో పాటు ప్లాట్లు, భవనాల రిజిస్ట్రేషన్లలో 3 నుంచి 7 శాతం పెరుగుదల నమోదైంది. గతేడాది డిసెంబర్‌లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన చర్యల వల్ల కొనుగోలు దారులు, అమ్మకం దారుల్లో నమ్మకం పెరిగిందని రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన నిపుణులు అంటున్నారు. నగరం చుట్టూ అన్ని ప్రాంతాల్లో రియల్ వ్యాపారం పెరుగుతున్న తీరు అందుకు నిదర్శనమని భావిస్తున్నారు.

కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలల కాలంలో హెచ్ఎండీఏ పరిధిలో జరిగిన రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరిగింది. కొత్త భవనాల నిర్మాణాలకు అనుమతుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. ఎన్నికల సమయంలో ఆర్థిక లావాదేవీలు స్తంభించినప్పటికీ గత ఏడాదితో పోలిస్తే స్థిరాస్తి రంగం పుంజుకోవటం గమనార్హం. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ విస్తరణ, సికింద్రాబాద్ నుంచి జాతీయ రహదారులకు అనుసంధానం చేసే రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో రాబోయే రోజుల్లో సిటీ రూపురేఖలు మారిపోనున్నాయి. మరోవైపు అవుటర్ రింగ్ రోడ్డు వరకు హెచ్ఎండీఏ పరిధిని విస్తరించే ప్రణాళికలు, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులపై ప్రభుత్వం దృష్టి సారించటంతో స్థిరాస్తి రంగానికి అనుకూల వాతావరణం ఏర్పడింది. అనేక మౌలిక సదుపాయాలు, అద్భుతమైన కనెక్టివిటీ ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పెట్టుబడికి గమ్యస్థానంగా మారుతోంది. ఫలితంగా మెరుగైన రహదారి నెట్‌వర్క్‌లు, మెట్రో కనెక్టివిటీ, పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులు, నివాసితులకు అందుబాటులోకి రానున్నాయి. గతంలో అభివృద్ధి చెందని ప్రాంతాలను కూడా కనెక్ట్ చేస్తూ ప్రాజెక్టులు వస్తుండడంతో రియల్ ఎస్టేట్ బూమ్ పెరిగిందని విశ్లేషకులు అంటున్నారు. గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, మణికొండ, కోకాపేట్, నార్సింగి, తెల్లాపూర్ ప్రాంతాలు రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతున్నాయి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రియల్ రంగం రాబోయే రోజుల్లో మరింత పుంజుకుంటుందని రియల్టర్లు భావిస్తున్నారు.

3 నుంచి 7 శాతం వృద్ధి రేటు నమోదు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఏడు నెలల కాలంలో రిజిస్ట్రేషన్లు, డాక్యుమెంట్లు, భవనాల అనుమతుల పరంగా అన్నింటా గణనీయమైన వృద్ధి నమోదైంది. 2023 డిసెంబర్ నుంచి జూన్ నెలాఖరు వరకు ఏడు నెలల్లో ప్లాట్లు భవనాల రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.4,670.52 కోట్ల ఆధాయం రాగా, అంతకు ముందు ఏడు నెలల్లో రూ.4,429.23 కోట్ల ఆదాయం సమకూరింది. అంటే రూ.241.29 కోట్ల అదనపు ఆదాయం ఖజానాకు చేరిందన్నమాట. డాక్యుమెంట్ల పరంగా చూసినా గత ఏడు నెలల్లో మొత్తం 2,18,160 రిజిస్ట్రేషన్లు జరగగా, గతేడాది ఇదే వ్యవధిలో 1,93,962 రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయి. రిజిస్ట్రేషన్లలో సైతం 12.5 శాతం పెరుగుదల నమోదైంది.

డిసెంబర్ ఏడు నుంచి జూన్ 30 వరకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో అనుమతిచ్చిన భవనాల దరఖాస్తుల సంఖ్య 18,077 కాగా, గతేడాది మే నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు 17,911 భవనాలకు అనుమతులిచ్చారు. ఈ రకంగా ఏడు నెలల్లో 13.17 శాతం పెరుగుదల నమోదైంది. వేగంగా విస్తరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్‌లో స్థిరాస్తి రంగం వృద్ధికి ఇది సంకేతమని నిపుణులు అంటున్నారు. మధ్యతరగతి ప్రజల్లో పెరుగుతున్న సొంతింటి కలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నగరంలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుండటంతో కొనుగోళ్లు, అమ్మకాల్లో పెరుగుదల నమోదవుతుందని భావిస్తున్నారు.

ఘనంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం

- పాల్గొన్న ప్రముఖులు
- ఇది కుట్ర కోణమే : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-బేగంపేట్

హైదరాబాద్‌లోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం 11.34 నిమిషాలకు ముఖ నక్షత్రయుక్త అభిజిత్ లగ్న సుముహూర్తమున స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భారీగా జనం తరలివచ్చారు. ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, కలెక్టర్ అనుదీప్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి 27 చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. కాగా, మూడ్రోజులపాటు జరుగనున్న కల్యాణోత్సవం సోమవారం ఉదయం నిర్వహించిన గణపతి పూజతో ప్రారంభమైంది. సాయంత్రం శాస్త్రోక్తంగా అమ్మవారికి ఎదుర్కోళ్ల నిర్వహించారు. సందర్శకులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం 8 గంటలకు మహాశాంతి చండీహోమం, సాయంత్రం 6 గంటలకు ఎల్లమ్మ అమ్మవారిని రథంపై పురవీధుల్లో ఊరేగించనున్నారు.

స్వల్ప తోపులాట

బల్కంపేట్ అమ్మవారి కల్యాణోత్సవం వేడుకల్లో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దాంతో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కొద్దిసేపు ఆలయం బయటే ఉండిపోయారు. ఈ క్రమంలో అధికారులపై మంత్రి పొన్నం అసహనం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, మంత్రి పొన్నం ఆలయం బయటే కొంచెం సేపు ఉండటంతో ఆయన అలక బూనినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఆ వార్తలను పొన్నం ఖండించారు. మహిళలు వెళ్లే సమయంలో తోపులాట జరిగిందని.. దాంతో మేయర్ కూడా ఇబ్బందిపడ్డారని చెప్పారు. దాంతో కొద్దిసేపు ఆగి



అధికారులతో మాట్లాడామని తెలిపారు. అయితే తోపులాటలో గర్భవతి అయిన మహిళా రిపోర్టర్ ఇబ్బంది పడిన ఘటనపై క్షమాపణ చెబుతున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని మంత్రి తెలిపారు.

బల్కంపేట ఎల్లమ్మని దర్శించుకున్న సీఎస్

హైదరాబాద్ నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి సీఎస్ ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్,ఆలయ కార్యనిర్వాహణ అధికారి, సిబ్బంది వారికి స్వాగతం పలికారు.

- తాను అలిగి కూర్చున్నానని ట్రోల్‌పై మంత్రి పొన్నం ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బల్కంపేట ఎల్లమ్మ, పోచమ్మ దేవాలయంలో కళ్యాణోత్సవం సందర్భంగా మంగళవారం జరిగిన తోపులాట వెనుక కుట్ర కోణం దాగుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాలయానికి వచ్చిన సందర్భంలో కొందరు రాజకీయ ప్రేరేపిత అల్లరిమూకలు కావాలని తోపులాటకు దిగి శాంతిభద్రతల సమస్యకు కారణమయ్యాయని తెలిపారు. పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ ఘటనపై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అందులో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, దేవాదాయ

తోపులాట వెనుక కుట్ర : మంత్రి సురేఖ

శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, అడిషనల్ సిపి (లా అండ్ ఆర్డర్) విక్రంసింగ్ మాన్, వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, రాష్ట్రస్థాయి బోనాల కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ..ఓ మహిళా జర్నలిస్టుపై డ్యూటీలో ఉన్న ఎస్ఐ దుర్భాషలాడిన విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. విచారణ చేపట్టి ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలనతో అక్కడున్న వారి నుంచి వివరాలను రాబట్టి బుధవారంలోగా నివేదిక సమర్పించాలన్నారు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న పోలీసులకు సంబంధించిన సమాచారాన్ని ఆరా తీశారు. ప్రభుత్వ ప్రతిష్టను మసకబారేలా చేస్తే సహించబోమని హెచ్చరించారు. బోనాల ఉత్సవాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకుగానూ దేవాదాయ శాఖ సిబ్బందికి వాకీటాకీలు అందించాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు.

అన్ని శాఖల అధికారులు ఆషాఢ బోనాల ఉత్సవాలు ముగిసేవరకు నిరంతరం శాఖాపరమైన సమీక్షలు చేపట్టాలని సూచించారు. నేటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రేపటి నుంచి జరగబోయే ఉత్సవాల్లో పిల్లలు, వృద్ధులు, జోగినీలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్లరిమూకల తోపులాట తర్వాత సేదతీరేందుకు తాను ఓ గద్దె పై కూర్చుంటే మంత్రి అలిగి దేవాలయం బయట కూర్చు న్నాడంటూ సోషల్ మీడియాలో దురుద్దేశంతో చేసిన ట్రోల్స్ గురించి పోలీసుల ఉన్నతాధికారుల వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు. సదరు అకౌంట్‌పై సైబర్ క్రైమ్ కింద కేసు నమోదు చేసి శిక్షించాలని సూచించారు. కొందరు దురుద్దేషంతో చేసే పోస్టులతో సోషల్ మీడియా ప్రతిష్ఠ మసకబారుతున్నదని అన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి



నవతెలంగాణ - సంతోష్‌నగర్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాద్ మండలం ఐఎస్‌సదన్ డివిజన్ గవర్నమెంట్ ప్రెస్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రణాళికతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, కృష్ణ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, కాలనీవాసులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-వనస్థలిపురం/ హయత్‌నగర్

హయత్‌నగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీ నుండి రాఘవేంద్ర కాలనీ వరకు చేపట్టిన వరద నీటి కాల్వ నిర్మాణ పనులను కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వరద నీటి కాల్వ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ పరిశీలనలో అధికారులు డీఈ దామోదర్, ఏఈ చంద్ర శేఖర్, అరుణోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు హనుమాన్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణే ధ్యేయం : తరుణ్ జోషి



నవతెలంగాణ-హయత్‌నగర్

మహిళల రక్షణే ధ్యేయంగా రాచకొండ పోలీసులు పనిచేస్తున్నారని, 15 రోజుల్లో 125 మంది పోకిరీలను పట్టుకున్నట్టు రాచకొండ షీ టీమ్స్, రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని వివరించారు. బాలికలను, మహిళలను వెంబడించి, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.. వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని వెల్లడించారు.

రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తున్న 125 (మేజర్స్-42, మైనర్స్-83) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారని తెలిపారు. వారికి ఎల్బీనగర్‌లో కౌన్సిలర్స్‌తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. ఈ నెల 16వ తేది నుండి 30 వరకు 168 ఫిర్యాదులు అందినట్టు రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఫోన్ల ద్వారా వేధించినవి-29, సోషల్ మీడియా యాప్స్ ద్వారా - 41 నేరుగా వేధించినవి- 98 అని తెలిపారు. వాటిలో క్రిమినల్ కేసులు-14, పెట్టి కేసులు- 36, 88 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్టు చెప్పారు.

అవగాహన కార్యక్రమాలు..

గత నెల16 నుండి 30 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 51 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 6930 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాల గురించి వివరించి అవగాహన కల్పించినట్టు చెప్పారు.

మెట్రో-రైల్ డెకాయ్ ఆపరేషన్స్..

రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (08) మందిని పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా ఫైన్ వేయించినట్టు పేర్కొన్నారు. మహిళలు వేధింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని, రాచకొండ వాట్సాఫ్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీంపట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా-8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా -8712662603, వనస్థలిపురం ఏరియా - 8712662604లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్

నవతెలంగాణ-వనస్థలిపురం

మైనార్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ కోరారు. వనస్థలిపురం డివిజన్ ఆటోనగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాల హాస్టల్‌ను ఆయన మంగళవారం సందర్శించి మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులకు నీళ్ళ చారు, రాళ్ళ అన్నం పెడుతున్నారని హాస్టల్ సిబ్బందిపై మండిపడ్డారు. బాత్రూంలలో నీళ్ళు రాక విద్యార్థులు తర్జన భర్జన పడుతున్నారని అన్నారు. హాస్టల్ ముందే డ్రయినేజీ పొంగి పొర్లుతుందని, దీని నుండి వెలువడుతున్న వాసన క్లాస్ రూం లోకి వస్తుందన్నారు. దోమలు విపరీతంగా ఉన్న విద్యార్థుల రక్షణకు జెట్, ఆలౌట్ లాంటివి కూడా ఇవ్వకపోవడం అన్యాయం అని విమర్శించారు. ఈ సమస్యలపై వెంటనే మండల విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి విద్యార్థుల గోడును విన్నవించడం జరిగిందన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, నిఖిల్, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో

శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- టౌన్ ప్లానింగ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సమర్థవంతంగా పని చేయాలి
- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం బుద్ధభవన్‌లో రెవెన్యూ, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఫైనాన్స్ విభాగాల అధికారులతో కమిషనర్ ఆయా విభాగాల అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవీపీల ఎలిమినేషన్ ఏ విధంగా చేయాలన్న దానిపై, నాలాల వరద నీరు నిలువకుండా ఫ్లోటింగ్ మెటీరియల్ వెను వెంటనే తొలగించే విషయాలపై చర్చించి పలు సూచనలు చేశారు. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ సవ్యంగా జరగాలని, జీహెచ్ఎంసీలో గల అన్ని పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. స్వచ్ఛ ఆటోలు నిర్దేశించిన ప్రకారంగా ఇంటింటి నుండి చెత్త సేకరణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, ఉపేందర్ రెడ్డి, వెంకన్న, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, గీత రాధిక, అకౌంట్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి, ట్యాక్స్ వాల్యుయేషన్ అధికారి మహేష్ కులకర్ణి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయండి



- ఆలేటి ఎల్లయ్య

నవతెలంగాణ-వనస్థలిపురం

నేడు నిర్వహించనున్న కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య అన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని గుంటి జంగయ్య కాలనీలో జీహెచ్ఎంసీ కార్మికులతో కలిసి మంగళవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడేందుకు నేడు జరిగే దేశవ్యాప్త కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సీఐటీయూ అఖిల భారత కమిటీ నిర్ణయించిందని తెలిపారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రెండు పూటలు హాజరు తీసుకోవడాన్ని కార్మికులందరూ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీలో పని చేసిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షల ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. జాతీయ, పండుగలకు సెలవులు, సూపర్వైజర్లకు పెట్రోల్ అలయన్స్ రూ.3000 ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికుల్లో 60 ఏండ్లు పైబడిన వారిని తొలగించి వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఇంకా తదితర హక్కుల కోసం సాగర్ రింగ్ రోడ్డులో నేడు ఉదయం 10లకు జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే. యాదమ్మ, ఏ. కృష్ణ, ఏ. లలిత, రాకేష్, పి. లక్ష్మి, కే. లక్ష్మమ్మ జయమ్మ భారతమ్మ, బాలమణి, భవిత, నాగరాజు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అరబ్ దేశాలల్లో

ఉద్యోగాలిపిస్తానంటూ గాలం

- ఏకంగా కాల్‌సెంటర్ల ఏర్పాటు
- నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెడుతున్న సైబర్ నేరస్తుడి అరెస్టు




నవతెలంగాణ-సిటీబ్యూరో

కాల్ సెంటర్ల ద్వారా నిరుద్యోగులను టార్గెట్ చేసుకుని అరబ్ దేశాలల్లో ఉద్యోగాలిపిస్తానంటూ గాలం వేస్తూ అందినకాడికి దండుకుంటున్న అంతరాష్ట్ర సైబర్ నేరస్తున్ని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుని నుంచి 6 ల్యాప్‌టాప్‌లు, 6 మొబైల్ ఫోన్లు, 5 వైర్‌లెస్ ఫోన్లు, 6 డెబిట్‌కార్డ్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం డీసీపీ కవిత తెలిపిన వివరాల మేరకు ఢిల్లీకి చెందిన నిశాంత్ కుమార్ రాయ్ జులాయిగా తిరిగేవాడు. సులువుగా డబ్బులు సంపాదించాలని ఈస్ట్ ఢిల్లీతోపాటు నోయిడాలో 'ఆర్విజ్ వెబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో రెండు కాల్ సెంటర్లను ప్రారంభించాడు. కొన్ని జాబ్ వెబ్‌సైట్ల నుంచి నిరుద్యోగుల డేటాను సేకరిస్తున్నారు. ఆ తర్వాత ఈ రెండు కాల్‌సెంటర్ల నుంచి ఇద్దరు టెలీకాలర్స్ దేశవ్యాప్తంగా నిరుద్యోగులను, అమాయకులను ఎంచుకొని ఫోన్ చేస్తున్నారు. అరబ్ దేశాలల్లో ఉద్యోగాలిపిస్తామని నమ్మిస్తున్నారు. స్పందించిన వారికి ఉద్యోగాలిపిస్తామంటూ వీజా, ప్రాసెసింగ్ ఫీజ్‌లతోపాటు జీఎస్‌టీ కట్టాలంటూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఇదే క్రమంలో కోఠీలో నివాసముంటున్న ఓ నిరుద్యోగికి ఫోన్ చేసిన సైబర్ నేరస్తులు అరబ్‌కంట్రీలో ఉద్యోగం ఇప్పిస్తామని, మంచి జీతం వస్తుందని నమ్మించారు. వీజా, ప్రాసెసింగ్ ఫీజ్‌లతోపాటు జీఎస్‌టీ కట్టాలంటూ 4.71 లక్షలను వివిధ బ్యాంక్ అకౌంట్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఆ తర్వాత ఫోన్లు స్విచ్చాఫ్ కావడంతో అనుమానించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, డీసీపీ కవిత ఆదేశాలతో అన్ని కోణాలల్లో విచారణ నిర్వహించారు. ఈ క్రమంలో ఉత్తర్ ప్రదేశ్‌కు వెళ్లిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఆన్‌లైన్‌లో ఉద్యోగాల ప్రకటనలు చూసి మోసపోవద్దని డీసీపీ కవిత తెలిపారు. ఆన్‌లైన్‌లో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయొద్దని సూచించారు.

ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదు

- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్నప్పుడు నీతి ఏమైంది..?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది రోజుల నుంచే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం అని రెచ్చగొట్టింది మీరే కదా..!
- తెలంగాణ పదం తొలగించినప్పుడే బీఆర్ఎస్ పతనం ప్రారంభమైంది
- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్



నవతెలంగాణ - వనస్థలిపురం

ఫిరాయింపులను ప్రోత్స హించి, రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు నీతులు మాట్లాడడం సిగ్గుచేటని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలపై కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్‌పై చేసిన విమర్శలపై మధు యాష్కీ గౌడ్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధికారం చేతిలో ఉందన్న అహంకారంతో ప్రతిపక్ష పార్టీలను చీల్చి, రాజకీయాల్లో విలువలను దిగజార్చిన ఘన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానిదన్నారు. అలాంటి వారు ఈరోజు ఫిరాయింపులపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కొక్కరిగా ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు ఫిరాయింపులు గుర్తు రాలేదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ పార్టీకి 88 మంది ఎమ్మెల్యేలు, దాని మిత్రపక్షం ఎంఐఎం కు 7మంది ఎమ్మెల్యేలు ఉండగా.. ఎవరి గడ్డి కరవడానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని నిలదీశారు. కాంగ్రెస్ నుంచి 19 మంది ఎమ్మెల్యేలు గెలవగా.. ఒక్కొక్కరిగా 12 మందిని బీఆర్ఎస్‌లో చేర్చుకొని కండువాలు కప్పిన విషయాన్ని ఎవరూ మర్చిపోరు అని గుర్తుచేశారు. 2019లో ఉత్తమ కుమార్ రెడ్డి ఎంపీగా గెలుపొంది.. ఎమ్మెల్యేగా రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 18కి పడిపోగా 2/3 మెజార్టీ వచ్చిందని భావించి అప్పుడు 12 మంది ఎమ్మెల్యేలతో విలీన ప్రక్రియ కోసం లెటర్ ఇచ్చారని గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది రోజుల నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని, కూలిపోతుందని ఒకవైపు బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్.. మరోవైపు బీజేపీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమ తమ మాటలతో బీరాలు పలికి రెచ్చగొట్టిన సంగతి మర్చిపోయారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను త్వరలో ముఖ్యమంత్రిని కూడా చేసుకుందామంటూ జనవరి 25న కరీంనగర్ సభలో కేటీఆర్ వ్యాఖ్యలు.. వారి బెదిరింపు మాటలకు నిదర్శనం అన్నారు. మీ బెదిరింపు మాటలతోటే ఈరోజు కాంగ్రెస్ పార్టీ తలుపులు తెరిచి పార్టీలోకి వచ్చే వారందరినీ ఆహ్వానించాల్సి వస్తుందన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి ఒక్కొక్కరుగా తమ పార్టీలోకి వస్తున్నారని, త్వరలో 2/3 మెజార్టీ మార్క్ దాటడం ఖాయమని పేర్కొన్నారు. దేశం మొత్తంలోనే రాజకీయాల్లో విలువలను నీచంగా దిగదార్చిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని మండిపడ్డారు.

పదేళ్ల తన రాజరిక పాలనలో డబ్బు సంస్కృతిని విపరీతంగా పెంచి పోషించారన్నారు. దోచుకున్న అవినీతి సొమ్ముతో మళ్లీ అధికారంలోకి వస్తామన్న అహంకారంతో ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలిచ్చిన తీర్పుతో బొక్క బోర్ల పడ్డాడని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ పార్టీ అని చెప్పి, తెలంగాణకు కాపలా కుక్కలమని చెప్పి, పదేళ్లపాటు ప్రజలను మభ్యపెట్టి దోచుకున్నారని మండిపడ్డారు. ఏనాడైతే వారి పార్టీ నుంచి తెలంగాణ పదం తీసేశారో ఆనాటి నుంచే బీఆర్ఎస్ పతనం మొదలైంది అని అన్నారు. ఇక ఆ పార్టీ తెలంగాణలో భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు.

ఎల్బీనగర్‌లో పర్యటించిన జోనల్ కమిషనర్



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్ చౌరస్తాలో జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ జంక్షన్‌లో ట్రాఫిక్ వ్యవస్థతో మెరుగుదల కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్బీనగర్‌లోని సిఎం రోడ్ వైపు ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు రెండు గేట్లను, పిల్లల భద్రత కోసం సిమెంట్ కాంక్రీట్ రోడ్డును వెంటనే నిర్మించాలని అధికారులను ఆదేశించారు. మెట్రో సమీపంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం, వాల్ టు వాల్ సక్రమమైన రోడ్డును నిర్మించడం, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలన్నారు. ఎల్బీనగర్ జంక్షన్ చుట్టూ ప్రయాణికుల సౌకర్యం కోసం నాలుగు వైపులలో మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. ఎల్బీనగర్ ఎక్స్ రోడ్స్ వద్ద ఉన్న టింబర్ డిపో ఎదురుగా ఉన్న వినియోగం లేని గ్రిల్డ్ కాంప్లెక్స్‌ను తొలగించి జంక్షన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు చూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ

కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-వనస్థలిపురం

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఐఏఎస్‌ను మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఎన్‌రెడి డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు.

ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో ఉప్పల



నవతెలంగాణ-నాగోల్

బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒడి బియ్యం పోశారు.

రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్

కార్పొరేషన్ చైర్మెన్‌గా రాంరెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- ఎల్బీనగర్

రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా మల్‌రెడ్డి రాంరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని ఆర్ అండ్ బి భవనంలో మల్ రెడ్డి రాంరెడ్డి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తర్వాత ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్స్ మధుసూదన్ రెడ్డి, మోహన్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి తదితరుల సమక్షంలో రాంరెడ్డి నియామక పత్రంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం పరితపించి, ప్రతి పేదోడి గుండెల్లో బతికున్న అమరుడు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్పొరేషన్ చైర్మెన్‌లను ప్రకటించడం సగర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించడం మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ పదవి ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు, తెలంగాణ ప్రదాత సోనియగాంధీ, ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి దీపా దాస్ మున్షీలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీ, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్యలు రాంరెడ్డిని సత్కరించారు.



చంపాపేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్‌నగర్

చంపాపేట్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ యాదగిరి నగర్ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చంపాపేట్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్టు తెలిపారు. సీసీ రోడ్డు, డివిజన్ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని, సమస్యలను అధిగమించి దశల వారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, దుర్గా భవాని నగర్ కాలనీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాలనీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్, యాదగిరి నగర్ కాలనీ వాసులు టీ.కృష్ణ, ఎం. ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయుడు, సుమిత్ సింగ్, అరుణ్, వినోద్, కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోనాల పండుగను

ఒకే రోజు జరుపుకోవాలి

డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బోనాల పండుగ ఉత్సవాలను ఒకే రోజు జరుపుకోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ప్రజలు సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా జరుపుకునే బోనాల పండుగ ఉత్సవాలను అన్ని కులాల వారు ఒకే రోజు జరుపుకోవడం వలన ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రతి సంవత్సరం జరుపుకునే అన్ని పండుగలు దసరా, దీపావళి, వినాయక చవితి ఉగాది పండుగల మాదిరిగానే బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, అగ్రవర్ణ పేదలు బోనాల పండుగను గ్రామానికి ఒక రోజు జరుపుకోవడం వలన ఎక్కువ మొత్తంలో బంధువులు, స్నేహితులు రావడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. అలా కాకుండా బోనాలను ప్రతి గ్రామంలో ఒక రోజు కాకుండా రాష్ట్రం మొత్తంలో ఒకే రోజు జరుపుకోవడం వలన ధనవంతులకు ఎలాంటి ఇబ్బందీ ఉండదు, కానీ పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పండుగల మాదిరిగా బోనాల పండుగను ఒకే రోజు జరుపుకోవడం వలన డబ్బు ఆదా అవుతుందన్నారు. అన్ని పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.

భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త



నవతెలంగాణ-మల్కాజిగిరి

కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని పీవీఎన్ కాలనీలో చోటు చేసుకున్నది. మల్కాజిగిరి ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆకుల రాజేందర్ వృత్తి రీత్యా కారు డ్రైవర్. కాగా ఆయన తన భార్య ఆకుల కృష్ణకుమారితో కలిసి పీవీఎన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆకుల కృష్ణకుమారి (38) కాచిగూడలోని ఓ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్నది. ఈమెకు మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో భర్త ఆమెను విపరీతంగా కొట్టడంతో చనిపోయింది. మృతురాలి అక్క జ్యోత్స్న ఫిర్యాదు మేరకు ఆకుల రాజేందర్‌పై మర్డర్ కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. మృతురాలి శవాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు.



పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావులు కలిసి మొక్కలు నాటారు. వారి వెంట కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

-నవతెలంగాణ, బోడుప్పల్

నిషేధమున్నా ఆగని నిర్మాణాలు!

- ప్రేక్షక పాత్ర వహిస్తున్న వక్ఫ్ బోర్డు యంత్రాంగం
- దళారులకు ఆదాయ వనరుగా వక్ఫ్ స్థలాలు



నవతెలంగాణ-బోడుప్పల్

వక్ఫ్ బోర్డు అధికారికంగా ప్రకటించిన నిషేధిత సర్వే నంబర్లలో యథేచ్ఛగా నిర్మాణాలు సాగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్, వక్ఫ్ బోర్డు యంత్రాంగాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయి. దీంతో వక్ఫ్ బోర్డు ప్రకటించిన నిషేధిత సర్వే నంబర్లలోని ప్లాట్లలో దళారులు అక్రమంగా నిర్మాణాలు చేయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కొన్నేండ్లుగా వక్ఫ్ బోర్డు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలోని సర్వే నంబర్లలో కొత్తగా ఇండ్ల నిర్మాణాల అనుమతులు, రిజిస్ట్రేషన్లు పూర్తిగా ఆపివేసింది. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ఇండ్లపై కూడా అదనపు అంతస్తులు నిర్మించుకోవడంపై కూడా నిషేధాజ్ఞలు విధించింది. దీంతో వక్ఫ్ బోర్డు ప్రకటించినవిధంగా సర్వే నంబర్లు 45, 46, 47, 48, 49, 50, 60, 61, 62, 66, 67, 69, 91, 92, 93, 94, 102, 103, 104, 105, 106, 111, 116, 117, 118, 119, 120, 121, 122, 123, 124, 125, 126, 128, 129, 130, 150లలో ప్రభుత్వం కొత్తగా ఇండ్ల నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్లు పూర్తిగా ఆపేసింది. దీన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది బ్రోకర్లు దళారుల అవతారమెత్తి.. ఒక్క అయిదు లక్షలు మాకు ఇవ్వండి.. మెటీరియల్, లేబర్ ఖర్చులు మీరు పెట్టుకొండి అంతా మేము చూసుకుంటాం.. మీ దగ్గరకు ఎవరూ రాకుండా చేస్తామంటూ కొత్త వ్యాపారాన్ని ప్రారంభించారు. మరికొంత మంది ఈ సర్వే నంబర్లలో పాట్లు ఎన్నేండ్లయినా రిజిస్ట్రేషన్లు కావు. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు రావంటూ ప్లాట్ల యజమానులను ఆందోళనకు గురి చేసి అతి తక్కువ ధరకు అగ్రిమెంట్లు చెయించుకుంటున్నారు. దీంతో డబ్బులు అత్యవసర పరిస్థితులున్న యజమానులు తమ ప్లాట్లను తక్కువ ధరకు అగ్రిమెంట్లు చేసి నిలువునా మోసపోతున్నారు. మరికొంతమంది దళారుల చేతికి అడిగనంత ఇచ్చి తమ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే నిబంధనల ప్రకారం వక్ఫ్ బోర్డు ప్రకటించిన సర్వేనంబర్లలోని స్థలాల్లో ఇండ్ల నిర్మాణాలకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అనుమతుల జారీని కొన్నేండ్ల క్రితమే నిలిపివేసింది. అయితే ప్రభుత్వ నిబంధనలను కాదని దళారులు రంగ ప్రవేశం చేసి నిషేధాజ్ఞలను అడ్డం పెట్టుకుని స్థల యజమానుల వద్ద లక్షల్లో దండుకుని నిషేధిత సర్వే నంబర్లలో పెద్దఎత్తున ఇండ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్, వక్ఫ్ బోర్డు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సర్వే నంబర్లలో దళారుల అండతో అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నా ఈ అక్రమ నిర్మాణాల దందా వెనుక కొంతమంది ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. వక్ఫ్ బోర్డు స్థలాలలో చేపడుతున్న నిర్మాణాలు అక్రమమని తెలిసినా భారీ మొత్తంలో ముడుపులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు వాటిని నిలువరించలేకపోతున్నారు. నిషేధిత సర్వే నంబర్లలో నిర్మాణాలు చేపట్టడానికి భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారనే ప్రచారం సాగుతోంది. ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలోని ఆర్ఎస్ఎస్ కాలనీ, శ్రీసాయినగర్ కాలనీ, మణికంఠ నగర్. రాజలింగం కాలనీ- ఫేజ్-2, బాలచిత్తారి నగర్, ఎస్ఐఎస్ కాలనీ, అసఫూపురి కాలనీ, భీంరెడ్డినగర్, మహాలక్ష్మినగర్, బొల్లిగూడెం తదితర ప్రాంతాలలో దళారుల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. వందల సంఖ్యలో చేపడుతున్న అనుమతి లేని నిర్మాణాల వల్ల కార్పొరేషన్‌కు బెటర్మెంట్ ఫీజుల రూపంలో రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. నిర్మాణాలను నిషేధించిన ప్రాంతాలలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమనిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారనే విమర్శలు ఉన్నాయి. దీన్ని సాకుగా తీసుకున్న మున్సిపల్ అధికారులు, దళారులు నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మరికొన్ని కాలనీలలో అనుమతులు లేకుండా చేపడుతున్న వారితో కాలనీ సంఘాల ప్రతినిధులు లాలూచి పడి అందినంత దండుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. కాలనీ సంక్షేమ సంఘం ముసుగులో భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, వక్ఫ్ బోర్డు శాఖల అధికారులు కండ్లు తెరిచి అక్రమ నిర్మాణాలను ఆపి దళారుల అక్రమ దందాకు అడ్డుకట్టవేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని మల్లాపూర్ డివిజన్‌కు చెందిన 23 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం అందజేశారు. ఆయన వెంట కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, అధికారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాచారంలో డివిజన్‌లో..



నాచారం డివిజన్‌కు చెందిన 20 మంది కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్‌శేఖర్‌తో కలిసి మంగళవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో రూ.లక్షా 116తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, డిప్యూటీ తహశీల్దార్ సునీల్, బీఆర్ఎస్ నాయలకులు ఉన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావుగనర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దేవిరాజుతో కలిసి ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థులకు ఫీజు మొత్తం తానే కడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ పటేల్, బేతాళ బాలరాజు, కుమార స్వామి, రాజు, ఉపాధ్యాయులు సునీత, లక్ష్మీ ప్రసన్న, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- బీసీ గురుకుల హాస్టల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ డాక్టర్లను ఆదేశించారు. మంగళవారం జవహర్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో తిరిగి ఇన్ పేషెంట్ రూమ్‌ను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. షుగర్, బీపీ ఇతర వ్యాధులతో ఎంత మంది ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, టాబ్లెట్స్ స్టాక్ ఎంత మేరకు అందుబాటులో ఉన్నాయని ఆరా తీశారు.





మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పీహెచ్ సీలో నార్మల్ డెలివరీ పెంచాలని, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపడుతున్న నిర్మాణం పనులను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులతో టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. డిజిటల్ బోర్డు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సర్వేనెంబర్ 706లోని ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో బీసీ గురుకుల హాస్టల్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేశారు.

58,59 జీవోను అమలు చేయాలి

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్

జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని 58, 59 జీవో ప్రకారం అర్హులైన వారికి క్రమబద్ధీకరణ చేయాలని కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జిల్లా కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, జవహర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ సుష్మ, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, డీడబ్ల్యూవో కృష్ణారెడ్డి, ఎమ్మార్వో సుచరిత, మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఆర్ఐ శ్రీలక్ష్మి, సంబంధిత అధికారులు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి సీతక్క పుట్టిన రోజు వేడుకలు



- పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పుట్టినరోజు సందర్భంగా ములుగు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి వెళ్లి మంత్రి సీతక్కకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు

వన మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ- మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 75వ వన మహోత్సవం సందర్భంగా చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు జీవనాధారమన్నారు. వాటిని నాటి పర్యావరణ కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్, కౌన్సిలర్లు చింత పెంటయ్య, అమరం జైపాల్ రెడ్డి, అమరం హేమంత్ రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు బట్టికాడి దేవేందర్ ముదిరాజ్, ఆర్వో శ్రీనివాస్ గౌడ్, హరితహారం ఇన్‌చార్జి నరసింహారెడ్డి, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరికల దినాన్ని జయప్రదం చేయండి




- సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి నర్సింగరావు

నవతెలంగాణ-మల్కాజిగిరి

జులై 10న నిర్వహించే కోరికల దినాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు అన్నారు. మంగళవారం ఆశా వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం సీఐటీయూ మల్కాజిగిరి ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు హేమలతతో కలిసి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను, కార్మిక చట్టాలను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఉద్యోగ, కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీల అమలు చేయడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత వంటి అంశాలపై సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అమలు చేయాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను, వారికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ టి. హేమలత, కే. స్వాతి, జి. కవిత, డి. రాజ్యలక్ష్మి పి. పుష్ప, ఎం. సోనీ, శైలజ, మంగ, లలిత, భవాని, అర్చన, జి. శిరీష, పద్మ టి. తులసి, ఎం. సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

డిస్ట్రిక్ట్ 320సి మాజీ గవర్నర్ లయన్ నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాప్రా, ఎల్లారెడ్డి గూడ మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపును క్లబ్ మాజీ అధ్యక్షులు కంతేటి విజయ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదపిల్లలు చదివే ప్రభుత్వ స్కూల్స్‌లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతంగా చేపడతామన్నారు. కమలా నగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్ అనీల్ బృందం 67 మంది పిల్లలకు, వారితల్లిదండ్రులు 64మందికి కంటి పరీక్షలు చేశారు. దమ్మాయిగూడ పద్మ సాయి డెంటల్ క్లినిక్ డాక్టర్ మురారి బృందరీ దంత పరీక్షలు నిర్వహించారు. ఈసీఐఎల్ ఎస్కే డయాగ్నస్టిక్స్ ద్వారా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు ఎం. శ్రీదేవి, కార్యదర్శి చనమోలు వరప్రసాద్, సభ్యులు ఆర్పీసేథ్, సునీల్, డాక్టర్ దినేష్, పీజే రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్, స్టాఫ్ పాల్గొన్నారు.

ప్రజా పాలన అంటే ఇండ్లను కూల్చడమేనా

- రాజకీయంగా ఎదుర్కొలేకనే కక్ష సాధింపు
- కాంగ్రెస్ తీరుపై మండిపడిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-బోడుప్పల్

గడీల పాలను గ్రామాల్లోకి తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చడమే మీ ప్రజా పాలనకు నిదర్శనమా అని బీఆర్ఎస్ పీర్జాదిగూడ అధ్యక్షులు బండారు రవీందర్ ప్రశ్నించారు. మంగళవారం పీర్జాదిగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి మాట్లాడుతూ.. పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నీచమైన రాజకీయలకు పాల్పడుతుందన్నారు. సోమవారం సీలింగ్ భూముల పేరిట చేసిన అరాచకం అంతా ఇంతా కాదని, కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కూల్చివేతలకు పాల్పడ్డారని వాపోయారు. రెవెన్యూ అధికారులు నుంచి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నుంచి అన్ని రకాల నిర్మాణపు అనుమతులు పొందిన కూడా కుంటి సాకులు చెప్తూ బీఆర్ఎస్ కార్పొరేటర్లు పార్టీ మారడం లేదని బుల్డోజర్ పాలన సాగిస్తున్నారని వాపోయారు. మీరు చేస్తున్న చర్యలను ప్రజలందరూ గమనిస్తున్నారని, త్వరలోనే మీకు తగిన విధంగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఇకనైనా కూల్చివేతల డ్రామాలు పక్కకు పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డీ.హరిశంకర్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, ఎనుగు మనోరంజన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందోళనల మధ్య కౌన్సిల్ సమావేశం వాయిదా

- హాజరైన ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి
- సమయ పాలన పాటించలేదంటూ కమిషనర్‌పై మండిపడిన డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సాధారణ సమావేశం పలు అందోళనల మధ్య వాయిదా పడింది. కమిషనర్ త్రిలేశ్వర్ రావు ఉదయం 10 :30 గంటలకు కౌన్సిల్ సమావేశం జరుగుతుందని కార్పొరేటర్లకు అజెండా కాపీని అందజేశారు. అనుకున్న సమాయానికే 14 మంది కాంగ్రెస్ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ కుర్ర శికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సమావేశ మందిరానికి హాజరయ్యారు. అయితే సమావేశం 12 గంటలైనా ప్రారంభించకపోవడంతో ఆగ్రహం చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్లు కమిషనర్ త్రిలేశ్వర్‌రావుకు వ్యతిరేకంగా ఆయన ఛాంబర్ ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ ఉదయం పదిన్నర గంటలకు కౌన్సిల్ సమావేశం అని చెప్పిన కమిషనర్ కోరం ఉన్నా సమావేశాన్ని ఎందుకు మొదలు పెట్టలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేయర్ మెప్పుకోసమే సమావేశాన్ని కావాలనే అలస్యం చేశారని వాపోయారు. అనంతరం 12:30 గంటలకు మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారభమైంది. ఈ సమావేశానికి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డిలు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన 13వ డివిజన్ కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ నాడు సాయిప్రియా నగర్‌లోని సర్వే నెంబర్ 10,11 లో పేదల ఇండ్లను కూలుస్తుంటే నోరు మెదపని మేయర్ నిన్న రెవెన్యూ అధికారులు సర్వే చేసిన సీలింగ్ ల్యాండ్‌లో చేపట్టిన నిర్మాణాలను అధికారులు తొలగిస్తుంటే ఎందుకు గగ్గోలు పెట్టారో సమాధానం చెప్పాలన్నారు. దీంతో కొద్ది సేపు సమావేశంలో గందరగోళం నెలకొంది. దీంతో సమావేశాన్ని మేయర్ గంట సేపు వాయిదా వేశాడు. అనంతరం అజెండాలోని తీర్మాణాలపై చర్చ జరిపేందుకు చొరవ తీసుకున్న మాల్లారెడ్డి అందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్లతో మాట్లాడి వారి షరతులు సమావేశం జరిగేలా లేకపోవాడంతో వెనుతిరిగారు. అంతకు ముందే ఎంపీ ఈటల రాజేందర్ కూడా సమావేశం నుంచి వెళ్లిపోయాడు. ఇక చేసేదేం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు.



వర్కర్స్ డిమాండ్ డేను జయప్రదం చేద్దాం



- ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా సభ్యురాలు కె.సునీతా

నవతెలంగాణ-కీసర

నేడు జరిగే వర్కర్స్ డిమాండ్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా సభ్యురాలు కె.సునీతా అన్నారు. మంగళవారం కీసర పీహెచ్‌సీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి సరితకు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు రూ.26వేల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని, కార్మికులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్లు రికవరీ..బాధితులకు అప్పగింత



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న వారి ఫోన్లను సీఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి వాటిని రికవరీ చేసి బాధితులకు అప్పజెప్పారు. మొత్తం మంగళవారం 13 సెల్ ఫోన్లను మల్కాజిగిరి సీఐ సత్యనారాయణ, డీఐ శ్రీశైలం, ఎస్సైలు, క్రైమ్ టీం కుమార్, ప్రవీణ్ బాధితులకు అందజేశారు.

పేదలకు ఉచిత వైద్య శిబిరాలు వరం

● గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దబాల్ అంజన్ గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరమని తప్పక సద్వినియోగం చేసుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్దబాల్ అంజన్ గౌడ్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధి,ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడల, పేదల నివాసిత ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. సుమారు 200 మంది వివిధ విభాగాల వైద్యనిపుణుల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి మందులను పంపిణీ చేశారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు,స్థానిక బస్తి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ శంబీపూర్ గ్రామం కె .వి ఆర్ ,స్ప్రింగ్ వుడ్స్ , ప్రణీత్ నతురల్ బౌంటీ రెడ్డి కాలనీలో తీవ్రమైన 3 -ఫేస్ కరెంటు ఇబ్బంది ఉండటం వల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కాలనీవాసులు కలిసి సమస్య పై వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి స్పందించి వీలైనంత త్వరగా అధికారులతో మాట్లాడి శంబీపూర్‌లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలి



● ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలోగల వినాయక పార్క్‌లో నిర్వహించిన, వన మహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావు తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో వనమహోత్సవం హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని, కాలనీలు పచ్చని మణిహారంగా మారనున్నాయని తెలిపారు. కాలనీలో ప్రధాన రహదారికిరువైపులా, అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగిందని, కాలనీలో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయ్యి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తీసుకోవడం అభినందనియం అన్నారు. మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, రాష్ట్రాన్ని పచ్చని మణి హారంగా మార్చారని తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గురించి ప్రతి ఒక్కరికి తెలుసునని.. కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు యుబీడీ మేనేజర్ రఘువీర్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, రాంచందర్, ఆంజనేయులు, చంద్రమోహన్ సాగర్, సత్యనారాయణ, రవి,జగదీష్, ఆనంద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

'పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం'

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సీఎం ఎ.రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం లో మీడియా అకాడమీ ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్ యూజే అధ్యక్షులు శిగ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకిత భావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్ యూజేతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్, హెల్త్ కార్డ్స్, ఇండ్ల స్థలాల సమస్యలకు త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఐజేయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, ఐజేయూ కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.హరి, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రి కల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, వీడియో జర్నలి స్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు

దాదాపు 35 ఏండ్లుగా అటు మీడియా రంగంలో ఇటు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సీనియర్ పాత్రికేయులు, ముద్ర దిన పత్రిక సంపాదకులు, ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డిని ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి, సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు.అలాగే ఇటీవల తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్ రెడ్డి, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కె.విరాహత్ అలీలతో పాటు, టీయుడబ్ల్యూజే కార్యదర్శి వి.యాదగిరి, కోశాధికారి వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బొమ్మగాని కిరణ్ కుమార్, టీయుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఎ.రాజేష్, అనిల్, గౌస్ మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటిన రాజారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తన పుట్టినరోజును పురస్కరించుకుని గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీడీఎక్స్ సంస్థ ప్రతినిధి రవికుమార్, గాంధీ హాస్పిటల్ చీఫ్ సెక్యూరిటీ శివాజీ, హాస్పిటల్ గార్డెనింగ్ ఆఫీసర్ యోహన్ తదితరులు పాల్గొన్నారు.



గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తమ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం బేగంపేట్ -నేచర్ క్యూర్ రైల్వే స్టేషన్ పట్టాల మధ్య ఓ గుర్తు తెలియని రైలు ఢీ కొని రైల్ పట్టాలపై మృతి చెందినట్లు తెలిపారు. అతని ఒంటిపై లైట్ బ్లూ కలర్ లైన్స్ ఫుల్ సెట్, ఒంటిపై పచ్చబొట్టు కలదు. ఆ శవాన్ని ఉస్మానియా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ఎవరైనా ఆ మృతుడి సంబంధికులు ఉంటే వెంటనే 040-23202238, 8712658580, 871256844 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగించుకోవాలి

● బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వ వైద్య శాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. మంగళ వారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్లో ప్రభుత్వ ఆరోగ్య మేళ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వైద్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందుకు కతజ్ఞతలు తెలిపారు. దోమలు, ఈగలు క్రిమికీటకాలు అధికంగా ఉండే ఈ సీజన్‌లో అంటురోగాలు, విషజ్వరాలు సోకకుండా ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ సాధారణ వైద్య నిపుణురాలు డాక్టర్.లలిత తెలిపారు. సుమారు 350 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 35 ఏండ్లు పైబడిన వారికి బీపీ, షుగర్ వంటి ఉచిత పరీక్షలు చేశారు.పరీక్షలు చేసుకున్న వారికి మందులను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు నాగభూషణం, ఆంజనేయులు, నాంచారమ్మ, సంక్షేమ సంఘం కోటేశ్వరరావు, నారాయణ గౌడ్, స్థానిక నాయకులు జె.శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, నర్స్ గుణవతి,ఆశా వర్కర్లు విజయలక్ష్మి, సరిత, రాణి, అనూష, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.24 వేలు కనీస వేతనం ఇవ్వాలి



● సీనియర్ నాయకురాళ్లు సబియా, అనిత

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పీహెచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యూపీఎస్సీ కూకట్ పల్లి సెంటర్‌లో వైద్యాధికారిణి రమ్యకు మంగళవారం ఆశా వర్కర్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు సీఐటీయు అనుబంధ సంఘం సీనియర్ నాయకురాలు సబియా, డి.అనిత లు మాట్లాడుతూ ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, తమకు పారితోషకం వద్దని, కనీస వేతనాలు కావాలన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం జరిగే కార్మికుల డిమాండ్ డే ను జయప్రదం చేయాలని ఆశా కార్మికులను కోరారు. హేమీమ, రమ, మంజుల, అఖిల, ఆశ, పద్మ, స్వర్ణ, సోమలత, తదితరులు పాల్గొన్నారు.

నేటి వర్కర్స్ డిమాండ్ డే జయప్రదం చేద్దాం

● తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు జరిగే వర్కర్స్ డిమాండ్ డే ను జయప్రదం చేద్దామని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీ యూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో ఆశాలు మచ్చ బొల్లారం యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు లెటర్ అందజేశారు. ఆశా వర్కర్లకు రూ.26వేల జీతం ఇవ్వాలనీ, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ, కార్మికులుగా గుర్తించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులపై అధికారులతో మేయర్ సమీక్ష



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, ఎస్.ఈ సత్యనారాయణ హెచ్ఎండిఏ అధికారులతో అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులు, అనుసంధ కల్వర్టు, రోడ్డు విస్తరణ పనులు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా హెచ్ఎండీఏ అధికారులతో కలిసి బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పర్యవేక్షించి, అంగారా హోటల్ వద్ద నూతన కల్వర్టు ఏర్పాటు,ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ లింక్ నిర్మాణాలు వంటి పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,కాసాని సుధాకర్ ముదిరాజ్ ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప నుంచి యూపీహెచ్‌సీని మార్చవద్దు

● మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం రాజీవ్ గహకల్పలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ని వేరే ప్రాంతానికి మార్చకుండ చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానిక కార్పొరేటర్‌ను వారి కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డికి, యూపీహెచ్‌సీ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సురేష్ రెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. యూపీహెచ్‌సీని మార్చవద్దని, పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలి కానీ, ఉన్నదాన్ని దూరం చేయొద్దని విన్నవించగా... సానుకూలంగా స్పందించారని , అందరితో మాట్లాడిన తర్వాతనే తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆశయాలకు అనుగుణంగా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని యూపీహెచ్‌సీ సిబ్బందిని కోరారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యూపీహెచ్‌సీలో ఎప్పటికప్పుడు అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. సెంటర్‌ను మార్చకుండా తన వంతు కషి చేస్తానని.. ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



● కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి.విజేందర్ రెడ్డిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని కుత్బుల్లాపూర్, మూసాపేట్ మండలాల పరిధిలోని మూసాపేట్, గాజుల రామారం గ్రామాల సరిహద్దుల్లో ఉన్న సర్వే నంబర్ 348/1 గల పరికి చెరువును, హిందూ, ముస్లిం స్మశాన వాటికలు దురాక్రమణలకు గురికాకుండా కాపాడాలని, ఇట్టి భూకబ్జా లపై సమగ్ర దర్యాప్తు చేసి, భూకబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని కోరారు. దానికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిల్ వైస్ ఛైర్మెన్ లక్ష్మా రెడ్డి , కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి క్రిష్టా గౌడ్ , రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్త మానవాళికి ప్రకృతే జీవనాధారం

● శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం.శివరామకష్ణ

● పురవీధుల్లో విద్యార్థుల అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమస్త మానవాళికి ప్రకతే జీవనాధారమని శ్రీ చైతన్య పాఠశాల చింతల్(బ్రాంచ్) ఏజీఎం. శివరామకష్ణ అన్నారు. మంగళవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా 'గ్రీన్ ఇండియా మిషన్' కార్యక్రమాన్ని ఆయనతోపాటు రీజనల్ ఇన్చార్జి పద్మజ, పాఠశాల ప్రిన్సిపల్ బోయపాటి భార్గవి తో కలిసి ప్రారంభించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు గాను(గ్రీన్ ఇండియా మిషన్)పై అవగాహన కల్పిస్తూ చింతల్ డివిజన్ పరిధి ఐడిపిఎల్ శ్రీ చైతన్య పాఠశాల పురవీధులలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో యాజమాన్యం, అధ్యాపక బందంతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు, సామాజిక విలువలు, భవిష్యత్తులో జీవనశైలి వంటి అంశాల గూర్చి తెలుపుతూ విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు పరిసరాల పట్ల సామాజిక స్పహ,వ్యక్తిగత పరిశుభ్రత,సమాజ శ్రేయస్సు, కోసం సాటి మనిషి చేపట్టాల్సిన కనీస బాధ్యతల గురించి క్షుణ్ణంగా వివరించారు. భావితరాలకు దిక్సూచిగా నిలిచే విధంగా తమ విద్యార్థులను తయారు చేస్తున్నామని తెలిపారు. రీజినల్ ఇన్‌చార్జి పద్మజ, పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి బోయపాటిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా అన్ని రకాలుగా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నామని గ్రీన్ ఇండియా మిషన్ లక్ష్యాన్ని విద్యార్థుల్లో పొందుపరచడానికి విశ్లేషనా త్మకతతో కూడిన క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు మురళీకష్ణ,వెంకట శివ, అకాడమిక్ డీన్ ప్రసాద్,అసిస్టెంట్ డీన్ సురేష్,' సి' బ్యాచ్ ఇన్‌చార్జీ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

'గుర్తు తెలియని వ్యక్తి మృతి'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఫుట్ పాత్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. నారాయణగూడ అడ్మిన్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 40 ఏండ్ల వయస్సు కలిగిన మగ వ్యక్తి మృతదేహం కింగ్ కోఠి వద్ద ఫుట్ పాత్ పై పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో వీధిలో భాగంగా పెట్రోలింగ్ చేస్తున్న నారాయణగూడ పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఫుట్ పాత్‌పై పడి ఉన్న వ్యక్తిని పరిశీలించి చూడగా అనారోగ్యానికి గురై చనిపోయినట్లు నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి క్రీం కలర్ లో ఉన్న గ్రీన్, రెడ్ ఫ్లవర్స్ తో కూడిన షర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి, కుడి చేతిపై 'మారుట్' అని టాటూ వేసుకుని ఉన్నాడు.స్థానికుల ఫిర్యాదు మేరకు 239/2024, యు/ఎస్ 194 బీఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు నారాయణగూడ పీఎస్ కు సమాచారం అందించగలరని ఆయన కోరారు.

ప్రకృతిని కాపాడడం మనందరి బాధ్యత

● కార్పొరేటర్ రావుల శేషగిరి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మానవాళి మనుగడ సాధించాలంటే ప్రకతిని కాపాడడం కోసం మనం దరం బాధ్యత వహించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్,గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. మంగళవారం గాజుల రామారం, లాల్ సాబ్ గుడా రోడ్డు సమీపంలోని ఆక్సిజన్ పార్కు ఆవరణలో వాకర్స్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని అంతమొందించాలని, అందుకు ప్రతి ఒక్కరూ ఇంటికి ఒక మొక్క నాటాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పి.కష్ణ, మురళీకష్ణ, సత్యనారాయణ,తారాసింగ్, సిద్ధిరాములు, లక్ష్మణ్, నవీన్, శ్రీను,రాజు,వాకర్స్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరుతూ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కష్ణారావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం వినతి పత్రాలు అందజేశారు. అందులో పాండు రంగ నగర్‌లో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, జిమ్‌లను ఏర్పాటు చేయాలని, అలాగే పాండురంగ నగర్ శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్కన గల ఖాళీ స్థలంలో మల్టీ లెవెల్ ఫంక్షన్ హాలు నిర్మించాలని, మూసాపేట్ నుంచి ఆంజనేయ నగర్ వరకు అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని, సుమారు 100 మీటర్ల వరకు కబీర్ నగర్ నాలా మీద స్లాబ్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులున్నారు.

మంత్రికి కర్క నాగరాజు శుభాకాంక్షలు



నవతెలంగాణ-కూకట్ పల్లి

మంత్రి సీతక్కకు టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి, పూల బొకే అందించారు. మంత్రికి శుభాకాం క్షలు తెలిపిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ కార్యదర్శులు సదామహేష్, జక్కుల అశోక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జెరి పేటి జైపాల్ కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఎంబీసీ అభివద్ధి సంస్థ చైర్మెన్‌గా నియమితులైన, జెరిపేటి జైపాల్‌ను మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.యువనేత దొడ్ల రామకష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - కూకట్‌పల్లి





నవతెలంగాణ - కూకట్‌పల్లి

ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావుకు జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ నెల 7న హబ్సిగూడలోని, కిన్నరా గ్రాండ్‌లో, జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో, నెల్లుట్ల సేవలను కొనియాడారు. విశ్వ జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు, పాలపర్తి శ్రీకాంత శర్మ, ఎల్ ఎస్ సిద్ధాంతి, పెండ్యాల సూర్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ ముద్దం



నవతెలంగాణ-కంటోన్మెంట్

నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఓల్డ్ బోయిన పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చెహన్‌ను కలిశారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనుల సమస్యను పరిష్కరిరాలని కోరారు. కావలసిన నిధులను కూడా విడుదల చేయాలన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకకు మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, మంగళద్రవ్యాలు సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.
నవతెలంగాణ-ఓయూ



ఎల్లమ్మ కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే శ్రీ గణేష్ మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలుతో కంటోన్మెంట్ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గం అభివృద్ధిపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



14 నుంచి సమగ్ర కుల గణన సాధన యాత్ర

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో బీసీల కుల గణన చేపట్టాలని కోరుతూ ఈనెల 14 నుంచి 17 రోజులపాటు సమగ్ర కుల గణన సాధన యాత్ర పేరుతో యాత్రలను నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కులగణన చేపట్టి జనాభా కనుగుణంగా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రేవంత్ రెడ్డి నేతతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతుందన్న నమ్మకం ఇప్పటికీ తమకు ఉందని, కాగా రిజర్వేషన్ వ్యతిరేకుల కుట్రలను అడ్డుకునేందుకు తాము యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 14న కామారెడ్డి నుంచి యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఉమ్మడి పది జిల్లాలలో యాత్ర కొనసాగుతుందని.. బీసీ కులగణన ఆవశ్యకతను యావత్ సమాజానికి తెలియజేసే లక్ష్యంతో ఈ యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గొప్ప లక్ష్యంతో నిర్వహించ తలపెట్టిన యాత్రను విజయవంతం చేయాలని బీసీలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు బలగోని బలరాజ్ గౌడ్,కుందారపు గణేష్ చారి,విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వీపీఈఐకు 'టాప్ 10 బెస్ట్ ఎన్‌జీఓస్' పురస్కారం



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌కు చెందిన ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌వీపీఈఐ)కు ఇటీవల గుర్గావ్‌లో జరిగిన గ్లోబల్ సీఎస్ఆర్ అండ్ ఈఎస్‌జీ అవార్డ్స్-2024 వేడుకలో 'టాప్ 10 బెస్ట్ ఎన్జీఓస్ ఆఫ్ ది ఇయర్ -2024' అవార్డు లభించింది.గుర్గావ్ లోని హయాత్ రెజెన్సీలో జరిగిన ఈ వేడుకలో ఎల్‌వీపీఈఐ తరఫున పబ్లిక్ రిలేషన్స్ అండ్ డోనర్ ఎఫైర్స్ బందంలోని మహావీర్ సి జైన్ పురస్కారాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మాట్లాడుతూ "సిబ్బంది అందరి అవిరామ అంకితభావం, తమ దాతలు, భాగస్వాముల అచంచల మద్దతుకు పురస్కారం ఒక నిదర్శనం. ఇలాంటి అవార్డులు మా ప్రయత్నాలను కొనసాగించడానికి ప్రేరణనిస్తాయి" అని అన్నారు. ఎల్‌వీపీఈఐ ఇప్పటివరకూ 62 వేల భారతీయ ప్రపంచ కంటి సంరక్షణా నిపుణులకు శిక్షణనిచ్చిందని.. అత్యంత ప్రతిష్టాత్మక వైద్య జర్నళ్లలో 4500కు పైగా పరిశోధనా వ్యాసాలను ప్రచురించిందన్నారు.



వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం నూతన కార్యావర్గాన్ని మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రతాని రామకష్ట గౌడ్, ప్రధాన కార్యదర్శి గా జె. వెంకటేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షుడిగా కొండ దేవయ్య పటేల్, రెండు తెలుగు రాష్ట్రాల కౌన్సిల్ అధ్యక్షుడిగా కొప్పూరి భాస్కర్ రావును ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం రాష్ట్రంలో సుమారు 60 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల వారు ఇప్పటికి రాజ్యాధికారానికి దూరంగానే ఉన్నారని, బీసీల హక్కుల కోసం ఇంకా పోరాటం చేయాల్సిన పరిస్థితే ఉందన్నారు. రాష్ట్ర జనాభాలో అగ్రపీఠం బీసీలదే అయినా బీసీల హక్కుల కోసం నేటికీ అడుక్కోవాల్సిన దుస్థితి మారలేదన్నారు. బీసీల సాధికారత కోసం, సంఘం ఆశయాలను నెరవేర్చటం కోసం కషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘ నాయకురాలు వేముల తిరుమల దేవి,ఉపాధ్యక్షులు గురు రాజ్, వెంకటేష్, సముద్ర, ఆర్గనైజేషన్ సెక్రటరీ శివ కుమార్, మహేందర్, పలువురు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే డీఎస్సీని వాయిదా వేయండి

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు
- సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణలో డీఎస్సీ నిరుద్యోగులు రెండు నెలలు వాయిదా కోసం చేపడుతున్న ధర్నా న్యాయబద్ధమైనదని బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు మాట్లాడుతూ 60 రోజుల్లో 3 రకాల పరీక్షలు ,120 పుస్తకాలు చదివి, 30రోజులు పరీక్షలు రాయడం రోబోకు కూడా సాధ్యం కాదన్నారు. అలాంటిది గడిచిన 7 నెలల్లో ఎన్నికలు, ఉద్యోగాల కోసం ఉద్యమాలు, వెనువెంటనే పరీక్షలు అనే సంకట స్థితిలో డీఎస్సీ నిరుద్యోగులు విపరీత మానసిక ఒత్తిడితో ఉన్నారని తెలిపారు. మొన్నటికి మొన్న టెట్ వారం రోజులు, హాస్టల్ వెల్ఫేర్ వారం రోజులు పరీక్షలు నిర్వహించి ఇపుడు వెంటనే డీఎస్సీ పరీక్షలు అనడం దారుణమన్నారు. విద్యా వాలంటీర్లు పెట్టి వెంటనే డీఎస్సీ ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు 2నెలల ప్రిపరేషన్ సమయం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే దొడ్డి దారిలో సీఎం కావడం కాదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేసిన గురుకుల జాబులకు ఉద్యోగాలునిచ్చి, పోస్టింగులు ఇవ్వలేదని.. కానీ ఏదో ప్రపంచం మునిగిపోయే పరిస్థితి ఉంది అన్నట్టు డీఎస్సీ వారికి వెంటనే పరీక్షలు పెట్టడం చూస్తే,పరిపాలన నేర్వని పిల్లాడు ప్రపంచాన్ని ఏలినట్లు ఉందని తుంగ బాలు తూర్పార బట్టారు. ఇప్పటికైనా డీఎస్సీని 2నెలలు వాయిదా వేసి మంచి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అనిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వామి యాదవ్, దశరద్ , విజయ్, చందు, జంగయ్య , నాగరాజు, మిథున్, నరేష్ సాయి పాల్గొన్నారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

ఇష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించాలి

- చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అంబర్‌పేట ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు గౌరవం లభిస్తాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం హైదరాబాద్ అంబర్ పేట్ ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి జీవితంలో రాణించాలన్నారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. తాను కూడా తెలంగాణ బిడ్డనేనని మారుమూల గ్రామం మెట్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాలలో చదివానని అనంతరం జగిత్యాల, కరీంనగర్, హైదరాబాద్‌లో చదివి జిల్లా కలెక్టర్ అయ్యానని తెలిపారు. బాగా చదవడంతో మీరు కూడా ఉన్నత స్థానాలకు వెళ్లే అవకాశం ఉందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని తెలిపారు.

చదువును కష్టంగా భావించకుండా ఇష్టంగా చదివినప్పుడే మంచి ర్యాంకులు సాధిస్తారని అన్నారు. భాష పై పట్టు సాధించాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను పరిశీలించారు. వసతి గృహంలో ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, వసతి గృహ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని వసతి గృహ సంరక్షకురాలని సూచించారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టారు. జీహెచ్ఎంసీ సర్కిల్‌లోని మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయని జీహెచ్ ఎంసీ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో అయ్యప్ప సొసైటీలో మంగళవారం పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కూల్చి వేశారు. పిల్లర్లను తొలగించటంతో పాటు స్లాబ్‌లను నేలమట్టం చేశారు. జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో పెద్ద ఎత్తున యంత్రాలతో తెల్లవారు జాము నుంచే అక్రమ కట్టడాలను పూర్తిస్థాయిలో కూల్చివేశారు. అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా కూల్చి వేతలు తథ్యమని అధికారులు స్పష్టం చేశారు. గడిచిన వారం రోజులుగా అయ్యప్ప సొసైటీలో ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కొన్ని నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నప్పుడే వాటిని కూల్చి వేస్తున్నారు. సంవత్సరాల తరబడి ఇక్కడ అక్రమ కట్టడాలు నిరాటంకంగా కొనసాగు తున్నాయి. వాటిపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించడంతో అనుమతుల్లేకుండా నిర్మాణా లు చేపడుతున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఖానామెట్‌లో సర్వే ఆఫ్ ఇండియాలో ఓపెన్ ప్లాట్, అయ్యప్ప సొసైటీలో పలు ప్లాట్ నెంబర్ లలో అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. ఇకపై ఎటువంటి అక్రమ నిర్మాణా లను ఉపేక్షించేది లేదని, కూల్చివేత లను వేగవం తం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

అర్ధరాత్రి ఓయూలో ఆందోళన





నవతెలంగాణ-ఓయూ

డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్లిన డీఎస్సీ అభ్యర్థులను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే అభ్యర్థులను పెట్ల బుర్జు లోని పోలీస్ గ్రౌండ్స్ లో రాత్రి వరకు ఉంచి మహిళలను సైతం చూడకుండా కనీసం తాగడానికి కూడా మంచినీళ్లు కూడా ఇవ్వలేదని పలువురు వాపోయారు. ఇదిలా ఉండగా డీఎస్సీ పరీక్షలు యథాతథంగా జరుగుతాయని తెలంగాణ పాఠశాల విద్యాశాఖ వెల్లడించడంతో అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ గ్రౌండ్స్ నుండి సోమవారం అర్ధరాత్రి సమయంలో రెండు గ్రూప్ లుగా విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వరకు ర్యాలీ గా చేరుకున్నారు. డీఎస్సీని వాయిదా వెయ్యాలని ఉస్మానియా వేదికగా అర్ధరాత్రి డిఎస్సి అభ్యర్థులు ఆందోళనతో హల్చల్ చేశారు. టెట్ పరీక్ష రిజల్ట్ వచ్చిన నెల రోజుల్లో డీఎస్సీ పరీక్ష పెడితే తాము ఎలా చదవగలుగుతామని వారు ప్రశ్నించారు. కనీసం మూడు నెలల గడువు అయినా ఇవ్వకుండా డీఎస్సీ అభ్యర్థులను ప్రభుత్వం ఇబ్బందులు పెడుతున్నదన్నారు. డీఎస్సీ పరీక్ష పోస్ట్ ఫోన్ చెయ్యకపోతే, ఉదయం లోపు ప్రభుత్వం స్పందిం చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. తాము చేసే కార్యక్రమాలు ఏ పార్టీలకు సంబంధం లేదని ఎవరైనా రాజకీయం చేయాలని చూస్తే ఊరుకోబోమని అన్నారు. దీనితో ఓయూలో ఒక్కసారిగా ఏం జరుగుతున్నదో అర్థం కాని పరిస్థితి. నెలకొంది. దాంతో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.మంగళవారం తెల్లవారుజామున పోలీసులు సుమారు 15 మందిని అరెస్ట్ చేశారు. అనంతరం సాయంత్రం వరకు పోలీసులు బలగాలు ఓయూలో భద్రత కోసం మోహరించాయి.

సనత్‌నగర్‌లో ఆల్ ఇండియా డిమాండ్స్ డే



నవతెలంగాణ-బేగంపేట్

ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా సనత్ నగర్ జోన్‌లో బేగంపేట, పాటిగడ్డ, మహంకాళి, లేబర్ అడ్డాల వద్ద తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీడబ్ల్యూ నగర కార్యదర్శి డీఎల్ మోహన్, జోన్ కన్వీనర్ పి.మల్లేష్ మాట్లాడుతూ మెటర్నిటీ మ్యారేజ్ బెనిఫిట్స్ కోసం బాలింతలు, వివాహితులు మీ సేవలో వేలిముద్ర పెట్టాలనే రూల్ రద్దు చేయాలని, బీఓసీడబ్ల్యూ కార్డు నమోదైన సంవత్సరం తరువాత కాకుండా వెంటనే పథకాలు వర్తింపజేయాలన్నారు. బోర్డు నుంచి దారి మళ్లించిన సెస్ నిధులు వేల కోట్లు తిరిగి బోర్డుకు చెల్లించాలన్నారు. హైదరాబాద్‌లో అన్ని లేబర్ అడ్డాలలో షెడ్లు, మూత్రశాలలు, అన్నపూర్ణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. చదువుకునే కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. 60 ఏండ్లు దాటిన కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని ఇల్లు లేని కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు.

సీతక్క ఉక్కు మనిషి

- ఓరుగంటి కృష్ణ
- ఓయూలో అన్నదానం



నవతెలంగాణ-ఓయూ

మంత్రి సీతక్క ఉక్కు ,మట్టి మనిషి అని, ఒక ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో ఆమె దానికి ఉదాహరణ అని నిరుద్యోగ జేఏసీ వ్యవస్థాపకుడు, ఓయూ జేఏసీ చైర్మెన్ , కాంగ్రెస్ నేత ఓరుగంటి కృష్ణ అన్నారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో సీతక్క పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కృష్ణ మాట్లాడుతూ కరోనా లాంటి కఠినమైన రోజుల్లో సితక్క తన నియోజకవర్గ పరిధిలోని అందించిన సేవాలు ప్రశంసించారు. ఒక ఆదివాసీ బిడ్డగా ఆమె నేటి రాజకీయ, ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తి అన్నారు.రానున్న రోజుల్లో సీతక్క సీఎం కావాలని ఆకాంక్షించారు. కొరివి బాలకృష్ణ, వలిగొండ నరసింహన , అంజి, నగేష్, నగేష్ నాయక్ , సత్తి , శివ,సురేష్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆత్మీయ సన్మానం



- పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరామ్, టీజీవో రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నూతన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్)కి హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం పొట్టి శ్రీరాములు తెలుగు లలిత కళా ప్రాంగణంలో యావత్ జిల్లా ఉద్యోగుల సమక్షంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, నిజామాబాద్, హనుమకొండ, కామారెడ్డి, వికారాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు, కేంద్ర సంఘం సభ్యులు, వివిధ యూనిట్, అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగుల సమస్యల పట్ల క్లుప్తంగా మాట్లాడారు. అనంతరం అతిథులకు జ్ఞాపికతో పాటు శాలువాతో సత్కరించారు. ఉద్యోగులకు, ఇతరులకు జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

నిరుద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి



- తెలంగాణ గడ్డ ఉద్యమాలకు అడ్డా
- 15న సెక్రటేరియట్ ముట్టడి
- ఎంపీ ఆర్ కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, రాజారామ్ యాదవ్

నవతెలంగాణ - బంజారా హిల్స్..

విద్యార్థి, నిరుద్యోగులతో చర్చలు జరిపి, ప్రభుత్వం వాటిని తక్షణమే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. నిరు ద్యోగులను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించ వలసి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం సోమజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిరుద్యోగులకు మద్దతుగా విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు అధ్యక్షతన వివిధ ప్రజా, విద్యార్థి సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అశోక్ నగర్ క్రాస్ రోడ్స్ లో విద్యార్థులతో మాట్లాడిన రాహుల్ గాంధీ ఇప్పుడెందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యను పరి ష్కరించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవ హరిస్తే.. జాతీయ స్థాయిలో పోరాటం చేసా_మన్నారు. జులై 15న తలపెట్టిన చలో సెక్రటేరి యట్‌ను విజయవంతం చేయాలని వివిధ కుల, ప్రజా, విద్యార్థి సంఘాలకు ఆయన పిలుపు నిచ్చారు. మరో ముఖ్య అతిథి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి వారి సమస్యల పరిష్కారం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం ఒక్క జీవోతో 45 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. టెట్ ఫలితాల తర్వాత వెంటనే డిఎస్సీకి నోటిఫికేషన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జీవో 46 రద్దుపై వేసిన కమిటీ రిపోర్టు ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు.

బీసీ జనసభ అధ్యక్షుడు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ మేధావుల కమిటీ, చర్చల పేరుతో నిరుద్యోగుల పోరాటంలోకి మధ్యవర్తులను పంపించి, ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కేవలం ప్రత్యక్ష పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచినప్పుడే విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు నిరుద్యోగులు ఎవరూ అధైర్యపడొద్దని కోరారు. ప్రభుత్వం దిగొచ్చి డిమాండ్లను నెరవేర్చేంత వరకు బీసీ జనసభ, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులను రెచ్చగొట్టిన కోదండరాంరెడ్డిలాంటి కుహన మేధావులు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రొ.గాలి వినోద్ కుమార్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమణ కుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, ప్రముఖ అడ్వొకేట్, బీసీ సంఘం మహిళా నాయకురాలు శారదా గౌడ్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంకోటి ముదిరాజ్, తెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్, పలువురు విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి 'eshare.ai' యాప్

- మొబైల్ అప్లికేషన్‌తో మీ డేటా సేఫ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో 'వంష్రుతీవ.ఖఱ' పేరుతో మొబైల్ యాప్ అందుబాటులోకి రానుంది. ఈ మొబైల్ అప్లికేషన్‌తో మీ డేటాను సేఫ్ జోన్‌లో భద్రపర్చుకోవచ్చు. మీ వద్ద హార్డ్‌డ్రైవ్‌లు, అవసరమైన టెక్నాలేజీ, పరికరాలు లేకున్నా సరే, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే ప్రపంచంలో ఎక్కడి నుంచైనా, ఎక్కడి కైనా డేటాను షేర్ చేసుకునే అవకాశం ఉంది. త్వరలో ప్రారంభం కానున్న మొబైల్ అప్లికేషన్‌పై దాని నిర్వహకులు సోమాజీగూడాకు చెందిన డ్యానియేల్ మంగళవారం వివరాలను వెల్లడించారు. ప్లేస్టోర్ నుంచి ఈ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఫోటోలు, పీడీఎఫ్‌లతోపాటు తదితర విలువైన ఫైల్స్‌ను ఎంత జీబీ అయినా భద్రపర్చుకోవచ్చని, లేదా ఇతరులకు షేర్ చేసే అవకాశముందన్నారు. ఏవరైనా తమ కార్యాలయానికి చెందిన ఫైల్స్‌గానీ వ్యక్తిగత సమాచారాన్నిగాని భద్రపర్చుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా హ్యాకర్ల భారీన పడకుండా జాగ్రత్తగా ఎంత జీబీ సమాచారానైనా, డేటానైనా ఈ అప్లికేషన్ ద్వారా భద్రపర్చుకోవచ్చని వివరించారు. డేటా మొత్తం క్లౌడ్ స్టోరేజ్‌లో సురక్షితంగా ఉంటుందన్నారు.కావాలనుకుంటే వారి ఫైల్స్‌ను దేశవిదేశాలల్లో ఉన్న తమ కార్యాలయాలకుగానీ, వ్యక్తులకుగానీ షేర్ చేసుకోవచ్చని, అది ఆమెజాన్ సర్వర్‌లో సెఫ్‌గా ఉంటుందన్నారు. త్వరలో ఈ యాప్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ యాప్‌ను ఉపయోగిస్తే ఇ-వ్యర్థాలను తగ్గించవచ్చని, పర్యావరణ నష్టాన్ని తగ్గించవచ్చన్నారు.



నగరంలో నిర్వహించనున్న మొహర్రం, బీబీకా ఆలం ఊరేగింపు సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం సాలార్జంగ్ మ్యూజియంలో విద్యుత్, వైద్యఆరోగ్య, ఫైర్, పోలీస్ శాఖలతోపాటు రాజకీయ నాయకులతో కోఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పండుగను ప్రశాంత వాతావరణంలో మొహర్రం, బీబీకా ఆలం ఊరేగింపును పూర్తి చేసేందుకు దిశానిర్దేశం చేశారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



చిలకలగూడ దూద్‌బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం బొద్దు యాదగిరి టై, బెల్ట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. క్రమశిక్షణ పాటించాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్ రెడ్డి, ఉపాధ్యాయులు మల్లీశ్వరి, హసీనా బేగం పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

జీడిమెట్ల పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని పైప్‌లైన్ రోడ్డులో గల రొయ్యల దాణా తయారీ కంపెనీలో అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. కంపెనీలో ఉదయం ఒక్కసారిగా గోదాముల నుంచి దట్టమైన పొగలు రావడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రెండు అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పివేశారు. అయితే ప్రమాదానికి కారణం షార్ట్ సర్క్యూట్ అయి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తినష్టం ఎంతమేరకు జరిగిం దనేది ఇంకా తెలియరావాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'హై టెక్ పైప్స్'కు భామాషా అవార్డు

నవతెలంగాణ-బంజారాహిల్స్

భారతదేశంలోని ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీలలో పేరుగాంచిన హై టెక్ పైప్స్ లిమిటెడ్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కి అత్యధిక పన్ను చెల్లింపుదారు సంస్థగా భామాషా అవార్డును అందుకున్నదని హైటెక్ పైప్స్ లిమిటెడ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన వ్యాపార విధానాల పట్ల తమ అంకిత భావాన్ని, మన దేశ అభివృద్ధికి తోడ్పాటునందించే తమ నిబద్ధతను ప్రతిబింబించే భామాషా అవార్డును అందుకోవడం గర్వకారణం అన్నారు. సకాలంలో పారదర్శకంగా పన్నుల చెల్లింపు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు హై టెక్ పైప్స్ అందించిన సహకా రాన్ని ఈ ప్రతిష్టాత్మక అవార్డు నిదర్శనమని పేర్కొన్నారు. ఉక్కు ధరలను బాగా తగ్గించడం వల్ల సవాలుతో కూడిన వాతావరణం ఉన్నప్పటికీ, ఈ త్రైమాసికంలో కంపెనీ 1.07 లక్షల మెట్రిక్ టన్నులు, సంవత్సరానికి అత్యధిక పరిమాణాన్ని సాధించిందని తెలిపారు.

మానసిక వికలాంగుల పాఠశాలలో ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నవభారత లయన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం ముషీరాబాద్ తెలంగాణ భవిత సెంటర్ (మానసిక వికలాంగుల పాఠశాల)లో ఆరోగ్య శిబిరంలో 1వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సైకియాట్రిస్ట్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ పిల్లలకు హెల్త్ చూసి మందులు ఇచ్చారు. యోగా గురు సరోజని రామారావు, కృష్ణ వేణి, జ్యోతి రాజా,డా.హిప్నో పద్మా కమలాకర్ ఆధ్వర్యంలో రూ. 10,000 వేలతో పిల్లలకు అవసరమైన వస్తువులు అందజేశారు .పోషకాహారం, పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. లయన్ఆర్.సి.వి.శ్రీనివాస్,లయన్.సి.హెచ్.గోపాల్ కృష్ణ,యోగా గురు బి.సరోజినీ రామారావు, సెంటర్ హెడ్ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

యోగా గురు సరోజని రామారావు, డా హిప్నోపద్మా కమలాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఒకేసారి జన్మనిస్తారు.. వైద్యులు జీవితాంతం ఆరోగ్యాన్నిస్తూ ఉంటారన్నారు వైద్యుడు కచ్చితంగా భరోసాతో ఊపిరిపోస్తాడని, సాటి మనిషిని ఆరోగ్యవంతుడిని చేయడమే భగవంతుడి రూపమే వైద్యుడన్నారు. పిల్లలకు హెల్త్ చెకప్ చేసిన డా.మహేంద్రకుమార్ రెడ్డిని పిల్లలు, సరోజని రామారావు, కృష్ణ వేణి, జ్యోతి రాజా,మణేమ్మడా.హిప్నో పద్మా కమలాకర్ ఘనంగా సత్కరించారు.



కుటుంబ పాలనలో నిరుద్యోగుల జీవితాలు నాశనం

నవతెలంగాణ-ఓయూ

పదేండ్ల కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ పాలనలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగుల జీవితాలను సర్వనాశనమయ్యాయని కాంగ్రెస్ విద్యార్థి నాయకులు నరసింహ రెడ్డి, శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్వీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో అక్కడ కాంగ్రెస్ విద్యార్థి నాయకులు పసుపు చల్లి శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాదిమంది నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు, పేపర్ లీకేజీలు పరీక్ష వాయిదాలు, యూనివర్సిటీలలో రిక్రూట్మెంట్లు జరపక పాఠశాల నిధులు కేటాయించక మూసి వేయించినప్పుడు, ధర్నాలు నిరసన చేపట్టకుండా ధర్నా చౌక్ ఎత్తివేసి, ప్రశ్నించిన మేధావులని బుద్ధి జీవులని అరెస్టు చేసి ఇదే ఓయూలో కనీస నిరసన చేపట్టకుండా విద్యార్థి ఉద్యమాలను అణచివేశారన్నారు. గ్రూప్-1 సక్రమంగా నిర్వహించి డీఎస్సీ పోస్టులు పెంచి, ఎన్నో నోటిఫికేషన్లు ఇస్తూ నియామకలందిస్తూ విద్యార్థి ప్రజాపక్షపాతిగా వ్యవహరిస్తున్నటువంటి రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు మీకు లేదన్నారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం కాదు 10 ఏండ్లు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాని కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: M.M.DIST COURT AT: KUKATPALLY.
E.P.No.141 OF 2022 IN Dispute.No.106 OF 2016

Between:
M/s.Margadarsi Chit Fund P Limited ...Decree Holder
AND
Mr.Ch.Venkata Ramana Reddy & Others., ...Judgment Debtors

To,
Mr.M.Kishore Reddy, S/o.M.Rami Reddy, R/o.Flat No.301, J.V.K. Residency, Plot No.321, 322, 323, Phase-VI, K.P.H.B.Colony, Kukatpally. ...J.D.No.05

Please take notice that the above EP is filed against you for recovery of Rs.10,32,420/- (Rupees Ten Lakh Thirty Two Thousand Four Hundred Twenty Only) and the same is posted **to 27.08.2024** for your appearance in the court **at 10.30 A.M.** If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT //
T.KAMALAKAR, ADVOCATE
Plot Nos. 107 & 203, V2, TNR Shakkuntala Apts, L.B.Nagar, Hyderabad.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా మచిలీపట్నం 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 190/2022

Between:
Nazeer Ahmed ...Plaintiff
AND
Marukurthi Venkata Somanadh S/o. M.L. Kantha Rao D.No. 859, 853, Opp: PJS Colony, Narepally, Ghatkesar Mandal, Telangana State - 501301. .... Defendant

పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 26-07-2024 నకు వాయిదా అయియున్నది కావున సదరు వాయిదా రోజున ఉ॥ 10.30 గంIIలకు మీరు స్వయముగా గానీ లేదా అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వి.వి. వరదరాజులు
వాది తరపు న్యాయవాది

మచిలీపట్నం
తేది: 08-07-2024

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: KUKATPALLY
O.S.No.1431 Of 2022

Between:-
M/s.Saas Soft Pro Leaders Pvt. Ltd. rep.by its Manager (Finance) Srinivasa Rao ...Plaintiff.
And
Mrs.P.Foornima alias Foornima Naidu Pagadala and another. ...Defendants.

To
1)Mrs.P. Poornima alias Poornima Naidu Pagadala D/o.P.Jeevendra, W/o.Rajesh yanda age 38 yrs. Occ: Landlady,
2)P.Jeevendra, aged about 70 yrs. Occ:Retd. Govt. Emp. Both D.1 & D.2 are R/o. Plot No.594, Vivek nagar, Hyderabad-500 020 (T.S.), and also at First Floor JSP Imperia Door d.1-98/4/E/24, Patrikanagar Madhapur, Hyd-500 081 (T.S.).

Please take notice that the Plaintiff herein filed the above suit against both of you (D.1 & 2) for recovery of money, before this Hon'ble Court, and the said Suit stands posted to 23-7-2024 for your appearance. If you fail to appear before the above said Court **on 23-7-2024 at 10-30 A.M.** the case will be decided in your absence.

// By the Order of the court //
M/s.S.G. Poornachander Rao K.Gopi pesanth, Rama Rao Advocates,
Office at: 3-2-4, First floor, R. P. Poad, Secunderabad-500 003 (TS) (Mobile No.93463 56367)

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: ECIL X ROADS
O.S. No. 209 OF 2024

Between:
Madanu Madhuri ... Plaintiff
AND
Madanu Jyoshna Innaiah & 3 others ...Defendant nos. 1- 4

To
ALL CONCERNED ...Defendant no. 4

Please take notice that the above mentioned plaintiff have filed the suit for declaration to declare her as the legal heir of Madanu Innaiah in respect of H. No. 27-16/22/35 admeasuring 200 Sq. Yds in Plot no. 35 of Survey nos. 128,131 situated at WSK - 46, Near Shiva Temple, Safilguda, R.K. Puram, Secunderabad - 500 056 and is bounded by:NORTH - Neighbours house on Plot no. 38, SOUTH - 20' wide road, EAST - Neighbours house on Plot no. 34, WEST, Neighbours house on Plot no. 36. The said case is posted for your appearance on 19.7.2024. You shall appear in the Court on 19.7.2024 at 10.30 am with relevant documents, either in person or through an advocate, failing which the matter will be heard and decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
VINOD PASALA (Advocate)
1006, Fortune Heights, Madinaguda Miyapur, Hyderabad - 49
Ph: +91 9849847887

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD,
S.O.P. NO. 57 OF 2024

BETWEEN:
1. AJAY DESHMUKH, S/O LATE SRI PRAKASH DESHMUKH AGED: 48 YEARS, OCC: BUSINESS R/O H.NO.3-4-250,FLAT NO. 402 MATHURA APTS, KACHIGUDA, HIMAYATH NAGAR, SIN KACHIGUDA, HYDERABAD, TELANGANA - 500027,
2. ABHAY DESHMUKH, S/O LATE. SRI PRAKASH DESHMUKH AGED: ABOUT 48 YEARS, OCC: BUSINESS, R/O H.NO.3-4-450, FLAT NO. 506 ROYAL KEERTANA APARTMENTS,NARAYANAGUDA. HYDERABAD
3. ANIL DESHMUKH, S/O SRI LATE PRAKASH DESHMUKH AGED: ABOUT 46 YEARS, OCC: BUSINESS/OH.NO.2-2-647/70, FLAT NO. 202, FLAT NO. 124, SREE RESIDENCY,STREET NO. 8,CENTRAL EXCISE COLONY, NEAR AYYAPA SWAMY TEMPLE, BAGHAMBERPET, AMBERPET, HYD, TELANGANA -500013
.... PETITIONERS/PETITIONERS
AND
1. BANK OF MAHARASHTRA REP BY ITS MANAGER,SULTAN BAZAR BRANCH HYD-500095.
2. VIDARBHA KONKAN GRAMIN BANK REP BY ITS AUTRHORIZEd SIGNATORY R/O PATNI CHOWK ABOVE BANK OF INDIA,WASIM, MAHARASHTRA.PINCODE 444505
3. ALL PERSONS CONCERNED ...RESPONDENTS

Please take notice that the petitioners herein filed the above succession petition vide No.57/2024 against Respondents to declare them as successios of the late. Prakash Deshmukh in the above case is posted on 26-07-2024 for your appearance
Therefore the Respondents hereby informed that if having any objections in this regard may appear before the Hon'ble I Senior Civil Judge Court at City Civil Court, Hyderabad on 26-07-2024 at 10:30 AM either in person or through your Counsel/advocate, otherwise the matter will be decided in your absence as exparte.

S,MADHU MOHAN
PLOT.NO.3, J.B.COLONY, DOCTORS COLONY, SAROOR NAGAR, HYDERABAD-50003, M.NO.9502439404

CHANGE OF NAME

I, **SARASWATHI JHA**, W/o. **Shambhu Nath Jha**, H.No. 03-11-102/97, Bhavani Nagar Colony, Mallapur, Uppal, Ranga Reddy Dist., Telangana - 500 076, have changed my name from **Saraswati Kumari** to **Saraswathi Jha** (as per Aadhaar Card). Hence after all my documents and correspondence will continue with my new name **SARASWATHI JHA.**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL :: YADADRI BHONGIR DISTRICT AT : CHOUTUPPAL
I.A No.436 OF 2024 IN O.S No.392 OF 2021

BETWEEN:
NarlakondaKistaiah ...Petitioner
AND
D.B Chakravarthy & Others ...Respondents

To
A.Swetha, D/o. A.Reddappa Reddy, aged about 38 years, Occ:Business, R/o.H.No.231-D, Kalyan Nagar, Vengalrao Nagar, Hyderabad-500038.

Please take notice that Plaintiff had filed the above petition for ad-interim, injunction orders with I.A No.436 OF 2024 in O.S No. 392 of 2021 is filed on the file of Hon'ble Principal Junior Civil Judge, At: Choutuppal,YadadriBhongir District by the plaintiff herein had filed suit for perpetual injunction with regard to agricultural land admeasuring Ac.0.03 guntas, in survey No.121/ , situated at Toopranpet Village, Choutuppal Mandal, Yadadri Bhon gir District (new) Nalgonda District (old) and bounded on North: 40 feet wide Road, South: Land in survey No.122, East :33 feet wide road and West: 33 feet wide Roada gainst the you and others and the Hon'ble court was pleased to order paper publication for your appea rance as such you are hereby sug gested to appear before the Hon'ble court personally or through your advocate on 19.07.2024 at 10.30 A.M or otherwise the matter will be decided. Hence the Notice.

(By order of the Hon'ble court)
S.NARENDER REDDY
Advocate

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM SPL. COURT FOR PROH. & EXCISE AT SANGAREDDY
O.S.NO. 781 OF 2023

Between:
Shaik Rahmath ... Plaintiff.
And
Smt. Shaheen Fathima ... Defendant.

NOTICE

To
Smt. Shaheen Fathima W/o. Naveed-ul-Islam Aged about 47 years, Occ: House Hold, R/o. H.No. 16-2-668/3, New Malakpet, Hyderabad.

Take notice that the plaintiff herein has filed Suit for Specific Performance of Agreement of Sale dated 13-03-2014 in respect of Plot bearing No.25, in Sy.No. 356, admeasuring 144 sq.yards. Situated at Nalsabgadda, Sanga reddy Town and Dist. against you. The said suit is posted for your appearance on 27-08-2024 before the above said court on the said date at 10.30 a.m.

Hence, I hereby warn you to appear before the above said court on 27-08-2024 either in person or through advocate thoroughly instructed by you otherwise the matter will be heard and determined setting you as exparte in your absence.

(BY ORDER OF THE COURT)
CH. BASWARAJ, K. NANDUKUMAR, CH. SHIVASHANKAR,
Advocates, Sangareddy.

CHANGE OF NAME

I, K. Vani W/o P. Venkateshwarlu Goud DOB 10-05-1975R/o 2-2-221/430/1 ashajyothi institute lane, machabollarum sravanthi nagar, Alwal, Hyderabad, Telangana - 500010HAVE CHANGED MY NAME TO **P. VANI VENKATESH** For ALL FUTURE PURPOSES

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A. NO 556 OF 2024 IN CMA. SR.NO. 928 OF 2024

BETWEEN:-
Yerra Nagesh ...Petitioner/Appellant
AND
Y. Anasuya (died per lrs) and others ...Respondents/Respondents

To,
Vishnu Charan Sanku, S/o Venkatachalamaiah, Aged about 51 years, Occ: Business, R/o 6-3-713, Flat No 108, Emerold Apartment, Panjagutta, Opp. Maa Tv Off, Nampally, Hyderabad (Respondent No 5)
A.P. Mahesh Co-Operative Urban Bank Ltd, Having its Head office at 5-3-989, III Floor, Sherza Estate, Nizam Shahi Road, Hyderabad, Rep. by its authorized officer. (Respondent No 6)

WHEREAS the above named appellant filed the above CMA along with condone delay I.A against the respondents. The said I.A is stand posted on 26- 07-2024 for your appearance.
Therefore, you all are hereby directed to appear before the above said Court on the above said date at 10-30 AM in person or by Pleader duly instructed by you, positively, failing which the matter will be heard and determined ex-parte.

(BY ORDER OF THE COURT)
S/d
K. SHASHIDAHR (TS/1963/2005) Advocate
Unit No G-3B, T-19 Towers, Rani Gunj, Secunderabad-500003, Cell. No 9848051273,

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT SANGAREDDY, TELANGANA
Complaint Case No.: 95 / 2023

BETWEEN:
GonunguntaYugandhar Reddy ...Complainant
Versus
1.Red Bus India Pvt Ltd.
2.Red Bus India Pvt Ltd.
3.Gajanand Travels .....Opposite Parties

To,
Gajanand Travels, Gandhi Complex, 12-2-718/2/b, shop no- 9, Nanal Nagar, Mehdipatnam, Hyd, Telangana -28.

Please be informed that the Complainanti.e.GonunguntaYugandhar Reddy has filed the captioned Consumer Case numbered as CC/95/2023 against the Opposite Parties. Further note that this is pending adjudication before the Hon'ble District Consumer Disputes Redressal Commission, AtSangareddy, Telangana and Hon'ble District Commission vide its order dated 18.06.2024 has orderedPaper Publication against Opposite Party No. 3 i.e. Gajanand Travels.

Therefore, Opposite Party No. 3 i.e. Gajanand Travels are hereby requested to be present before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Sangareddy, Telangana either through Authorized Representative or through Advocate on 26.07.2024 at 10:30 am.
You are requested to appear on the above date and time, failing which the above case would be heard in your absence.

Sd/-
Anshu Singh
King Stubb & Kasiva - Advocates & Attorneys
New Delhi - 8960614321

IN THE COURT OF THE HON BLE HD SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT. AT: SECUNDERABAD
SOP.No.26 OF 2024

Between:
Smt.A.Narayani and 2 others ...Petitioners
And
1.All conceround
2.Gowra Leasing & Finance Limited(M/s KFIn Technologies private Limited) Represented by its Managing Director Having its Registered Office: 1-8-144, 1st Floor, Prenderghast Road, Secunderabad-500003
3.Shriram Transport Finance Company Limited Represented by its Managing Director Having its Registered Office D.No:3-6-478, Anand Estates, 3 Floor, Opp: Indian bank, Liberty Road, Himayathnagar, Hyd-500029 ...Respondents

To
1.All Concerned
The petitioners have filed a SOP Under Petition For Succession Of N Balasubramanian Under Section 372 Of Indian Succession Act to pass judgement and decree in favour of the petitioner No.1 to 3 declaring the petitioner No.1 to 3 as legal heir of late N.Balasubra manian against You No.1. Hence this Hon'ble Court ordered to send the notice to You No.1 by way of publication.
Please take notice that the above SOP No 26 of 2024 is posted **to 18-07-2024** for your appearance before the above said court **on 10.30 A.M.** failing which the court will pass appropriate orders against you No.1 in your absence according to law.

(BY ORDER OF THE COURT)
Sd/-
M/s.K.Krishna Mohan, S.Tuljaram yadav, Advocates,
Address: Flat No.3. Plot No.113 Mani Plaza, Madhavapuri, Sainkpuri, Secunderabad-500094
Mobile No.9885044383
Counsel for Petitioners

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT:L.B.NAGAR
I.A.No.141 of 2023 IN O.S.No.39 of 2017

Between:
Smt.P.Subhashini ...Petitioner/Proposed Plaintiff No.2
AND
P.Ravinder Rao (Died rep.by LRs) and others ...Respondents/Plaintiff No.1 & Defendants

To,
R2:-Sri.A.V.V.S.N. Murthy, S/o. A.Suryanarayana Murthy, Age: 63yrs, Occ: Retd. Employee, H.No.17-1-388/63 B, Sri Laxmi nagar Colony, Saidabad, Hyd-059, T.S.
R3:-Smt.Adapa Sriprasanna Tulasi D/o.Sri.A.V.V.S.N. Murthy, Age: Major, Occ: Not known H.No.17-1-388/63 B, Sri Laxminagar Colony, Saidabad Hyd-059, Telangana.

NOTICE

Please take notice that the above said Interlocutory Application filed U/O-22, Rule-3 of CPC, R/w. Sec. 151 of CPC to bring the LRs of deceased plaintiff into the case record of the above suit proceedings.
You are here by wanted/instructed to appear in this court in person or by a pleader duly instructed **on the 23rd day of July 2024 at 10.30 O'clock** in the forenoon to show cause of against the application failing which the said application will be heard and determined as per law.

(BY ORDER OF THE COURT)
Sd/-
For RVR ASSOCIATES
P.V.V Gopala Krishna Murthy V.Jagan Mohan Reddy Keerthi Mallikarjun Advocates
O/o. # G4, Lakshmi Nilayam, Adj. YMCA Grounds, Narayanaguda, Hyderabad-27 Ph: 66735595

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL :: YADADRI BHONGIR DISTRICT AT : CHOUTUPPAL
O.S No.392 OF 2021

BETWEEN:
NarlakondaKistaiah ...Plaintiff
AND
D.B Chakravarthy & Others ...Defendants

To
A.Swetha, D/o. A.Reddappa Reddy , aged about 38 years, Occ: Busi ness, R/o.H.No.231-D, Kalyan Nagar, Vengalrao Nagar, Hydera bad-500038.

Please take notice that Plaintiff had filed the above O.S No. 392 of 2021 is filed on the file of Hon'ble Principal Junior Civil Judge, At: Choutuppal, YadadriBhongir Dist rict by the plaintiff herein had filed suit for perpetual injunction with regard to agricultural land adme asuring Ac.0.03 guntas, in survey No.121/ , situated at Toopranpet Village, Choutuppal Mandal, Yada dri Bhongir District (new) Nalgonda District (old) and bounded on North: 40 feet wide Road, South: Land in survey No.122, East :33 feet wide road and West: 33 feet wide Roadagainst the you and others and the Hon'ble court was pleased to order paper publication for your appearance as such you are hereby suggested to appear before the Hon'ble court personally or through your advocate on 19.07.2024 at 10.30 A.M or othe rwise the matter will be decided. Hence the Notice.

(By order of the Hon'ble court)
S.NARENDER REDDY
Advocate

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MED-CHAL-MALKAJGIRI DIST. AT: KUKATPALLY
O.S.No.729 of 2022

Between:
Mohammed Jaffer Pasha s/o. Mohammed Abdul Gaffor, aged about: 62 years, Occupation: Business, Resident of House No. 13-4-87, V. Rama Roa Nagar, Balanagar, Medchal-Malajgiri Dist. ...Plaintiff
And
1.The Tehsildar/ Mandal Revenue Officer, Balanagar Mandal Balanagar
2.All Concerned. ...Defendants

To,
All Concerned ...Defendant No.2

It is inform to the General public that the above plaintiff have filed a Suit for Declaration to declare the above said plaintiff is the legal heirs of deceased Ismail Bee wife of Mohammed Abdul Gaffor and the above said Suit stands posted **to 30-07-2024,** if anybody having any objection in the above suit to appear before above said Hon'ble court **at 10.30 A.M.** on the above said date either in person or through advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.

//BY ORDER OF THE COURT//
JAFFAR IMAM
Advocate
' #5-9-88//B/1, Fateh Maidan Hyderabad Cell: 9347035620

IN THE COURT OF THE HON'BLE PRL, DISTRICT & SESSIONS JUDGE AT SIRCILLA
O.S. No. 57 of 2018

Between: -
Chepuri Buchaiah ...Plaintiff
And
Chepuri Shankaraiah (Died) & 14 Others ... Respondents

To,
D9: Yerra Sukanya w/o. Srinivas, aged 52 years, OCC: Household, r/o. Flat No. 309, Happy Home apartment, Beside Golnaka church, Golnaka, Hyderabad.

Whereas the above named plaintiff filed above referred suit against the defendants no. 1 to 15 herein for partition and separate possession with metes and bounds in respect of suit schedule properties, situated at Sircilla proper and Mandal and Thangallapally proper and Mandal of Rajanna Sircilla District.

Take notice that the above case is **posted on: 19-07-2024 at 10.30 A.M.** for the appearance of you the defendant no. 9 before this Hon'ble Court in person or through duly authorized Advocate, failing which the matter would be adjudged in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
S. VASANTHAM
ADVOCATE, SIRCILLA
MOBILE NO: 9440432632

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.540 OF 2023 IN A.S.NO. 138 OF 2023

Between:
Faheem Ahmed Siddiqui S/o Gulam Mohammed, Rep.by his Regd. GPA Holder Shaik Fareed, S/o Shaik Mahaboob Ali, aged about 68yrs, Occ:Business, R/o H.NO.11-3-384/2/52, Stinivasa Nagar, Chilkalguda,Secunderabad. ..Petitioner/Appellant
AND
S.Hindusri D/o Jagannath Reddy, aged about Minor,, Rep by her father and natural Guardian, S.Jagannath Reddy S/oS.Eragama Reddy, Aged about 54yrs, Occ: Business, R/o Egavapallan, Oduru Kuppam, Chittor District. and 5 others ...Respondents/Respondents

To
1.T.Ratna Reddy, S/o. Samson Reddy, R/o.H.No.5-185, Reddy PuramVillage, Hsanparthy Mandal, Warangal District (Respondent 2)
2.Basani Praveen Reddy, S/o.Joji Reddy, R/o.H.No.10-20-68/1,R.T. C.Colony, Ramanthapur, Hyd-13 (Respondent 3)
3.Basani Samana, W/o.Praveen Reddy, R/o.H.No.10-20-68/1,R.T. C. Colony, Ramanthapur, Hyd-13 (Respondent 4)
4.Basani Nirmala Jyothi, W/o. B.S.Kishore Reddy, R/o.MIG 16, HUDA Colony, Saroornagar, Hyderabad. (Respondent 5)
5.K.Anup Kumar, S/o.Heeralal, R/o.Flat No.11, Meghana Mansion Apartment, Old Lancer Road, Secunderabad. (Respondent 6)

Please take notice that the Petitioner/Appellant has filed the above Appeal against the Respon dents /Respondents along with the Appeal the Petitioner has filed the I.A.No.540 of 2023 for seeking relief of Temporary Injunction. The Hon'ble Court was pleased to Order notices to Respondent Nos. 2 to 6 in I.A.No.540 of 2023 and posted to 31.07.2024 for your appearance. You are directed to appear before this Hon'ble Court in person or through an Advocate **on 31.07.2024 at 10.30 am,** failing which the matter will be heard and decided you set exparte.

//BY THE ORDER OF THE COURT//
M/s.HARI HARA KUMAR B.BHASKAR REDDY Advocates
H.No.1-9-319/1/A, Near Ramnagar Gundu Bus Stop Vidyanagar, Hyd - 44 'Ph: +91 9246285475

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR
A.S.NO. 138 OF 2023

Between
Faheem Ahmed Siddiqui S/o Gulam Mohammed, Rep. by his Regd. GPA Holder Shaik Fareed, S/o Shaik Mahaboob Ali, aged about 68yrs, Occ:Business, R/o H.NO.11-3-384/2/52, Stinivasa Nagar, Chilkalguda,Secunderabad. ...Appellant/Plaintiff
AND
S.Hindusri D/o Jagannath Reddy, aged about Minor,, Rep by her father and natural Guardian, S.Jagannath Reddy S/oS.Eragama Reddy, Aged about 54 yrs, Occ: Business, R/o Egavapallan, Oduru Kuppam, Chittor District. and 5 others ...Respondents/Defendants

To
1.T.Ratna Reddy, S/o. Samson Reddy, R/o.H.No.5-185, Reddy PuramVillage, Hsanparthy Mandal, Warangal District. (Respondent 2)
2.Basani Praveen Reddy, S/o.Joji Reddy, R/o.H.No.10-2068/1, R.T. C.Colony, Ramanthapur, Hyd-13 (Respondent 3)
3.Basani Samana, W/o.Praveen Reddy, R/o.H.No.10-20-68/1, R.T. C.Colony, Ramanthapur, Hyd-13 (Respondent 4)
4.Basani Nirmala Jyothi, W/o. B.S.Kishore Reddy, R/o.MIG 16, HUDA Colony, Saroornagar, Hyd.- (Respondent 5)
5.K.Anup Kumar, S/o.Heeralal, R/o.Flat No.11, Meghana Mansion Apartment, Old Lancer Road, Secunderabad. (Respondent 6)

Please take notice that the Appellant /Plaintiff has filed the above Appeal against the Respon dents / Defendants. The Hon'ble Court was pleased to Order notices to Respondent Nos.2 to 6 and posted the above Appeal to 31.07.2024 for your appearance. You are directed to appear before this Hon'ble Court in person or through an Advocate **on 31.07.2024 at 10.30 am**, failing which the matter will be heard and decided you set exparte.

//BY THE ORDER OF THE COURT//
M/s.HARI HARA KUMAR B.BHASKAR REDDY Advocates
H.No.1-9-319/1/A, Near Ramnagar Gundu Bus Stop Vidyanagar, Hyd - 44 'Ph: +91 9246285475

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR
I.A.NO.541 OF 2023 IN A.S.NO. 138 OF 2023

Between:
Faheem Ahmed Siddiqui S/o Gulam Mohammed, Rep. by his Regd. GPA Holder Shaik Fareed, S/o Shaik Mahaboob Ali, aged about 68 years, Occ:Business, R/o H.NO.11-3-384/2/52, Stinivasa Nagar, Chilkalguda,Secunderabad. ...Petitioner/Appellant
AND
S.Hindusri D/o Jagannath Reddy, aged about Minor,, Rep by her father and natural Guardian, S.Jagannath Reddy S/oS.Eragama Reddy, Aged about 54yrs, Occ: Business,R/o Egavapallan, Oduru Kuppam, Chittor District. and 5 others ...Respondents / Respondents

To
1.T.Ratna Reddy, S/o. Samson Reddy, R/o. H.No.5-185, Reddy Puram Village, Hsanparthy Mandal, Warangal District. (Respondent 2)
2.Basani Praveen Reddy, S/o.Joji Reddy, R/o.H.No.10-20-68/1, R.T. C.Colony, Ramanthapur, Hyd-13 (Respondent 3)
3.Basani Samana, W/o.Praveen Reddy, R/o.H.No.10-20-68/1,R.T. C. Colony, Ramanthapur, Hyd-13 (Respondent 4)
4.Basani Nirmala Jyothi, W/o. B.S.Kishore Reddy, R/o.MIG 16, HUDA Colony, Saroornagar, Hyd (Respondent 5)
5.K.Anup Kumar, S/o.Heeralal, R/o.Flat No.11, Meghana Mansion Apartment, Old Lancer Road, Secunderabad. (Respondent 6)

Please take notice that the Petitioner / Appellant has filed the above Appeal against the Respon dents/Respondents along with the Appeal the Petitioner has filed the I.A.No.541 of 2023 for seeking relief of Temporary Injunction. The Hon'ble Court was pleased to Order notices to Respondent Nos. 2 to 6 in I.A.No.541 of 2023 and posted to 31.07.2024 for your appearance. You are directed to appear before this Honble Court in person or through an Advocate **on 31.07.2024 at 10.30 am**, failing which the matter will be heard and decided you set exparte.

//BY THE ORDER OF THE COURT//
M/s.HARI HARA KUMAR B.BHASKAR REDDY Advocates
H.No.1-9-319/1/A, Near Ramnagar Gundu Bus Stop Vidyanagar, Hyd - 44 'Ph: +91 9246285475

IN THE COURT OF THE HONOURABLE IX ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B NAGAR
O.S.No.889 OF 2022

Between:
M/s Maple Leaf Projects, A registered Partnership Firm Rep.by its Managing Partner,Mr.P.Sashikanth ...Plaintiff
AND
Smt.Lacha Gari Surekha and others ...Defendants

NOTICE

1.B.Aswin Reddy S/o.Yella Reddy, Aged about 44 yrs, Occ: Business, R/o.H.No.1-16, Shankerpally Village & Mandal, R.R.District. (Defendant No.3)
2.Darangula Narsimha S/o. Veeraiah, Aged about 49 yrs, Occ: Business, R/o H.No.1-112/10, Kondapur Village, Serilingampally Mandal, R.R. District. (Defendant No. 7)
3.P.Gopal S/o. P.Lingaiah, Aged about 60 yrs, Occ: Govt.Employee, R/o.418, Yousufguda Police Quarters, Hyd (Defendant No.8)
4.Rajender Kumar Gupta S/o Late Jaganathji, Aged about 52 yrs, Occ: Business, R/o.H.No.21-7-50 4, Charkaman, Hyd. (Defendant No.11)
5.Smt.Mala Rukkamma, W/o. Rangaiah, Aged about 70yrs, Occ: Household. (Defendant No.19)
6.Smt.Vadde Chukkamma, W/o. Late Mallaiah, Aged about 61yrs, Occ:Household. (DefendantNo.20)
7.Vadde Venkataiah, S/o.Venkaiah Aged about 65 yrs, Occ:Agriculture (Defendant No.21)
8.Smt.Vadde Anjaiah, S/o.Late Venkaiah, Aged about 57yrs, Occ: Agriculture. (Defendant No.22)
9.Sri.VaddeNagesh, S/oVenkataiah Aged about 32 yrs, Occ:Agriculture (Defendant No.23) (Defendant No. 19 to 23 are R/o.Shantarpally Village & Mandal, R.R.District)
10.Vadde Rajeshwar Rao, S/o Venkataiah, Aged about 43yrs, Occ: Business, R/o Sankarpally Village & Mandal, R.R.District. (Defendant No. 26)
11.B.Bhasker Reddy, S/o Late Bujanga Reddy, Aged about 63yrs, Occ: Agriculture, R/o LIG-982, Bharath Nagar, Ramchandrapuram Mandal, Ramchandrapuram, Medak District (Defendant No. 27)
12.Sudhaker Reddy S/o Late Bujanga Reddy, Aged about 61yrs, Occ: Agriculture, R/o LIG-982, Bharath Nagar, Ramchandrapuram Mandal, Ramchandrapuram, Medak District. (Defendant No. 28)

Sir,
Take notice that the Plaintiff herein filed suit for Declaration of Title and Consequential Declaration against the Defendants herein. The Hon'ble Court was pleased to post the above case **on 30-07-2024** for your appearance. Kindly appear before the said Hon'ble Court **at 10:30 am.** Personal or through your advocate, otherwise the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
M/s.WASIM AHMED KHAN SK.NAJEEB ASNAIN AHMED KHAN ADVOCATES
HIGH COURT OF TELANGANA STATE
CHAMBERS At 11-1-777/A/1, "Aziz Enclave" Chilkalguda Secunderabad - 500 061
Residence: 11-1-777/4, "Aziz Enclave, Chilkalguda, Secunderabad - 500 061
Resi.: 247500190
Mobile: 9246362748
9959993209, 9985877458

బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..



- బేగం బజార్ డీఈ నెహ్రూ నాయక్

నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆషాడమాసం బోనాలు సందర్భంగా బేగం బజార్ డివిజన్ పరిధిలోని ఆలయాల మార్గాలలో విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని విధాల ఏర్పాట్లు పూర్తి చేశామని బేగం బజార్ డీఈ నెహ్రూ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల సందర్భంగా అన్ని దేవాల యాల మార్గాలను ముందస్తుగానే ఆయా పరిధిలోని అధికారులతో కలిసి పర్యవేక్షించామన్నారు. గోషామహల్, కార్వాన్, జియాగూడ, ధూల్ పేట్, మంగళ్ హాట్, బేగం బజార్, పురాణ పూల్ ప్రాంతాలలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టామన్నారు. పండుగల సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి డివిజన్ లోని అన్ని సెక్షన్ అధికారులతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. 24 గంటలు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి విద్యుత్ అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

కల్తీ మద్యం తయారుచేస్తున్న మహిళ అరెస్ట్



నవతెలంగాణ-ముషీరాబాద్

గుట్టు చప్పుడు కాకుండా ఇంట్లో కల్తీ వైన్ తయారు చేస్తూ విక్రయిస్తున్న మహిళను ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముషీరాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాలాగూడ, విజయపురి కాలనీకి చెందిన గేరాల్డింగ్ మిల్స్(54) గృహిణి. తన ఇంట్లో ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా రహస్యంగా ద్రాక్ష పండ్లు, చక్కెరతో కల్తీ వైన్ తయారు చేసి వాటిని లీటర్, రెండు లీటర్ల బాటిలలో నింపి విక్రయిస్తున్నారని తెలిపారు. కొంతమంది ఆర్డర్ ఇచ్చి కొనుగోలు చేస్తున్నట్టు తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులువి శ్వసనీయ సమాచారం మేరకు వారి ఇంటిపై దాడి చేసి తనిఖీలు నిర్వహించగా 112 బాటలలో నింపిన 90 లీటర్ల కల్తీ ద్రాక్ష వైన్ పట్టుకున్నారు. వైన్ ను నింపడానికి సిద్ధంగా ఉన్న కాళీ బాటలను సీజ్ చేశారు. గతంలో కూడా ఈమె కల్తీ వైన్ తయారు చేసి అరెస్ట్ అయిందని తెలి పారు. సదరు మహిళను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గచ్చిబౌలి ఫ్లైఓవర్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలి ఫ్లైఓవర్ పనులను వేగవంతం పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం శేరిలింగంపల్లి జోన్ పరిధిలో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గచ్చి బౌలి వద్ద చేపడుతున్న ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించి భూ సేకరణను వేగవంతం చేయాలని, అందు కోసం సేకరించాల్సిన ఆస్తుల యజమా నులకు టీడీఆర్ రూపంలో అందజేసే ప్రక్రియను ముమ్మరం చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి కోర్టు కేసులుంటే వాటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం ఐటీ జంక్షన్, లింగంపల్లి ఆర్. యూ.బీ, మజీద్ బండ పరిసరాలను కమిషనర్ తనిఖీ చేశారు. జంక్షన్ల అభివృద్ధి, ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు. మసీద్ బండ గచ్చిబౌలి రోడ్డు వరకు విస్తరణ కోసం చేపట్టిన పనులలో కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐటీ ప్రాంతంలో సుందరకరణ పనులు, రహదారి విస్తరణ పనులు వేగంగా జరగాలని ఆమ్రపాలి స్పష్టం చేశారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్.ఆర్. డీ.పీ సితఈ దేవానంద్, ప్రాజెక్టు విభాగం అధికారు లు, ఇతర విభాగాలకు చెందిన అధికారులున్నారు.

నల్లకుంట నాలాలో పూడిక తీయాలి

- హైదరాబాద్ జిందాబాద్ నగర ప్రధాన కార్యదర్శి వీరయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

నాలలో పూడికతీత పనులు వెంటనే పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందుల లేకుండా అధికారులు చూడాలని హైదరాబాద్ జిందాబాద్ నగర ప్రధాన కార్యదర్శి వీరయ్య అన్నారు. మంగళవారం నల్లకుంట ఓల్డ్ రామాలయం లైన్‌లో 45 సంవత్సరాల క్రితం నిర్మించిన 10 ఫీట్ల వెడల్పు 12 ఫీట్ల లోతులో భారీ నాలా ఉంది. ప్రాణాల కు తెగించి చెత్త సేకరించే 6 మంది కూలీలు నాలాలోకి దిగి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. విషవాయులను లెక్కచేయకుండా రెండు రోజులు, నాలుగు లారీల ప్లాస్టిక్‌ను సేకరించారు. విషయం తెలిసిన వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు, జోనల్ కమిషనర్‌కు నల్లకుంట సిటిజన్ అసోసియేషన్ హైదరాబాద్ జిందాబాద్ కంప్లీట్ చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షం వచ్చినప్పుడల్లా నాలా చెత్త కారణంగా నిండిపోయి ఓల్డ్ రామాలయం ఎదురుగా లైన్‌లో ఇండ్లన్నీ నీటితో నిండిపోతున్నాయి. అందువల్ల నాలాలోని ప్లాస్టిక్ వ్యర్థాలను, మొత్తం చెత్తను పూర్తిగా తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపి ప్రధా న కార్యదర్శి మోహన్ నాయుడు, కోశాధికారి శ్రీనివాస్ రావు, నిర్వహణ కార్యదర్శి వీరయ్య, ఎన్సీపి నాయకులు కిరణ్, రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో డెంగ్యూ వ్యాధి నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ తెలిపారు. జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్. పద్మజ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్. రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం జీహెచ్ఎంసీలో డెంగ్యూ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై సంబంధిత అధికారులతో కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ డీ.ఇ.లు, సీనియర్, అసిస్టెంట్ ఎంటమాలజిస్టులతోపాటు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్.రాంబాబు డెంగ్యూ నియంత్రణ కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. ప్రతి శుక్రవారం, శనివారం పాఠశాల విద్యార్థులకు డెంగ్యూ నియంత్రణ మీద అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. పాఠశాల పిల్లలకు ఎగ్జిబిషన్‌తో పాటు దోమల వల్ల వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి వివరించడానికి బయాలజీ టీచర్లకు అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ, దాని లక్షణాలు, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గడం లాంటి వ్యాధి లక్షణాలపై పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం కాలనీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని ఇంటి సభ్యులతో తొలగిస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ టీమ్ లీడర్‌గా వ్యవహరిస్తూ సీనియర్‌తోపాటు జూనియర్ ఎంటమాలజిస్ట్ సమన్వయంతో దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నగర్ వ్యాప్తంగా ఏఎంహెచ్‌వోలు 5000 మంది వాలంటీర్‌లను నియమించి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో అవగాహన కల్పించడానికి సరైన శిక్షణ ఇవ్వా న్నారు. డెంగ్యూ వ్యాధి వచ్చినటువంటి ఇండ్లను సందర్శించి, ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ఫాగింగ్‌పై దృష్టి సారించి అన్ని హాట్ స్పాట్‌లు, డెంగ్యూ వచ్చినటువంటి ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు వచ్చినటువంటి ఇండ్లలో కనీసం 30 నుండి 50 ఇండ్లలో పైరథ్రమ్ రసాయనంను పిచికారీ చేయాల న్నారు. ప్రజలను, కార్పొరేటర్ల సమన్వయంతో అన్ని కాలనీలలో డెంగ్యూ నియంత్రణ అవగాహన కార్యకలాపాలను నిర్వహించి, ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించి, ప్రతి వ్యక్తికి కరపత్రాలు పంపిణీ చేయాలని కోరారు.

మెరుగైన ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

మెరుగైన ఆరోగ్యానికి క్రమం తప్పకుండా వ్యాయామం ఎంతో అవసరమని ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గంలోని రాంనగర్ ప్రేయర్ పవర్ చర్చిలో ముషీరాబాద్ కేర్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మెరుగైన ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ లు వ్యాయామాలు చేయాలని కోరారు. కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ప్రజలకు ఎంతో తోడ్పడుతుందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హెల్త్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, చర్చ్ ఫాదర్ శ్యామ్ అబ్రహం, పాస్టర్ జీఎస్ బ్రహ్మ, మౌనిక డాక్టర్ జి హదస్సా, ముషీరాబాద్ టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి, రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, మీడియా ఇంచార్జ్ మచ్చకుర్తి ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయు గోషా మహల్ జోన్ కన్వీనర్ కె. జంగయ్య డిమాండ్ చేశారు. జూలై 10 కార్మికుల డిమాండ్స్ డే, కోర్కెల దినం సందర్భంగా హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ముక్తార్ గంజ్ మహరాజ్ గంజ్, దాల్ మార్కెట్ హమాలీ కార్మికులతో సంతకాల సేకరణ సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన నిర్లక్ష్యం వహించవద్దన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శులు, పి.చెన్నయ్య, ఆర్. సాయిలు, ఉపాధ్యక్షులు పి. కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ కుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి

- గౌడ కుల హక్కుల పరిరక్షణ జాతీయ కార్యదర్శి ఆకుల మురళీమోహన్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

గౌడ కుల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని గౌడ కుల హక్కుల పరిరక్షణ జాతీయ కార్యదర్శి ఆకుల మురళీమోహన్ గౌడ్ అన్నారు. గౌడ్ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు నక్కకృష్ణగౌడ్ ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి నక్క మహేందర్ గౌడ్ సూచన మేరకు ఆకుల మురళి మోహన్ గౌడ్‌ను సంఘం జాతీయ కార్యదర్శిగా నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులునక్కకృష్ణగౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, రాష్ట్ర సలహాదారులు బంగ్లా స్వామీ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గ్యారేల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఉడుతల అరవింద్ గౌడ్, కర్ణాటక ఇంచార్జి మెరుగు రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మద్యం సేవించి వాహనాలు నడపవద్దు'

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్‌లోని హైదరా బాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూ ట్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడ్డ వాహనాదారులు ఇప్పటి వరకు ఒక లక్ష నలభై వేలమంది వాహనదారులకు అవగాహన కల్పించామని హైదరాబాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ జి.హరీష్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. హైదరాబాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ 2011లో ప్రారంభించామన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. మద్యం సేవించి వాహ నాలు నడపడం ద్వారా యాక్సిడెంట్లలో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుం దని సూచించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వారి తల్లిదండ్రులను కోరారు. తమ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ పరిధిలో 30 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లు వస్తాయని తెలి పారు. మద్యం సేవించిన వారికి తమ ఇనిస్టిట్యూట్‌లో ప్రమాద గల కారణాలు, వాటి పరిణామాలు దృశ్య శ్రవణం ద్వారా వివరిస్తామన్నారు. ఫస్ట్ టైం పట్టుబడ్డ వారికి, రెండు లేదా, మూడుసార్లు పట్టుబడ్డ వారికి వాళ్ళ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తామన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఆర్టీసీ, బస్ స్టేషన్లలో మొబైల్ వాహనంలో టీవీ ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఫోర్ వీలర్ సీట్ బెల్ట్, టూ వీలర్ హెల్మెట్ ధరించాలని సూచించారు.

'నీట్' కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే

- భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సుమారు 23 లక్షల మంది యువత భవిష్యత్ నిర్ణయించే ఈ నీట్ పరీక్షలో ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు జరగడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే కారణ మని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. దేశ వ్యాప్తంగా నష్టపోయిన విద్యార్థుల పక్షాన నోరు మెదపని దేశ ప్రధాని నరేంద్రమోడీ నిర్లక్ష్య వైఖరి నశించాలని మండిపడ్డారు. నీట్ పరీక్ష లీకేజీ, అవకతవకలపై ఇప్పటికి కేంద్ర మంత్రులైన జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు మాట్లాడకపోవడం శోచనీయమ న్నారు. ఇది కేవలం ఒక పరీక్ష పేపర్ లీక్ మాత్రమే కాదని, మన దేశ ఆరోగ్య రంగాన్ని అతలాకుతలం చేసే ఒక పెద్ద కుంభకోణమని ఆరోపించారు. ఇక ముందైనా నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలని, మరల పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన లు పునరావృత్తం కాకుండా పరీక్షల పవిత్రతకు హామీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శంకర్ బాగ్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత..

- నిబంధనలను ఉల్లంఘిస్తే కూల్చివేతలు తప్పవు
- టౌన్ ప్లానింగ్ ఏసీపీ సయ్యద్ ఉద్దీన్





నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్ నియోజకవర్గంలో శంకర్ బాగ్‌లోని అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు కూల్చి వేశారు. జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధం గా ఓ వ్యక్తి బహుళ అంతస్తును నిర్మించగా న్యాయస్థానం ఆదేశాల మేరకు బేగంబజార్ పోలీసులు భారీ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాలను జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సయ్యద్ ఉద్దీన్, సెక్షన్ అధికారి ముఖేష్ సింగ్, జీహెచ్ ఎంసీ సిబ్బందితో కలిసి 6 గంటల పాటు అక్రమ కట్టడా లను కూల్చివేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నా యి. శంకర్ బాగ్‌లో జస్ రాజ్ జైన్‌కు 42 గజాల జాగ.. ఇంటి నెం. 5-3-1004, 06 స్థలంలో జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం జీవో 2 అనుమతి ఉన్నది. కానీ జస్ రాజ్ జైన్ జీహెచ్ఎంసీ నిబంధలను తుంగలో తొక్కి జీవో 5, పెంటా హౌస్ అక్రమ నిర్మాణం చేప్పటారు. కాగా సమీప ఇంటి నిర్వాహకుడు మొహమ్మద్ సల్మాన్, జస్ రాజ్ జైన్ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులను నిర్మాణం చేపడుతున్నాడని అధికారులకు ఫిర్యాదు చేశారు. తమ ఇంటి వైపు ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా వెంటిలేషన్ కిటికీలను ఏర్పాటు చేయడంతో తాము ఈ విషయమై 2023 సెప్టెంబర్ 14న అధికారు లకు ఫిర్యాదు చేసినట్లు సూచించారు. వారి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో 2023 అక్టోబ ర్ 13న హైకోర్టును ఆశ్రయించి రిట్ పిటిషన్ వేశారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టి వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని జీహెచ్ ఎంసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టు అక్రమ నిర్మాణాలను పూర్తిగా కూల్చి వేయాలని 2024 ఫిబ్రవరి 10న జీహెచ్ఎంసీకి ఆదేశాలు జారీ చేశారు. అయినా కూడా హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో జీహెచ్ఎంసీ అధికారులు కాలయాపన చేశారు. తర్వాత మరోసారి న్యాయస్థానం 2024 ఏప్రిల్ 6న ఆదేశాలు జారీ చేయడంతో అధికారు లు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తర్వాత కూల్చి వేస్తామని కాలయాపన చేశారు. బాధితుడు మహమ్మద్ సల్మాన్ 2024 జూన్ 26న ఆశ్రయించడంతో అప్పుడే న్యాయస్థానం అదేరోజు అక్రమ కట్టడాలను కూల్చివేయా లని ఆదేశాలు ఇచ్చారు. టౌన్ ప్లానింగ్ ఏసీపీ సయిద్ ఉద్దిన్, సెక్షన్ అధికారి ముఖేష్ సింగ్, జీహెచ్ ఎంసీ సిబ్బంది, బేగంబజార్ పోలీసులతో కలిసి ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

లష్కర్ జిల్లా గురించి సీఎంతో చర్చిస్తా



నవతెలంగాణ-అంబర్‌పేట

లష్కర్ జిల్లా గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర జిల్లా సాధన సమితి సభ్యులకి డాక్టర్ రోహిన్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం లస్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు డాక్టర్ రోహిన్ రెడ్డి ని కలవడం కలిసి సికింద్రాబాద్ లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల పునరవిభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కమిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. రెండు నియోజకవర్గాలు కూడా గతంలో జిల్లా ఏర్పాటు కావడంతో సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు అనేక ఇబ్బంది వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నాయని అందుకే పార్లమెంట్ వారీగా జిల్లాలు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని అయన తెలిపారు. కాంగ్రెస్ తరుపున పార్టీ వ్యవస్థ నిర్మాణంలో ఖైరతాబాద్ జిల్లా గా సికింద్రాబాద్ జిల్లా విభజన గతంలో జరిగిందని, లష్కర్ జిల్లా ఏర్పాటు విషయంలో తన వంతు కృషి చేస్తానని, ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. రోహిన్ రెడ్డిని కలిసిన వారిలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, సాధన కమిటీ సభ్యులు బాలరాజ్ యాదవ్, జగదీష్ గౌడ్, శైలేందర్, సునీల్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, దీపు లు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆత్మహత్యకు కారకుడైన వారిని అరెస్టు చేయాలి

- దళిత,ప్రజా సంఘాల డిమాండ్



నవతెలంగాణ-ముషీరాబాద్

దళిత ఎస్ఐ శ్రీరాములు శ్రీను ఆత్మహత్యకు కారకుడైన అశ్వారావుపేట సిఐ జితేందర్ రెడ్డితో పాటు నలుగురు కానిస్టేబుల్‌లను, తదితరులపై హత్య నేరం కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డీబీఎఫ్, కేవీపీఎస్, ఎన్ఏపీయఫ్‌ల ఆధ్వర్యంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. సిఐ వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. సిఐను సస్పెండ్ చేయకుండా కేవలం బదిలీ చేశారన్నారు. మొత్తం సంఘటనపై న్యాయ విచారణ చేసి సిఐని సస్పెండ్ చేసి హత్యనేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్ఐది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్యని అన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. ఇప్పటికె రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐ ఆత్మహత్య కు నిరసనగా ఉద్యమం చేపట్టమన్నారు. ఎన్.ఎ.పి.యఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాం ప్రసాద్ మాట్లాడుతూ.. ఎస్ఐ కుటుంబానికి న్యాయం జరిగే వంకు పోరాటం అగదని హెచ్చరించారు. ఈ సమావేశం లో న్యాయవాది పాల్, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, మాల మహనాడు రాష్ట్ర నాయకులు వెంకన్న, మైస య్య, కేవీపీ ఎస్ నాయకులు దశరథ్, కరత్, పిరు బాలు, హంస ఒయు నాయకులు నామా సైదులు,సైంటిఫిక్ విద్యార్థి సంఘం నాయకులు వేదాంత మౌర్య,ఒయు అంబేద్కర్ విద్యార్థి సంఘం నాయకులు దివాకర్,వివిధ సంఘాల నాయకులు నవనీత, దార సత్యం, అరవింద్, బ్యాగరి బాస్కర్, ప్రశాంత్ , రాకేష్, నాటికారి నారయణ మణిదిప్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న మహమ్మద్ క్యాప్ మార్ట్..







నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీలో అన్ని వర్గాల వారికి వస్త్రాలను విక్రయాలు చేస్తూ మహ మ్మద్ క్యాప్ మార్ట్ అందరి ఆదరణ చురకొం టుంది. హిందూ, ముస్లిం తేడా లేకుండా ఆయా పండుగల, ఉత్సవాలకు అనుగు ణంగా వస్త్రాలను అందు బాటులో ఉంటున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ఆషాడ మాసం బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పాత్రను పోషించే పోతురాజు, వివిధ వేషాదారుల వస్త్రాలను మదీనా చౌరస్తాలోని మహమ్మద్ క్యాప్ మార్ట్ అందుబాటులో ఉంచి ఆకట్టుకుంటుంది.

ఉత్సవాల్లో పోతురాజుల స్థానం ప్రత్యేకం..

బోనాల ఉత్సవాల్లో పోతరాజులకు ప్రత్యేక స్థాన ముంది. పోతరాజు లంటే ఏడుగురు అక్కల ముద్దుల తమ్ముడు. అమ్మవారిని పొలిమేర నుంచి గ్రామంలోని దేవా లయానికి తీసుకొచ్చేటప్పుడు, అనంతరం సాగనం పేట ప్పుడు రక్షకుడిగా ముందు నడుస్తూ ఉంటాడు. తమ్ముడు పోతరాజు చూపిన దారిలోనే అమ్మవార్లు నడుస్తారని భక్తులు బావిస్తారు. పోతరాజు గావుతో శాంతించి పొలిమేర దాటుతారని నమ్ముతుంటారు. బోనాల జాతంలో పోతరాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకుం టాయి. శరీరం నిండా పసుపు, కుంకుమ పూసుకొని, చేతిలో చెర్నాకోల, కండ్లకు కాటుక, నోట్లో నిమ్మకాయలతో నృత్యం చేస్తూ వేలాది మంది భక్తజన సందోహం నడుమ పోతరాజు చేసే సందడి పెద్ద ఎత్తున ఉం టుంది. అమ్మవారికి నైవేధ్యం సమర్పించే సమయంలో పోతరాజు కొరడాలతో చేసే నృత్యం కన్నులపండువగా ఉంటుంది.

పులి చర్మంను తలపించే వస్త్రాలు సిద్ధం..

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలు తెలిపే బోనాల ఉత్సవాల్లో పోత రాజుల కోసం పులి చర్మం వంటి వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని మదీనా చౌరస్తా లో గల నూట ఇరువై సంవత్సరాలు చరిత్ర కలిగిన మహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇల్యాస్ బుఖరి తెలిపారు. ప్రజల అభిష్టం మేరకు ఈ ఏడాది పోతరాజులకు పులి చర్మంను తలపించే బట్ట(వస్త్రం)ను ప్రత్యేకంగా ఆయన తయారు చేయించారు. పోతరాజుల కు పులి చర్మంను తలపించే బట్టను తొడిగిస్తే మరింత ఆకర్షణీయంగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు తమ షాప్ లో పులి చర్మంను తలపించే బట్టలు (వస్త్రం) అందు బాటులో ఉన్నాయని తెలిపారు. తమ షాప్‌లో వస్త్రంతో పాటు చెర్ల కోళ్లే కూడ నాణ్యమైనవి లభిస్తాయన్నారు. పులి చర్మం ఆకారం వస్త్రాలు వివిధ రంగులలో విక్రయానికి ఉన్నాయని తెలిపారు.

ఆటో అండ్ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.ప్రవీణ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆటో అండ్ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.ప్రవీణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు లింగంగా గౌడ్ అధ్యక్షతన చిక్కడపల్లి అంజయ్య భవన్ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం లేబర్ అడిషనల్ కమిషనర్ గంగాధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.ప్రవీణ్ మాట్లాడుతూ.. ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని, ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ చేర్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికీ 7 నెలల కాలం అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని, ఆర్టీసీలో డ్రైవర్‌గా, కండ క్టర్, క్లీనర్‌గా ఉద్యోగాలు ఇవ్వాలని, నెలకు రూ.6వేలు చొప్పున భృతి ఇవ్వాలని, ఓలా, ఉబర్ సంస్థలను నిషేధించి ప్రభుత్వమే యాప్ నిర్వహించాలన్నారు. నగరంలో స్పెషల్ డ్రైవ్‌ల పేరుతో ఆటో డ్రైవర్లను వేధింపులను గురి చేయడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ మాట్లాడుతూ.. వాహనాల రిజిస్ట్రేషన్ సందర్భంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్న జీఎస్టీని ఆటో సంక్షేమానికి వినియోగించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, ఉపాధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, ఎస్ రవీందర్, కోశాధికారి టి నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జె వెంకటేష్ గౌడ్, ఎం శ్రీనివాస్, జిల్లా నాయకులు బండ యాదయ్య, ఎమ్ ఎన్ రెడ్డి, ఎండి యూసుఫ్, డి అశోక్, మహమ్మద్ మౌలానా, ఎస్ శివరాజు, మధుసూదన్, తదితరులు పాటు సుమారు వందమంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మెరిసే చర్మం కావాలంటే..

ప్రతి ఒక్కరూ ముఖంలో సహజమైన కాంతిని కోరుకుంటారు. కానీ, వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి. పెరుగుతున్న వయసుతో క్రమంగా కాంతి కోల్పోవడం మొదలవుతుంది. అలాగే మనలో రోగనిరోధక శక్తి తగ్గిపోవడంతో, వృద్ధాప్య ప్రభావాలు మన ముఖంపై ముడతల రూపంలో కనిపిస్తూ ఉంటాయి. దీని నుంచి బయటపడేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ ఈ సమస్యను తొలగించడంలో మనం ఇంట్లోనే చేసుకునే జ్యూస్ బాగా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ని మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల మచ్చలేని, మెరుస్తున్న చర్మం మీ సొంతమవుతుందని నిపుణులు చెబుతున్నారు.



జ్యూస్‌కు కావలసినవి: అరకప్పు బీట్‌రూట్, అరకప్పు క్యారెట్, 1 ఆపిల్, అర అంగుళం పసుపు, 1 ఉసిరి, 1 కప్పు దానిమ్మ గింజలు.

బీట్‌రూట్: బీట్‌రూట్‌లో చాలా పోషకాలున్నాయి. ఇందులో ఉండే ఫోలేట్ చర్మ కణాలను పెంచుతుంది. విటమిన్ సి వృద్ధాప్య ప్రభావాలను తగ్గిస్తుంది. ముడతలను తొలగిస్తుంది.

క్యారెట్: డైటీషియన్ల ప్రకారం, క్యారెట్‌లో ఉండే బీటా కెరోటిన్ కిరణాల వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. దీని రసం ముఖాన్ని బిగుతుగా మార్చేలా చేస్తుంది.

యాపిల్: యాపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కణాలు, కణజాల నష్టాన్ని నివారిస్తాయి. దీన్ని జ్యూస్‌లో చేర్చడం వల్ల చర్మంలో కొల్లాజెన్, ఎలాస్టిన్‌ను ప్రోత్సహిస్తుంది, ఇది మిమ్మల్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

పసుపు: పసుపులో ఉండే కర్కుమిన్ మూలకం మంటను తగ్గిస్తుంది. దీన్ని చర్మంపై అప్లై చేయడం వల్ల లేదా ఆహారంలో చేర్చుకోవడం వల్ల మొటిమలు, మచ్చల సమస్య దూరమవుతుంది.

ఉసిరికాయ: ఉసిరి విటమిన్ సి యొక్క నిధి. వృద్ధాప్యంలో కూడా మిమ్మల్ని యవ్వనంగా ఉంచుతుంది. ఉసిరికాయ రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దీని వల్ల ముఖంపై మచ్చలు , మొటిమల సమస్య ఉండదు. ఇది ఫ్రీ రాడికల్స్ నుంచి కూడా రక్షిస్తుంది.

దానిమ్మ: దానిమ్మ మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉండేలా చేస్తుంది. అంతేకాకుండా, ఇందులో యాంటీఆక్సిడెంట్లు చాలా ఎక్కువ. అలాగే కిరణాల వల్ల కలిగే హానికరమైన , ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో సహాయపడుతుంది.

సామాజిక అంశాలే నా కవితా వస్తువులు

డా.నీలం స్వాతి... వృత్తి రీత్యా వైద్యురాలు. డాక్టర్‌గా మనిషి శరీరానికే కాదు సమాజానికి కూడా వైద్యం చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకే సాహిత్యాన్ని తన ప్రవృత్తిగా ఎంచుకున్నారు. విద్యార్థి దశ నుండే తన మనసులోని భావాలను అక్షరాలుగా మలచడం మొదలుపెట్టారు. సమాజంలో మంచి మార్పులో భాగం కావాలనుకున్నారు. తన ప్రతి అక్షరాన్ని సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ఎక్కుపెడుతున్న ఆ యువ డాక్టర్ పరిచయం నేటి మానవిలో...

మా సొంతూరు నెల్లూరు జిల్లాలోని చిన్న చెరుకూరు. అమ్మ కృష్ణవేణి, గృహిణి. నాన్న శ్రీ నరసయ్య, రైతు. ఇద్దరూ పదో తరగతి వరకు చదువుకున్నారు. మా చదువులకోసం నెల్లూరు టౌన్‌లో వుంటున్నాం. నా చదువంతా నెల్లూరులోనే సాగింది. నాకు తమ్ముడు ఉన్నాడు, ప్రస్తుతం సీఎంఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. నేను ఫార్మా-డి (డాక్టర్ ఆఫ్ ఫార్మసీ) చదివి డాక్టరేట్ పట్టా అందుకున్నాను. అంతేకాక 88% ఉత్తీర్ణతను సాధించి కాలేజీలో టాపర్‌గా నిలిచాను. ప్రస్తుతం నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో క్లినికల్ ఫార్మసిస్ట్‌గా రెండున్నరేండ్లుగా ఉద్యోగం చేస్తున్నాను. నా వృత్తి, ప్రవృత్తి కాస్తంత భిన్నమే అయినా చదువు విషయంలో మాత్రం ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు.

అభిరుచి ఇలా మొదలయింది...

10వ తరగతిలో ఉన్నప్పటి నుండో నా మనసులోని భావాలను కాగితంపై పెట్టడం మొదలు పెట్టాను. మొదటి నుండి నాకు సామాజిక అంశాలపై కవితలు రాయటం అలవాటుగా మారింది. నా తొలి కవిత 'మిత్రమా మరవకు' కాలేజీ కల్చరల్ ప్రోగ్రామ్‌లో చదివిన ఈ కవితకు మంచి ప్రశంసలు వచ్చాయి. దాంతో మరింత గొప్ప సాహిత్యాన్ని రాయాలన్న ఉత్సాహం నాలో కలిగింది. నెల్లూరు టౌన్ హాల్లో జరిగిన కవితాగోష్ఠిలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఆనంద్ గారి చేతుల మీదగా తొలి సత్కారాన్ని అందుకున్నాను. ప్రస్తుతం ఇంగ్లీషు, హిందీలో కూడా రాస్తూ త్రిభాషా కవయిత్రిగా అందరి ప్రశంసలను అందుకుంటున్నాను. తెలుగులో ఇప్పటి వరకు సుమారు 500కు పైగా కవితలు రాశాను.



మూడు పుస్తకాలు

నా మొదటి కవితా సంపుటి 'నా కలం కల్పన'. దీని తర్వాత 'నా కలం స్పందన'. ప్రస్తుతం 'నా కలం సృజన' అనే మూడో పుస్తకాన్ని ముద్రించే ప్రయత్నంలో ఉన్నాను. అనేక మంది సాహితీ ప్రియుల అభినందనలతో పాటు, అనేక ప్రశంసా పత్రాలను కూడా అందుకున్నాను. అనేక కవితా పోటీల్లో పాల్గొని పారితోషికాలు కూడా అందుకున్నాను. నా కవితలు వివిధ పత్రికల్లో కూడా ప్రచురించబడ్డాయి. మదర్స్ డే సందర్భంగా గర్భగుడి అనే కవితకు మంచి ప్రశంసలు అందుకున్నాను. అలాగే జమీన్ రైతు అనే పత్రికలో ఓ సాహితీ వ్యాసాన్ని కూడా ప్రచురించారు. అలాగే అనేక సంకలనాల్లో నా కవితలకు అవకాశం దక్కింది. పున్నమి తెలుగు అనే దిన పత్రికలో నా కవితలతో పాటు ఛాయా చిత్రాలను కూడా ప్రచురించారు. గత ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా అప్పటి రాష్ట్ర గవర్నర్ తమిళిసై, కల్వకుంట్ల కవిత చేతుల మీదగా ఆవిష్కరించ బడిన బంగారు బతుకమ్మ అనే సంకల నంలో నా కవిత చోటు సంపాదించు కుంది. అలాగే కరోనా కవితా సంకలనం, దాశరథి కవితా సంకలనం ఇలా అనేక సంకలనాలలో నా కవితలు ముద్రించబడ్డాయి.



ఆత్మీయ సత్కారాలు

నా సాహితీ సేవలను గుర్తించి ఎందరో నన్ను ప్రోత్సహించారు. అనేక అవార్డులు, రివార్డులు, పురస్కారాలు అందించారు. వెంకటాచలం ప్రాచీన తెలుగు భాషా విశిష్ట అధ్యయన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ గోవర్ధన్ రెడ్డి చేతుల మీదగా సత్కారాన్ని అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా వ్యవహరించిన వాడ్రేవు చినవీరభద్రుడు గారిచే చిరు సత్కారాన్ని అందుకున్నాను. సినీ గీత రచయిత వెన్నెలకంటి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నాను. నెల్లూరు జిల్లా జకలెక్టర్ చక్రధర్ చేతుల మీదగా ఉగాది పురస్కారాన్ని కూడా అందుకున్నాను. ఇవన్నీ నా సాహితీ బాధ్యతను మరింత పెంచాయని నేను భావిస్తున్నాను. గుర్రం జాషువా జయంతి ఉత్సవాల సందర్భంగా సాహితీ సప్తాహంలో నిర్వహించిన కవితల పోటీలో ద్వితీయ బహుమతిని అందుకున్నాను. తెలుగు సాహితీ వేదిక వారు నిర్వహించిన పోటీలలో ద్వితీయ బహుమతిని, తెలుగు రాష్ట్ర స్థాయి ప్రకృతి వ్యవసాయం పాటల పోటీలో విజేతగా నిలిచి పారితోషకాన్ని కూడా అందుకున్నారు. 54వ గ్రంథాలయ వారోత్సవాలలో ప్రముఖ కవి శ్రీ చిన్ని నారాయణచే చిరు సత్కారం అందుకున్నారు.





అధ్యయనానికి ప్రాధాన్యం ఇవ్వాలి

సాహిత్యం సమాజ మార్పుకు దోహదం చేయాలి. అప్పుడు నేను రాసే అక్షరాలు ఓ అర్థం. దాన్ని దృష్టిలో పెట్టుకొనే సాధ్యమైనంత వరకు సమాజానికి ఉపయోగపడే సాహిత్యాన్నే రచిస్తున్నాను. బాగా రాయాలి అంటే బాగా చదవడం కూడా అవసరం. అందుకే నాకు కాస్త సమయం దొరికినా ప్రముఖ రచయితల పుస్తకాలు చదువుతూ ఉంటాను. యువత సాహిత్యరంగంలోకి రావాలి. అప్పుడే సమాజానికి మరింత మంచి జరుగు తుంది. కానీ నేటి యువత చాలా వరకు టెక్నాలజీకి బానిసలుగా మారిపోతున్నారు. అలా కాకుండా దాన్ని ఉపయోగించుకునే రీతిలో ఉపయో గించుకుంటే చాలా మేలు జరుగు తుంది. అధ్యయనానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడు మనతో పాటు మన చుట్టూ ఉన్న సమాజం కూడా మంచి మార్గంలో నడుస్తుంది. దీనికి సాహిత్యం కూడా దోహద పడుతుంది.



- అచ్చుతుని రాజ్యశ్రీ

నకిలీ విత్తన వ్యాపారులపై ఏం చర్యలు తీసుకున్నారు?

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం విచారించింది. ప్రభుత్వం సమయం కావాలని కోరడంతో విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. నకిలీ విత్తన వ్యాపారుల ఆకర్షణీయమైన ప్రకటనలకు రైతులు మోసపోతున్నారనీ, పంటలు పండక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, నష్టపోతున్న రైతులకు పరిహారం ఇచ్చేలా ఆదేశించాలనీ కోరుతూ రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం వాయిదా కోరడంతో హైకోర్టు అనుమతిస్తూనే, నకిలీ విత్తన వ్యాపారులపై తీసుకున్న చర్యలేంటో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

కలెక్టర్‌కు కోర్టు ధిక్కార నోటీసు

కోర్టు ధిక్కార కేసులో భువనగిరి యాదాద్రి కలెక్టర్‌తోపాటు భువనగిరి ఆర్డీవో, తుర్కపల్లి ఎంపీడీఓ, ఎమ్మార్వోలను హైకోర్టు నోటీసులిచ్చింది. ఆగస్టు ఐదో తేదీన జరిగే విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. కోర్టుధిక్కార చర్యలు ఎందుకు తీసుకోరాదో చెప్పాలని ప్రశ్నించింది. గోపాలపల్లిలో ప్రజావసరాల కోసం చేసిన భూసేకరణకు పరిహారం చెల్లింపులపై గతంలో ఇచ్చిన ఉత్తర్వులు అమలు కాలేదంటూ బాధిత పిటిషనర్ రహీముద్దీన్ కోర్టు ధిక్కరణ కేసు వేశారు. దానిని విజయ్‌సేన్‌రెడ్డి విచారించి పైవిధంగా ఆ అధికారులకు నోటీసులు జారీ చేశారు.

మహేశ్వర మెడికల్ కాలేజీ అప్పీళ్లను వినండి

మెడికల్ పీజీ అడ్మిషన్లను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై మహేశ్వర మెడికల్ కాలేజీ వేసిన అప్పీళ్లను మరోసారి విచారించాలని కేంద్రానికి హైకోర్టు ఆదేశించింది. కాలేజీ వాదనలు విన్నాక తీసుకునే నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించాలని సూచించింది. అడ్మిషన్ల సమయంలో సమర్పించిన బ్యాంకు గ్యారెంటీల్లో నకిలీవి ఉన్నాయని చెప్పి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాలేజీ అడ్మిషన్లను రద్దు చేసింది. దీనిపై కాలేజీ వేసిన అప్పీళ్లను కేంద్రం కొట్టేయడంపై దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను జస్టిస్ నంద విచారించి పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు.

14 ఉత్పత్తుల సేల్స్ ఆపేశాం

(మొదటిపేజీ తరువాయి)

ధర్మాసనానికి సంస్థ తెలియచేసింది. అలాగే ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ఏ రూపంలో ఉన్నా ఉపసంహరించుకోవాలని మీడియా ప్లాట్‌ఫారమ్‌లను అభ్యర్థించినట్టు తెలిపింది. అయితే, ఈ అభ్యర్థనను సోషల్ మీడియా మధ్యవర్తులు అంగీకరించారా లేదా అనే విషయంపై రెండు వారాల్లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని పతంజలి సంస్థను ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 30కి ధర్మాసనం వాయిదా వేసింది. కోవిడ్ వ్యాక్సినేషన్, ఆధునిక వైద్య విధానాలకు వ్యతిరేకంగానూ, వాటి ప్రతిష్ఠ దెబ్బతినే విధంగానూ పతంజలి సంస్థ ప్రచారం చేస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. పంతలి ఆయుర్వేద్ లిమిటెడ్, దివ్య ఫార్మసికి చెందిన 14 ఉత్పత్తుల తయారీ అనుమతులు రద్దు చేసినట్లు ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. అలాగే, మరోవైపు తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో యోగా గురువు బాబా రామ్‌దేవ్, సహాయకుడు బాలకృష్ణ, పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్‌లకు జారీ చేసిన ధిక్కార నోటీసుపై మే 14న విచారణను పూర్తి చేసిన సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్‌లో పెట్టింది.

నీట్ యూజీ పేపర్ లీక్‌లో చిక్కారు

మరో ఇద్దర్ని అరెస్ట్ చేసిన సీబీఐ

న్యూఢిల్లీ : నీట్ యూజీ పేపర్ లీక్ కేసు లో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరో ఇద్దరిని అదుపులో తీసుకుంది. అరెస్టయిన ఇద్దరు నిందితుల్లో ఒకరు నీట్ అభ్యర్థి కాగా, మరొకరు మరో నీట్ అభ్యర్థి తండ్రి అని సీబీఐ వర్గాలు వెల్లడించాయి. వారిద్దరూ బీహార్‌కు చెందినవారేనని తెలిపాయి. ఒకరిని నలంద జిల్లాలో, మరొకరిని గయా జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్టు సీబీఐ అధికారులు తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. అభ్యర్థులతో ఒత్తిడితో ఈ అశంపై కేంద్రం సీబీఐ ఎంక్వయిరీ వేసింది. ప్రస్తుతం కేసు విచారణ జరుపుతోన్న సీబీఐ కేసుతో సంబంధం పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది.

యుద్ధంతో పరిష్కారం రాదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. సర్వకాల సర్వావస్థల యందు రష్యా, భారత్‌కు మిత్రదేశమని వ్యాఖ్యానించారు. రెండు దేశాల మధ్య గల సహకారాన్ని ప్రశంసించారు. దీనివల్ల గత కొన్నేళ్ళుగా భారతీయులకు ఆహారం, ఇంధనం, ఎరువుల కొరతలు లేకుండా పోయాయన్నారు. రాబోయే కాలంలో ఈ బంధం మరింత బలపడుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. వాణిజ్యం, భద్రత, వ్యవసాయం, సాంకేతికత రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరిన్ని రంగాలకు విస్తరించేందుకు చర్చలు జరిపినట్లు మోడీ తెలిపారు. ప్రజల మధ్య పరస్పర మార్పిడులు జరగాలని, అనుసంధానత పెరిగేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశం అనంతరం మోడీ మాట్లాడారు. ఈ సమావేశంపైనే ప్రపంచ దేశాల దృష్టి నెలకొందని మోడీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ గురించి ఇరువురం చర్చించినందుకు సంతోషంగా వుందని మోడీ పేర్కొన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను పంచుకున్నామన్నారు. ఉక్రెయిన్‌లో పిల్లల ఆస్పత్రిపై రష్యా జరిపిన బాంబు దాడి గురించి కూడా మోడీ ప్రస్తావించారు. యుద్ధంలో లేదా ఘర్షణల్లో, తీవ్రవాద దాడుల్లో ఇలా అమాయకులైన పిల్లలు మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సదస్సుకు ముందుగా పౌర అణు ఇంధన రంగంలో ఇరు దేశాల మధ్య సహకారానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మోడీ సందర్శించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేకమైన వ్యూహాత్మక భాగస్వామ్యం వుందని పుతిన్, మోడీతో వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌లో యుద్ధానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు మోడీ చేస్తున్న కృషిని పుతిన్ అభినందించారు. రష్యాలో రెండు భారతీయ కాన్సులేట్లను ప్రారంభిస్తున్నట్టు మోడీ ప్రకటించారు. ఈ సదస్సు పట్ల అమెరికా తీవ్ర ఆందోళన చెందుతుండగా, ఉక్రెయిన్ తీవ్రంగా విమర్శించింది.

సమస్యల్లో సాగు

(మొదటిపేజీ తరువాయి)

ప్రణాళికను ప్రకటించకపోవడం గమనార్హం. వాస్తవానికి జూన్ ఒకటిలోపే అమల్లోకి తేవాలి. ముఖ్యమంత్రి ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబరు తొమ్మిది వరకు రుణాలు తీసుకున్న వారికే మాఫీని వర్తింపజేస్తామని సర్కారు ప్రకటించింది. ప్రభుత్వ అంచనా ప్రకారం 47 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్లు మాఫీ చేసే అవకాశం ఉంటుంది. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఆ సంఘం ఈ నెల 15 నాటికి సిఫారసులు చేయనుంది. నిజానికి రాష్ట్రంలో 72 లక్షల రైతు కుటుంబాలు ఉండగా, 48 లక్షల మందికే పంట రుణాలు ఇస్తున్నారు. మిగిలిన వారిని పక్కనబెడుతున్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో అందకపోవడంతో రైతులు మళ్లీ ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడే పరిస్థితులున్నాయి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం 72 లక్షల మంది రైతులకు రుణాలు ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రైతు భరోసా

రైతుబంధును రైతుభరోసాగా మార్చిన సర్కారు రైతులు పంటలేస్తున్నా ఇంకా నిబంధనల రూపకల్పనలోనే కొనసాగుతున్నది తాజా సీజన్‌కు సాయమందలేదు. గతంలో పాస్తుపుస్తకాలు ఉండి సాగుచేయని భూములకు రైతుబంధు అమలైంది. ప్రస్తుత సర్కారు వాస్తవ సాగుదారులకు రైతుభరోసా ఇస్తామంటున్నది. నిబంధనలు రూపొందించి వెంటనే రైతుభరోసా సాయాన్ని రైతుల ఖాతాల్లో వేయాలనే విజ్ఞప్తులూ వస్తున్నాయి. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల కొనుగోళ్లు, వ్యవసాయ కూలీలకు, యంత్రాల అద్దెలకు పెట్టుబడులు చాలా అవసరం. వాస్తవ సాగుదార్లకు మాత్రమే ఎకరాకు రూ. 7500 చెల్లించినా రూ.3 వేల కోట్లు మిగలనుంది. దీంతో ఆలస్యం లేకుండా పంపిణీ చేయాలని రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ఇతర సమస్యలు

గత దశాబ్దకాలంగా దాదాపు 2500 పోస్టులు అటు వ్యవసాయ శాఖ, ఇటు ఉద్యానవన శాఖలో భర్తీకి నోచుకోకుండా నాలుగోతరగతి ఉద్యోగాలు సైతం అలాగే ఖాళీగా ఉన్నాయి. ప్రతి మూడు గ్రామాలకు ఒక వ్యవసాయాధికారిని నియమించాలని రైతు సంఘాలు చాలా కాలంగా ఆందోళన చేస్తున్నాయి. జిల్లా వ్యవసాయశాఖాధికారి ఉన్నప్పటికీ ఏనాడు జిల్లాల్లో రైతులతో మమేకం కాకపోవడంతో సమస్యలు పెండింగ్‌లో ఉంటున్నాయి. గత సర్కారు 2021 నుంచే వ్యవసాయ ప్రణాళికను ఆపేసింది. తాజా సర్కారు రైతు సంఘాలతో చర్చించినా వారి ప్రతిపాదనలు అమల్లోకి రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం జూన్ మూడో వారంలో 23 రకాల పంటలకు మద్దతు ధరలను ప్రకటించింది. పాత ధరలపై ఐదు నుంచి ఏడు శాతమే సవరించింది. అదే సందర్భంలో ఖర్చు 20 నుంచి 22 శాతం పెరగడం ఆందోళనకరం. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి చూపి, దానికి 50 శాతం కలిపి ధరలు ప్రకటించడాన్ని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. దీంతో వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా మద్దతు ధరలు అమలవుతున్నాయని విమర్శిస్తున్నాయి. కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాదిరిగా ధరల నిర్ణాయక కమిషన్(సీఏసీపీ) ఏర్పాటు చేసి, పండే అన్ని పంటలకు మద్దతు ధరలను ప్రకటించి అమలుచేయాల్సి ఉంది. అన్ని పంటలకు వ్యవసాయోత్పత్తిని బట్టి 50 శాతం కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని వ్యవసాయరంగ నిపుణులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రైతుబీమా వయస్సును 18-59 సంవత్సరాల నుంచి 18-69 సంవత్సరాలకు పెంచాలని రైతులు కోరుతున్నారు.

భోలేబాబా పేరు గాయబ్..

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఆరుగురు అధికారులు...సికంద్రారావు సబ్-డివిజనల్ మెజిస్ట్రేట్ రవీంద్ర కుమార్, సర్కిల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, తహసిల్దార్ సుశీల్ కుమార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అశీష్ కుమార్, ఇద్దరు స్థానిక పోలీస్ ఔట్‌పోస్ట్ ఇన్‌చార్జీ అధికారులు కచోరా మన్వీర్ సింగ్, పోరా బ్రిజేష్ పాండేలను సస్పెండ్ చేసింది. అయితే 855 పేజీలతో కూడిన సిట్ నివేదికలో సూరజ్ పాల్‌గా పిలవబడే తాంత్రికవేత్త భోలే బాబా (నారాయణ్ సకార్ హరి) పేరు లేకపోవడం గమనార్హం. అసలు సత్సంగ్‌ను ఏర్పాటు చేసింది భోలే బాబాయే. ఆయన పాదధూళి కోసం ఎగబడిన కారణంగానే తొక్కిసలాట జరిగి 121 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సిట్ అధికారులు ఈ నెల 2, 3, 5 తేదీలలో తొక్కిసలాట జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. విచారణ సందర్భంగా ప్రభుత్వ, పోలీసు అధికారులు సహా 125 మంది స్టేట్‌మెంట్లను సిట్ నమోదు చేసింది. వివిధ పత్రికలలో వచ్చిన వార్తలు, కథనాలను, ఘటనా స్థలంలో తీసిన వీడియోలు, ఫొటోలు, వీడియో క్లిప్పింగులను పరిశీలించింది. ఘటన వెనుక కుట్ర కోణం ఉండవచ్చునన్న అనుమానాలను సిట్ తోసిపుచ్చలేదు. ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడింది. సత్సంగ్ కార్యక్రమాన్ని అధికారులు తేలికగా తీసుకున్నారని, సీనియర్లకు సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపింది. సంఘటనా స్థలాన్ని సందర్శించకుండానే సబ్-డివిజనల్ మెజిస్ట్రేట్ ప్రార్థనా సమావేశానికి అనుమతి ఇచ్చారని పేర్కొంది.భారీ స్థాయిలో ప్రజలను ఆహ్వానించిన నిర్వాహకులు అందుకనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయలేదని, స్థానిక అధికారులు విధించిన షరతులను కూడా పాటించలేదని సిట్ తేల్చింది. నిర్వాహక కమిటీతో సంబంధమున్న వారు గందరగోళానికి కారకులయ్యారని తెలిపింది. ఎలాంటి భద్రతా ఏర్పాట్లు లేకపోవడంతో ప్రార్థనలు చేసే వారు, ప్రజలు కలిసిపోయారని, భారీ సంఖ్యలో ప్రజలు వచ్చినప్పటికీ ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయలేదని వివరించింది. సంఘటన జరిగిన వెంటనే నిర్వాహక కమిటీ సభ్యులు అక్కడి నుంచి పరారయ్యారని సిట్ తన నివేదికలో తెలియజేసింది.

చట్నీలో చిట్టెలుక

(మొదటిపేజీ తరువాయి)

మార్చాలని కోరగా.. దానికి స్పందించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ హాస్టల్‌ను తనిఖీ చేయగా.. బాలుర హాస్టల్ పరిశుభ్రంగా లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు గుర్తు చేశారు. అంతేకాకుండా అక్కడున్న భోజన నమూనాలను సేకరించి ల్యాబ్‌కు కూడా పంపించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి చట్నీలో ఎలుక తిరగడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందారు.

పరీక్షలు వాయిదా వేయం

(మొదటిపేజీ తరువాయి)

డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ తర్వాత ఎలా చేస్తారని వారే మళ్లీ కోర్టుకు వెళతారని అన్నారు. అలా చేయడం వల్ల నోటిఫికేషన్‌లో లేకుండా ఎలా పిలుస్తారని సుప్రీంకోర్టు పరీక్షను రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో బీఆర్ఎస్ కుట్ర ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్‌లో అమ్ముకున్నారని గుర్తుచేశారు. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదన్నారు. నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. పరీక్షలు జరిగితే కేసీఆర్‌కు బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

పరీక్షలు రద్దు చేయబోం

నోటిఫికేషన్లు రద్దు చేస్తే.. ఇంటర్‌నెట్ మాఫియా బాగుపడటమేగాక ముఖ్యంగా నిరుద్యోగులకు భరోసా లేకుండా పోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 10 ఏండ్లు, రాష్ట్రం వచ్చిన తర్వాత మరో 10 ఏండ్లు ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూశారని అన్నారు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్టు చెప్పారు. విద్యార్థుల శవాల మీద తమ రాజకీయ భవిష్యతును నిర్మించుకోవాలనుకోవడం బీఆర్ఎస్‌కు భావ్యం కాదన్నారు. నాటి శ్రీకాంత్ మరణం లాంటివి మరోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నిరుద్యోగులకు న్యాయం చేసేందుకే పరీక్షలను వాయిదా వేయడం లేదని చెప్పారు.

తనదాకా వస్తేగానీ కేసీఆర్‌కు ఆ బాధ తెలియదు

'ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ మారుతున్నారని కేసీఆర్ మాట్లాడుతున్నారు. నాలుగు రోజులుగా హరీశ్, కేటీఆర్ ఢిల్లీలో తిరుగుతున్నారు. తనదాకా వస్తే గానీ కేసీఆర్‌కు ఆ బాధ తెలియదు. గత పదేండ్లలో ఎంతో మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా?. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పాతిక రోజులు కాకముందే పడగొడతానని కేసీఆర్ అనలేదా?.. బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారు. ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారు. మేం మీలా దొంగ దెబ్బ తీయడం లేదు. మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని ఆనాడే చెప్పాం. కేసీఆర్‌కు ఇక రాజకీయ మనుగడ లేదు. చేతనైతే అభివృద్ధికి సహకరించు.. లేకుంటే ఫామ్‌హౌజ్‌లో పండుకో.. కాదని కాళ్ల కింద కట్టెలు పెడితే వీపులు విమానం మోత మోగిస్తాం" అని బీఆర్ఎస్ నేతనుద్దేశించి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

రుణమాఫీ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

రైతు రుణమాఫీ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. అప్పుల రాష్ట్రంగా మిగిల్చిన తెలంగాణలో నెల దాటి 10 రోజులైనా వేతనాలు వచ్చేవి కావని, ఇప్పుడు తాము మొదటి తేదీనే ఉద్యోగుల వేతనాలిచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నామని అన్నారు. తమ కార్యకర్తలు కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌ను తమ భుజాల మీద వేసుకొని ఈ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలకుగాను 12 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని గెలిపించడం చారిత్రాత్మకం అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ పదవి ఏదైనా గెలుపు కోసం ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం ద్వారా వారి శ్రమను గౌరవిస్తామని హామీ ఇచ్చారు. గెలిస్తే పొంగడం.. ఓడితే కుంగడం కాదు.. మనోధైర్యంతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించామన్నారు. బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు ఈ ప్రభుత్వం అందరి సూచనలు, సలహాలు పాటిస్తుందన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ ఏడో సప్లిమెంటరీ చార్జిషీట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను ఢిల్లీ ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసులో ఈడీ ఏడో సప్లిమెంటరీ చార్జిషీట్‌ను దాఖలు చేసింది. తాజా చార్జిషీట్‌లో కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీలపై ఈడీ అభియోగాలు మోపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. మరోవైపు తనను సీబీఐ అరెస్టు చేయటం, మూడు రోజుల కస్టడీకి తీసుకోవటంపై అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతో పాటు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై జులై 17న విచారణ జరగనుంది.

జింబాబ్వేతో తొలి మ్యాచ్‌లో కంగుతిన్నప్పటికీ.. ఒక్కరోజులోనే సత్తా చాటి సిరీస్ సమం చేసింది శుభ్‌మన్ గిల్ సేన. పొట్టి పోరులో ఇప్పుడు ఆధిక్యంపై కన్నేసిన టీమ్ ఇండియా నేడు రెట్టించిన ఉత్సాహంతో బరిలోకి దిగుతోంది. టీ20 ప్రపంచకప్ చాంపియన్ జట్టులోని ముగ్గురు ఆటగాళ్లు నేడు మూడో టీ20కి అందుబాటులో ఉండనున్నారు. టీమ్ ఇండియాకు ఇది అదనపు బలం కానుండగా.. ఆతిథ్య జింబాబ్వేకు ఆందోళన రెట్టింపు చేయనుంది. భారత్, జింబాబ్వే మూడో టీ20 నేడు .



దంచికొడతారా?

- జట్టులోకి యశస్వి, సంజూ, దూబె
- ఆధిక్యంపై టీమ్ ఇండియా గురి
- నేడు జింబాబ్వేతో మూడో టీ20 పోరు

సాయంత్రం 4.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-హరారే

భారత్, జింబాబ్వే టీ20 సిరీస్ ఆసక్తికరంగా మారుతుంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ సహా రవీంద్ర జడేజాలు పొట్టి ఫార్మాట్‌కు దూరమయ్యారు. ఈ ముగ్గురు క్రికెటర్ల స్థానాలను భర్తీ చేసేందుకు యువ క్రికెటర్లు ఈ సిరీస్ నుంచే ప్రయత్నాలు మొదలెట్టారు. అభిషేక్ శర్మ, రింకూ సింగ్, రుతురాజ్ గైక్వాడ్‌లు ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. యశస్వి జైస్వాల్, సంజు శాంసన్, శివం దూబెలు సైతం నేటి మ్యాచ్‌కు అందుబాటులోకి రావటంతో భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఆతిథ్య జింబాబ్వే సైతం మెరుగ్గానే కనిపిస్తోంది. కాస్త విలక్షణంగా స్పందిస్తున్న హరారే స్పోర్ట్స్ క్లబ్ పిచ్‌పై పరుగుల వేట, వికెట్ల జాతర సవాల్‌గా మారింది. తొలి మ్యాచ్ స్ఫూర్తితో జింబాబ్వే ఆటగాళ్లు సైతం ఉత్సాహంగానే కనిపిస్తున్నారు. సీనియర్ క్రికెటర్లు అందుబాటులో లేకపోయినా.. కుర్రాళ్లు మెరుగ్గా ఆడుతున్నారు. భారత్, జింబాబ్వే మూడో టీ20 నేడు.

ఆ ముగ్గురు వచ్చారు

2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయం సాధించిన జట్టు స్వదేశంలో భారీ సంబురాల్లో మునిగితేలింది. ఆ జట్టులోని ముగ్గురు క్రికెటర్లు నేడు మూడో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, వికెట్ కీపర్ సంజు శాంసన్ సహా ఆల్‌రౌండర్ శివం దూబె నేడు బరిలోకి దిగనున్నారు. యశస్వి జైస్వాల్, సంజు శాంసన్, శివం దూబెలలో దూబె ఒక్కడే వరల్డ్‌కప్ తుది జట్టులో నిలిచాడు. యశస్వి జైస్వాల్, సంజు శాంసన్‌లకు సత్తా చాటే అవకాశం రాలేదు. దీంతో జింబాబ్వేతో సిరీస్‌లో దంచికొట్టేందుకు ఎదురుచూస్తున్నారు. జైస్వాల్ కోసం టాప్-3 బ్యాటింగ్ లైనప్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కానున్నారు. వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ స్థానంలో సంజు శాంసన్ ఆడనున్నాడు. శివం దూబె నేరుగా తుది జట్టులోకి రానున్నాడు. అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, రతురాజ్ గైక్వాడ్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు. సంజు శాంసన్, శివం దూబెలతో మిడిల్ ఆర్డర్ సైతం బలోపేతంగా మారింది. అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్‌లు పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. రవి బిష్ణోయ్ స్పిన్ మ్యాజిక్‌తో జింబాబ్వే బ్యాటర్లకు ఉచ్చు బిగిస్తున్నాడు. రింకూ సింగ్, వాషింగ్టన్ సైతం కీలకం కానున్నారు.

పోటీ ఇవ్వగలరా?

భారత్‌తో టీ20 సిరీస్ ఆరంభానికి ముందు..జింబాబ్వేపై ఎవరికీ ఎటువంటి అంచనాలు లేవు. కానీ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జింబాబ్వే అద్భుతం చేసింది. శుభ్‌మన్ గిల్ సేనకు గట్టి షాక్ ఇచ్చి 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ సికిందర్ రజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. బ్రియాన్ బెనెట్, జొనాథన్ కాంప్‌బెల్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు. దూకుడుగా ఆడుతూ.. బౌలర్ల ప్రణాళికలను తారుమారు చేస్తున్నారు. బ్యాటింగ్ లైనప్‌లో సహచర ఆటగాళ్లు సైతం అంచనాల మేరకు రాణిస్తే గట్టి పోటీ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. స్పిన్ ఎదుర్కోవటంలో జింబాబ్వే బ్యాటర్లు విలవిల్లాడుతున్నారు. నేటి మ్యాచ్‌లోనూ రవి బిష్ణోయ్ నాలుగు ఓవర్లను ఆడటం జింబాబ్వేకు కఠిన సవాల్ కానుంది.

పిచ్, వాతావరణం

హరారే స్పోర్ట్స్ క్లబ్ పిచ్ బ్యాటర్లకు సవాల్ విసురుతుంది. పిచ్ నుంచి మంచి పేస్ లభించనుంది. ఆరంభంలో పేస్, అదనపు బౌన్స్‌తో పవర్‌ప్లేలో పరుగుల వేట కాస్త కష్టం. కానీ బంతి పాతబడిన తర్వాత.. పరుగుల వేట బ్యాటర్లకు సులభతరం కానుంది. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. భారత్, జింబాబ్వే మూడో టీ20కి ఎటువంటి వర్షం ముప్పు లేదని వాతావరణ శాఖ సమాచారం.



తుది జట్లు (అంచనా) :

భారత్ : అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, శివం దూబె, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్.

జింబాబ్వే : ఇన్నోసెంట్, వెస్లీ, బ్రియాన్ బెనెట్, సికిందర్ రజా (కెప్టెన్), జొనాథన్ కాంప్‌బెల్, క్లైవ్ మదాండె (వికెట్ కీపర్), వెల్లింగ్టన్ మసకద్జ, ల్యూక్ జొంగ్వే, బ్లెస్సింగ్ ముజరబాని, టెండాయ్ చతార.

చీఫ్ కోచ్ గంభీర్

ప్రకటించిన బీసీసీఐ కార్యదర్శి
మూడున్నరేండ్ల పాటు కాంట్రాక్టు



ముంబయి : అందరూ ఊహించిందే జరిగింది. భారత మెన్స్ క్రికెట్ జట్టు తదుపరి చీఫ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ నియమితులయ్యాడు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి జై షా మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. టీమ్ ఇండియా సీనియర్ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఎంపికైన గౌతం గంభీర్.. ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కత నైట్‌రైడర్స్ సలహాదారు పదవి నుంచి తప్పుకున్నారు. మూడున్నరేండ్ల పాటు గౌతం గంభీర్ భారత జట్టు కోచ్‌గా కొనసాగనున్నాడు. 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్ విజయాన్ని అందించిన గురువు రాహుల్ ద్రవిడ్ చీఫ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. ' నా గుర్తింపు భారత దేశం. జాతీయ జట్టుకు పని చేయటం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. భారత క్రికెట్ జట్టులోకి తిరిగి రావటం గర్వకారణం. ఆటగాడిగా, కోచ్‌గా నా లక్ష్యం ఒక్కటే. భారత క్రికెట్ జట్టు 140 కోట్ల భారతీయుల ఆశయాలను మోస్తుంది. ఆ ఆశలను నిజం చేసేందుకు నేను చేయగలిగేది చేస్తాను' అని గౌతం గంభీర్ అన్నాడు.

సుదీర్ఘ ఐసీసీ టైటిల్ కల సాకారం కావటంలో ముఖ్య భూమిక పోషించిన మాజీ చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, అతడి సహాయక సిబ్బందికి బీసీసీఐ ధన్యవాదాలు తెలిపింది. భారత జట్టు చీఫ్ కోచ్‌గా గౌతం గంభీర్ 2027 డిసెంబర్ వరకు పదవిలో కొనసాగనున్నారు. 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, 2026 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సహా 2027 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌లకు భారత్ గౌతం గంభీర్ చీఫ్ కోచ్‌గా వెళ్లనుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తే.. ఓవరాల్‌గా గంభీర్‌కు నాలుగు ఐసీసీ టైటిళ్ల వేట అవకాశం దక్కనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్, మెంటార్‌గా గంభీర్‌కు మంచి రికార్డు ఉంది. కోల్‌కత నైట్‌రైడర్స్ కెప్టెన్‌గా 2012, 2014లో ఆ జట్టును చాంపియన్‌గా నిలిపిన గంభీర్.. 2024 ఐపీఎల్‌లో మెంటార్‌గా కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ముచ్చటగా మూడో టైటిల్ అందించాడు.

మహిళా అథ్లెట్లను గుర్తించం

అఫ్గనిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం

కాబుల్ : మహిళా స్వేచ్ఛ, సమానత్వంపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు చవిచూస్తున్నా.. అఫ్గానిస్థాన్‌ను ఏలుతున్న తాలిబన్లు మాత్రం తాము అనుసరిస్తున్న విధానాలపై వెనక్కి తగ్గేది లేదని మరోసారి స్పష్టం చేశారు. ఈ నెలాఖరులో ఆరంభం కానున్న పారిస్ ఒలింపిక్స్‌లో అఫ్గాన్ నుంచి పురుష అథ్లెట్లు మాత్రమే పోటీపడతారని, మహిళా క్రీడాకారులను గుర్తించబోమని తెలిపారు. 'అఫ్గానిస్థాన్ నుంచి ముగ్గురు అథ్లెట్లు (పురుషులు) మాత్రమే ఒలింపిక్స్ బరిలో నిలిచారు. ప్రస్తుతం మా దేశంలో మహిళల క్రీడలను ఆపేశాం' అని ప్రశ్నించాడు. విశ్వక్రీడల్లో అఫ్గాన్ నుంచి ఆరుగురు బరిలో నిలువగా ఇందులో ముగ్గురు అమ్మాయిలు ఉన్నారు. మరో ఐదుగురు అఫ్గాన్ జాతీయ జట్టుకు కాకుండా శరణార్థుల జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు.





మందు తాగలేదు

శ్రీలంక క్రికెట్ బోర్డు వివరణ

కొలంబో: ఇటీవల అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్‌లో న్యూయార్క్‌లోని జట్టు హోటల్ ముందు శ్రీలంక క్రికెటర్లు 'మందుపార్టీ' చేసుకున్నారని వస్తున్న వార్తలపై ఆ దేశ క్రికెట్ బోర్డు వివరణ ఇచ్చింది. 'జూన్ 3న న్యూయార్క్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌కు ముందు మందుపార్టీ చేసుకున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. ఆటగాళ్లు మందు తాగారని చెప్పడానికి ఒక్క ఆధారమూ లేదు. ఆటగాళ్లను, శ్రీలంక క్రికెట్‌ను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో సదరు వార్త ప్రచురణ సంస్థ ఈ వార్తను ప్రచురించింది. ఆ సంస్థ తమ తప్పును సరిదిద్దుకుంటే మంచిది' అని ఓ ప్రకటనలో తెలిపింది.

నవచిత్రం



బృందగా త్రిష

అంతా ముగిసిపోయిందనుకున్న సమయంలో, వెలుగు రేఖలా కనిపించింది ఆమె ఉనికి. అదెలా సాధ్యమైందో తెలుసుకోవాలంటే, చెడు మీద మంచి సాధించిన విజయాన్ని ఆస్వాదించాలంటే మీరు సిద్ధం కావాల్సిందే. సోనీ లివ్‌లో ఆగస్టు 2న 'బృంద' వెబ్ సిరీస్ విడుదల కానుంది. తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ, హిందీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. త్రిష లీడ్ రోల్‌లో నటించిన క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ ఇది. ఈ సిరీస్‌తోనే త్రిష ఓటీటీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. తాజాగా సోనీలివ్ ఈ సిరీస్ టీజర్‌ని రిలీజ్ చేసింది.

ఈ సందర్భంగా సిరీస్ రచయిత, దర్శకుడు సూర్య మనోజ్ వంగాల మాట్లాడుతూ, 'పాన్ ఇండియా ప్రేక్షకుల్ని 'బృంద' సిరీస్‌తో పలకరించడానికి థ్రిల్‌గా ఉంది. ఆద్యంతం సస్పెన్స్‌తో సాగే సిరీస్ ఇది. అనూహ్యమైన మలుపులు ఉత్కంఠ రేకెత్తిస్తాయి. అంతేకాదు తాము అప్పటిదాకా నమ్ముతున్న నమ్మకాల మీద కూడా ఫోకస్ పెరుగుతుంది. కథానుగుణంగా బృంద పాత్రలో అత్యద్భుతమైన లేయర్స్‌ని జనాలు విట్‌నెస్ చేస్తారు. త్రిషతో పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఇప్పటిదాకా ఈ జోనర్‌లో వచ్చిన సినిమాలకు సరికొత్త నిర్వచనం చెప్పేలా ఉంటుంది' అని అన్నారు.

త్రిష

సూర్య మనోజ్ వంగాలా, పద్మావతి మల్లాది కలిసి రూపొందించిన స్క్రీన్‌ప్లే ఈ సిరీస్‌కి హైలైట్ కానుంది. సూర్య మనోజ్ వంగాలా గ్రిప్పింగ్‌గా రాసి, అద్భుతంగా డైరెక్ట్ చేసిన ఈ సిరీస్‌లో ఇంద్రజిత్ సుకుమారన్, జయప్రకాష్, ఆమని, రవీంద్ర విజయ్, ఆనంద్ సామి, రాకేందు మౌళితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. శక్తికాంత్ కార్తిక్ సంగీతం అందించారు. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. దినేష్ కె బాబు సినిమాటోగ్రఫీ ఈ సిరీస్‌కి హైలైట్ కానుంది. అన్వర్ అలీ ఎడిటింగ్ గురించి తప్పకుండా సిరీస్ చూసిన అందరూ ప్రస్తావిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తోంది టీమ్.

భారీ హంగులతో ఆదిపర్వం



మంచులక్ష్మి ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'ఆదిపర్వం'. శివకంఠంనేని, ఆదిత్య ఓమ్, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. రావుల వెంకటేశ్వరరావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

తెలుగుతో పాటు కన్నడ, హిందీ, తమిళ, మలయాళంలో పీరియాడ్ డ్రామాగా ఈ సినిమాను దర్శకుడు సంజీవ్ మోగోటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్నఈ సినిమా త్వరలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ సినిమా సాంగ్ లాంచ్ వేడుకను చిత్ర బృందం ఘనంగా నిర్వహించింది.

దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, 'ఇలాంటి భారీ చిత్రాన్ని ఇంత త్వరగా పూర్తి చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో వందలాది మంది కొత్త నటీనటులు నటించారు. మా ప్రాజెక్ట్ లోకి మంచు లక్ష్మి రావడంతో ప్రాజెక్ట్ స్వరూపమే మారిపోయింది. సినిమాకు క్రేజ్ ఏర్పడింది. ఆమె నాగులాపురం నాగమ్మ క్యారెక్టర్‌లో నటించారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన యాక్షన్ సీక్వెన్సులు హైలెట్ అవుతాయి' అని తెలిపారు.

'ఈ సినిమాకు ఒక భగీరథ ప్రయత్నం చేశారు మా దర్శకుడు సంజీవ్. ఇలాంటి సోషియో ఫాంటసీ కథల్ని ప్రేక్షకులకు చూపిస్తున్నాం అంటే అది మన నేల గొప్పతనం. ఈ శక్తివంతమైన గడ్డ మీద ఉన్నాం కాబట్టే ఇలాంటి నేపథ్యాలతో సినిమాలు చేయగలుగుతున్నాం. దేవత, దెయ్యం ఏ పాత్రకైనా నన్నే అందరూ అడుగుతున్నారు ఇటీవల 'యక్షిణి' సిరీస్ చేశాను దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది ' అని మంచు లక్ష్మి చెప్పారు.



దుల్కర్ సల్మాన్

సెప్టెంబర్ 7న లక్కీ భాస్కర్

'మహానటి', 'సీతారామం' వంటి ఘన విజయాలను సొంతం చేసుకున్న దుల్కర్ సల్మాన్ ఇప్పుడు 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన పీరియడ్ డ్రామా చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. 1980-90ల కాలంలో అసాధారణ స్థాయికి చేరుకున్న ఒక సాధారణ బ్యాంక్ క్యాషియర్ ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఈ సినిమాని సెప్టెంబర్ 7వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది.

ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రం కోసం నిర్మాతలు 80ల నాటి ముంబయి నగరాన్ని హైదరాబాద్‌లో భారీ సెట్‌లతో పునర్నిర్మించారు. అలాగే ఆ కాలం నాటి బ్యాంకులను పోలి ఉండే భారీ బ్యాంక్ సెట్‌ను కూడా రూపొందించారు. నాణ్యమైన కంటెంట్‌ను అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటిగా దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఈ సినిమా విషయంలోనూ వెనకడుగు వేయకుండా అత్యంత భారీ స్థాయిలో చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ క్రమంలో భారీ సెట్లను నిర్మించింది. ఈ సినిమా పట్ల నిర్మాతలు ఎంతో నమ్మకంగా ఉన్నారు. లక్కీ భాస్కర్ ప్రయాణం అందరినీ కట్టి పడేస్తుందని, ప్రతి ఒక్కరూ భాస్కర్ అసాధారణ ప్రయాణంలో లీనమై పోతారని తెలిపారు.

కళా దర్శకుడు బంగ్లాన్ విస్తృతంగా పరిశోధించి, అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రతి సెట్‌లో సహజత్వం ఉట్టిపడేలా చేసి, 80ల నాటి ముంబయి నగరాన్ని అందంగా సృష్టించారు. అలాగే, దర్శకుడు వెంకీ అట్లూరి ఆలోచనకు తగ్గట్టుగా ఛాయాగ్రాహకుడు నిమిష్ రవి ఈ కథలోఇన ఆత్మను ఆకర్షణీయంగా కెమెరాలో బంధించారు.

ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'శ్రీమతి గారు' గీతం విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను పెంచేశాయి అని చిత్ర యూనిట్ తెలిపింది.

భారతీయుడు 2.. మంచి సందేశాత్మక చిత్రం



కమల్ హాసన్, డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈనెల 12న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్ టైన్మెంట్స్ ఎల్‌ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు చిత్రయూనిట్ మీడియాతో సంభాషించింది.

దర్శకుడు శంకర్ మాట్లాడుతూ, 'అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా ఈ సినిమా ఉంటుంది. థియేటర్ నుంచి ఇంటికి వెళ్లే ప్రతీ ప్రేక్షకుడి మైండ్‌లో ఓ ఆలోచన పుడుతుంది. ప్రతీ ఒక్క టెక్నీషియన్ కోసం ఈ సినిమాను చూడొచ్చు. ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేస్తున్న సురేష్ బాబుకి థ్యాంక్స్' అని తెలిపారు.

'ఈ సినిమా నా జీవితంలో ఎంతో ముఖ్యమైంది. సమాజంలో ఉన్న కరప్షన్‌ను చూసి కోపం వస్తూనే ఉంటుంది. భారతీయుడు 2 అనేది ఓ యాంటీ వైరస్ లాంటిది. సమాజంలోని వైరస్‌ను తీసేందుకు శంకర్ తీసుకొచ్చిన అప్డేటెడ్ యాంటి వైరస్ ఈ మూవీ' అని హీరో సిద్ధార్థ్ చెప్పారు.

> తెలుగు ప్రేక్షకులే నన్ను స్టార్‌ను చేశారు. తెలుగులోనే నాకు క్లాసిక్ హిట్స్ ఉన్నాయి. ఇందులో సేనాపతి చెప్పే డైలాగ్స్ అన్నీ కూడా సమాజంలోంచి వచ్చినట్టే ఉంటాయి. రెండు వేళ్ల మడత పెట్టడం అంటే.. ఒకటి ఓటు వేసేది.. రెండోది మన బాధ్యతది చెప్పేది. సాంగ్, ఫైట్స్ ఉన్నాయా? అని డిస్ట్రిబ్యూటర్లు అడుగుతుంటారు. అవన్నీ ఇందులో ఉంటాయి. కానీ డిఫరెంట్‌గా ఉంటాయి. ఈ సినిమాలోని సందేశం అందరికీ చేరాలి.
>
> - కమల్‌హాసన్

సురేష్ బాబు మాట్లాడుతూ, 'ట్రైలర్ చూసిన వెంటనే శంకర్ నెంబర్ కనుక్కుని మెసేజ్ చేశాను. కమల్ హాసన్ మన ఇండియన్ సినిమా హద్దుల్ని చెరిపేస్తూ ముందుకు వెళ్తూనే ఉన్నారు. సోషల్ మెసేజ్ ఇస్తూ, ఎంటర్టైన్మెంట్ యాడ్ చేస్తూ తీసే సినిమాలు అద్భుతంగా ఉంటాయి. ఈ చిత్రాన్ని భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నాం' అని తెలిపారు.

మెప్పించే పేక మేడలు



'పేక మేడలు' సినిమాతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్నారు వినోద్ కిషన్. గతంలో 'నా పేరు శివ', 'అంధగారం', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాల్లో ఆయన నటించారు. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఎవరికి చెప్పొద్దు' సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకుని, ఇప్పుడు ఈ సినిమాతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు నిర్మాత రాకేష్ వర్రే. మంగళవారం ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ నెల 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ, 'ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే సంఘటనలకి దగ్గరగా ఈ సినిమాను చూపిస్తున్నాం. ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్‌తో పాటు ఎంటర్టైన్మెంట్‌ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు. 'వినూత్న రీతిలో క్యూఆర్ స్కాన్‌తో ప్రమోషన్ స్టార్ట్ చేసాం అది పెద్ద సక్సెస్ అయింది. ఇంకా సినిమా రిలీజ్ వరకు ఇలా వినూత్నంగా ప్రమోషన్స్ చేస్తూనే ఉంటాం. ఇదొక కామెడీ సినిమా మాత్రమే కాదు ఇందులో ఆడవారు మగవారికి ఇస్తున్న సపోర్ట్ గురించి ఒక కోర్ పాయింట్‌తో మంచి కాన్సెప్ట్ సినిమాని తీశాం. ఎంటర్టైన్మెంట్‌తో పాటు ఎమోషనల్‌గా కూడా ఉంటుంది' అని నిర్మాత రాకేష్ వర్రే చెప్పారు.

హీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ, 'తెలుగులో హీరోగా ఇది నా మొదటి సినిమా. నన్ను సెలెక్ట్ చేసుకున్న నా డైరెక్టర్ నీలగిరికి, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రేకి కృతజ్ఞతలు' అని తెలిపారు. 'ప్రేక్షకులు మా సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను' అని హీరోయిన్ అనూష కృష్ణ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

పేటియంలో మళ్లీ చైనా పెట్టుబడులు..!

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటియం పేమెంట్స్ విభాగంలో మళ్లీ చైనా సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. ఇందుకు ప్రభుత్వ ప్యానెల్ ఆమోదం తెలుపనుందని తెలుస్తోంది. పేటియం పేమెంట్‌లో రూ.50 కోట్లు (6 మిలియన్ డాలర్లు) పెట్టుబడులకు పొరుగు దేశంలోని ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు పేర్కొన్నట్లు రాయిటర్స్ తెలిపింది. దీనికి ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి క్లియరెన్స్ లభించాల్సి ఉందన్నారు. 2020లో ఇరు దేశాల మధ్య జరిగిన సరిహద్దు ఘర్షణ తర్వాత చైనా సంస్థల వ్యాపారాలపై భారత్ ఆంక్షలు విధించింది. మరోవైపు నిబంధనలు అతిక్రమించిన పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ చర్యలు తీసుకోవడంతో ఆ సంస్థ ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలోకి జారుకుంది. దీంతో పెట్టుబడుల కోసం మళ్లీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

తగ్గిన ట్రక్ అద్దెలు

- శ్రీరామ్ మొబిలిటీ రిపోర్ట్

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాది జూన్‌లో దేశంలోని పలు కీలక రూట్లలో ట్రక్కు అద్దెలు తగ్గాయని, మరికొన్ని చోట్ల యథాతథంగా నమోదయ్యాయని శ్రీరామ్ మొబిలిటీ బులిటెన్‌లో పేర్కొంది. ముంబయి-కోల్‌కత్తా, బెంగళూరు- ముంబయి రూట్లలో ట్రక్కు అద్దెలు వరుసగా 2.6 శాతం, 1.6 శాతం చొప్పున తగ్గాయని తెలిపింది. మరోవైపు వాడేసిన వాణిజ్య ట్రక్ ధరల్లో పెరుగుదల చోటు చేసుకుందని తెలిపింది. ఏడాదికేడాదితో పోల్చితే 31-36 టన్నుల విభాగంలో 43 శాతం, 1.5-2 టన్నుల విభాగంలో 38 శాతం పెరుగుదల నమోదయ్యిందని వెల్లడించింది.

ఆగస్ట్ 9న రుషిల్ డెకర్ స్టాక్ విభజన

న్యూఢిల్లీ : స్మాల్ క్యాప్ కంపెనీ రుషిల్ డెకర్ లిమిటెడ్ తన స్టాక్స్‌ను 1:10 నిష్పత్తిలో విభజించనున్నట్లు వెల్లడించింది. దీని రికార్డ్ తేదిని 2024 ఆగస్ట్ 9గా నిర్ణయిస్తూ ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌ను రూ.1 ముఖ విలువతో 10 స్టాక్స్‌గా విభజించనున్నట్లు ఆ సంస్థ ఎక్స్చేంజీలకు సమాచారం ఇచ్చింది. మంగళవారం ఆ కంపెనీ షేర్ 0.54 శాతం పెరిగి రూ.361.20 వద్ద ముగిసింది.

పీఎల్ అక్వా పీఎంఎస్‌లో 76శాతం రాబడి

ముంబయి : పీఎల్ అసెట్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన అక్వా పీఎంఎస్ అత్యుత్తమ పనితీరును కనబర్చుతుందని ఆ సంస్థ తెలిపింది. ఏడాదిలో తమ ఈ ఎంఎఫ్ 76 శాతం రాబడిని అందించినట్టు క్వాంట్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్ సీ ఫండ్ మేనేజర్ హెడ్ సిద్ధార్థ్ వోరా తెలిపారు. సరైన సమయంలో సరైన పెట్టుబడులు పెట్టడం ద్వారా నష్టాలను నియంత్రిస్తూ రాబడిని పెంచుకోవడమే అక్వా వ్యూహం లక్ష్యమన్నారు.

నేటి నుంచి సూత్రా ఎగ్జిబిషన్

హైదరాబాద్ : వచ్చే రాఖీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని సూత్రా ఆధ్వర్యంలో మూడు రోజుల సూత్ర ప్రదర్శన జరగనుంది. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో బుధవారం నుంచి దీన్ని ఏర్పాటు చేశారు. రాఖీ తీజ్ ప్రత్యేక సూత్ర ప్రదర్శనను జులై 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాఖీ తీజ్ కొరకు ప్రత్యేకమైన ఫ్యాషన్ దుస్తులు, పండుగ దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు తదితర ఉత్పత్తులను ప్రదర్శనకు ఉంటాయన్నారు. పలు మెట్రో నగరాలకు చెందిన వస్త్ర ఉత్పత్తులు, ఫ్యాషన్ యాక్సెసరీస్, గృహ అలంకరణ సామగ్రి, ఫర్నిషింగ్, కానుకలు, కళాఖండాలు తదితర సంస్థలతో కలిసి ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మహీంద్రా నుంచి మైలేజ్ గ్యారంటీ ట్రక్కులు



పూణె : మహీంద్రా ట్రక్ అండ్ బస్ డివిజన్ (ఎంటిబిడి) వాణిజ్య వాహన విభాగంలో గ్యారంటీ మైలేజీతో బీఎస్6 ఓబీడీ 2 శ్రేణి వాహనాలను విడుదల చేసింది.ఇవి అసమానమైన పనితీరు, విశ్వసనీయతను అందించేలా మహీంద్రా ట్రక్ శ్రేణి డిజైన్ చేయబడిందని ఆ కంపెనీ తెలిపింది. మహీంద్రా మైలేజీ గ్యారంటీ అంటే ఆయా విభాగాల్లో అత్యుత్తమ "ఫ్లూయిడ్ ఎఫీషియెన్సీ"గా పరిగణించవచ్చని పేర్కొంది.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

- బీఈడీ అర్హత కలిగిన టీచర్లకూ పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతులివ్వాలి : పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ 11,12 జీవోలను సవరించి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్‌ఎం పదోన్నతులకు అవకాశం కల్పించాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పీఎస్‌హెచ్‌ఎం పోస్టుల సంఖ్యను పదివేలకు పెంచాలని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలనీ, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను వర్తింపజేయాలని సూచించారు. 50 శాతం ఫిట్‌మెంట్ వర్తింపచేసేలా పీఆర్సీ-2023ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్వీసు నిబంధనలను వెంటనే ఇప్పించి ఎంఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతుల అవకాశం కల్పించాలని అన్నారు. ఎస్-ఎస్ఏ ఉద్యోగులందరికీ మినిమం టైంస్కేల్ వర్తింపజేయాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ వెంటనే వారి సొంత జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని చెప్పారు. గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోని గురుకులాల్లో సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి మోహన్‌రెడ్డి, పూల రవీందర్, పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ అధ్యక్షులు పి వెంకట్‌రెడ్డి, పత్రిక ప్రధాన సంపాదకులు ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

- ఉప సంఘం చైర్మెన్ భట్టి ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన
- ఉమ్మడి పది జిల్లాల్లో వర్క్ షాప్‌లు
- నేడు ఖమ్మం జిల్లాలో ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైతు భరోసా అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు విధి, విధానాలు రూపొందించాలని నిర్ణయించింది. ఇందుకుగాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మెన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు. సభ్యులుగా కమిటీని ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ నేటి నుంచి .. 23వ తేదీ వరకు పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో వరుసగా పర్యటించనుంది. పథకానికి సంబంధించి అన్ని జిల్లాల్లో ప్రజల అభిప్రాయాలు వినాలని ఆ సంఘం నిర్ణయించింది. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచే రైతు భరోసాకు నిధులు చెల్లిస్తామని పేరొంది. అందుకే ప్రజా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని భావిస్తోందని తెలిపింది. పాత పది జిల్లాల్లో వర్క్‌షాప్‌ల ద్వారా ప్రజల అభిప్రాయాలను మదించి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేయనుంది. ఈ క్రమంలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వర్క్‌షాపు నిర్వహించనున్నారు. 11న ఆదిలాబాద్, 12న మహబూబ్‌నగర్, 15న వరంగల్, 16న సంగారెడ్డి(మెదక్), 18. నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి జిల్లా వర్క్‌షాప్ నిర్విహించనున్నారు.

డబుల్ ధమాకాతో ఘరానా మోసం!

- సుమారు రూ.50 కోట్లు కొల్లగొట్టిన వైనం
- ఆందోళనలో బాధితులు
- బాధితులకు న్యాయం చేస్తాం : డీఎస్పీ గిరిబాబు

నవతెలంగాణ-చింతపల్లి



డబుల్ ధమాకా స్కీం పేరుతో కోట్లు కొల్లగొట్టారు. మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వరనగర్ గోడుకొండ్లలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. డబుల్ ధమాకా డబ్బుల స్కీంతో సుమారు రూ.50 కోట్ల వరకు వసూలు చేసినట్టు సమాచారం. ఇందుకు సంబంధించి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ గిరిబాబు విలేకర్లకు వివరాలు వెల్లడించారు. గుడిపల్లి మండల కేంద్రానికి చెందిన మదిని సంజయ్ రెడ్డి, కుమారుడు మదిని మనీష్‌రెడ్డి 20 సంవత్సరాల కిందట చింతపల్లి మండలంలోని మాల్ (గోడుకొండ్ల) వెంకటేశ్వర్‌నగర్‌కు వచ్చాడు. మనీష్‌రెడ్డి ఉన్నత చదువు చదువుకున్నాడు. నాలుగేండ్ల కిందట మనీష్ రెడ్డి 'మనీష్ ఎంటర్ ప్రైజెస్' పేరుతో ఆఫీసు ప్రారంభించాడు. నిరుద్యోగ యువతే లక్ష్యంగా రూ.100 పెట్టుబడి పెడితే, రూ.200 వస్తాయని, రూ.1000 పెట్టుబడి పెడితే రూ.2000 వస్తాయని, రూ.50 వేలు పెట్టుబడి పెడితే లక్ష రూపాయలు వస్తాయని, లక్ష పెట్టుబడి పెడితే రెండు లక్షల రూపాయలు వస్తాయని ప్రజలను నమ్మించాడు. డబుల్ ధమాకా పేరుతో ఆశ చూపించాడు. మొదట్లో పెట్టుబడి పెట్టిన వారికి చెప్పిన విధంగా డబ్బులు ఇచ్చాడు. దాంతో ప్రజల్లో నమ్మకం ఏర్పడటంతో గ్రామానికి ఒక ఏజెంట్‌ను పెట్టుకొని వారికి జీతం రూ.16,000 ఇచ్చాడు. చింతపల్లి మండలంలోని గ్రామాలే కాకుండా ఇతర మండలాలు, జిల్లాల్లోనూ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నాడు. వారి ద్వారా ప్రజల నుంచి పెట్టుబడి సేకరించేవాడు. డబుల్ ధమాకా మనీ ట్రాప్‌లో సామాన్యులే కాక.. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇలా సుమారు రూ.50 కోట్ల వరకు వసూలు చేశాడు. కొంతకాలంగా ఈ స్కీంకు దూరంగా ఉండి, ఇండ్లు, వాహనాలకు లోన్లు ఇస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేశాడు. ఈ క్రమంలో మనీష్‌రెడ్డి ఏడు నెలల నుంచి కార్యాలయానికి రాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. అనుమానం వచ్చిన బాధితులు ప్రతి రోజూ ఆఫీస్ చుట్టూ తిరుగుతూనే.. అతని కోసం వెతుకుతున్నారు. చివరకు మనీష్ రెడ్డి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి బాధితుల వేధింపులు తట్టుకోలేకపోతున్నానని లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇస్తామంటూ చెప్పి మోసం చేశాడని, స్టేషన్‌లో మాట్లాడటం కాదు.. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడదామని చెప్పారు. కానీ అందుకు మనీష్‌రెడ్డి ససేమీరా అనడంతో.. విచారణకు పోలీసులు రంగంలోకి దిగారు. మనీష్ ఎంటర్‌ప్రైజెస్ డబుల్ ధమాకా విషయంపై పూర్తి వివరాలు సేకరించారు. బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని డీఎస్పీ గిరిబాబు చెప్పారు. ఈ ఎంటర్‌ప్రైజెస్ పూర్తి వివరాలు సేకరించి.. నిందితులు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ బి.యాదయ్య తదితరులు ఉన్నారు.

కాళేశ్వరం న్యాయ విచారణ

- వెదిరె శ్రీరామ్‌కు పీసీ ఘోష్ కమిషన్‌నోటీసులు
- వచ్చే శుక్ర లేదాసోమవారాల్లో విచారణకు రావాలంటూ ఆదేశం
- పాత కార్యదర్శులకు కూడా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం న్యాయ కమిషన్ న్యాయ విచారణ వ్యవహారం వేగవంతమవుతున్నది. తాజాగా కమిషన్ చైర్మెన్ రిటైర్డ్ జస్టిస్ పీసీ ఘోష్ కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్‌కు మంగళవారం నోటీసులు జారీ చేశారు. కాళేశ్వరం వ్యవహారంలో ఆయన్ను విచారించాలని కమిషన్ నిర్ణయించింది. ఈనేపథ్యంలో వచ్చే శుక్ర లేదా సోమవారాల్లో విచారణకు రావాలని ఆదేశించింది. వెదిరే శ్రీరామ్ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు, మారిన తర్వాత కూడా కాళేశ్వరంతోపాటు ఆయా తెలంగాణ ప్రాజెక్టుల గురించి మీడియాలో మాట్లాడారు.

కేంద్ర జలశక్తి శాఖ సలహాదారుగా అధికారిక సమావేశాల్లో పాల్గొని మీడియాకు విషయాలు చెప్పారు. రాష్ట్రంలో సర్కారు మారిన తర్వాత కాళేశ్వరంలో విషయంలో కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో అంతర్గతంగా సేకరించిన సమాచారం మేరకు , వెదిరె శ్రీరామ్‌ను విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. అంతేగాక కాళేశ్వరం నిర్మాణ సమయంలో సాగునీటి శాఖ కార్యదర్శులుగా ఉన్న వారికి సైతం నోటీసులు ఇవ్వనున్నారు. వారి నుంచి కొంత సమాచారం సేకరించాలని కమిషన్ నిర్ణయించింది.

ఇదిలావుండగా మంగళవారం పలువురు ఇంజినీర్లను విచారించింది. బుధవారం విచారణకు రావాలంటూ మరో 20 మంది ఇంజినీర్లకు నోటీసులు జారీచేసింది. వీరిలో ఎక్కువగా పంపుహౌజ్‌కు చెందిన డిప్యూటీ డీఈలు ఉన్నట్టు సమాచారం.

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్-1 మెయిన్స్ ఉచిత కోచింగ్

- దరఖాస్తులకు ఈ నెల 19 వరకు అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీజీపీఎస్సీ గ్రూపు-1 మెయిన్స్ ఉచిత కోచింగ్‌ను హైదరాబాద్, ఖమ్మంలో ఇవ్వనున్నట్టు తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శిక్షణ ఈ నెల 22 నుంచి ప్రారంభమవుతుందనీ,75 రోజుల పాటు ఉంటుందని పేర్కొన్నారు. కోచింగ్ కాలంలో ప్రతి అభ్యర్థికి నెలకు రూ.5 వేల ఉపకారవేతనం ఇస్తామని తెలిపారు. గ్రూపు-1 మెయిన్స్‌కి అర్హత సాధించిన అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ www.tgbc-studycircle.cgg.gov.in ద్వారా ఈ నెల పదో తేదీ నుంచి 19 వరకు సమర్పించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి ఐదు లక్షల రూపాయల లోపు ఉండాలనీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. మరింత సమాచారం కోసం 040-24071178 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వైద్యవిద్య పట్ల సీఎం రేవంత్ నిర్లక్ష్యం

- 8 మెడికల్ కాలేజీలకు అనుమతులు నిరాకరించడం దారుణం :బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యవిద్యను ప్రోత్సహించడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఎనిమిది మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులు నిరాకరించిందని తెలిపారు. ఒక్కో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.300 కోట్ల చొప్పున వెచ్చించి మౌలిక సదుపాయాలు కల్పించిందని గుర్తుచేశారు. వాటికి సకాలంలో బోధనా సిబ్బంది ని నియమించకుండా తాత్సారం చేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. పేద విద్యార్థులు వైద్య విద్య అందేలా అనుమతులు సాధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందు కోసం అధికారుల బృందాన్ని ఢిల్లీకి పంపాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల అనుమతుల నిరాకరణ రాష్ట్రానికి జరిగిన అవమానంగా భావిస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కూడా మెడికల్ కళాశాలల అనుమతులను పట్టించుకోలేదని విమర్శించారు. వరంగల్ లో ప్రతిష్టాత్మక హెల్త్ సిటీ నిర్మాణం పై కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. సీఎం రేవంత్, మంత్రుల ప్రకటనలకు భయపడి హెల్త్ సిటీ కాంట్రాక్టర్ పనులను విడిచి పెట్టి పారిపోయారని తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా గాంధీభవన్

హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌తో సహా పలు జిల్లాల కాంగ్రెస్ కార్యాలయాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆరోపించారు. నిబంధనల మేరకు భూకేటాయింపులు జరిగి, నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాలను కూలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యాలయాలను వాణిజ్యపరంగా వాడుకుంటున్నారనీ, వాటిలో కల్యాణ మండపాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆ చిట్టాను బయటికి తీస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు 60 లక్షల కార్యకర్తల సైన్యం ఉందని గుర్తు చేశారు. తమ పార్టీ కార్యాలయాల జోలికి వస్తే తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

ఉపాధి లేకుండా చేయడమే మోడీ లక్ష్యం : ఖర్గే

న్యూఢిల్లీ : యువతకు ఉపాధి లేకుండా చేయడమే మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. నిరుద్యోగంపై వెలువడిన పలు సర్వేలను ఉదహరిస్తూ బిజెపిపై ఆయన మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా కోట్లాది మంది యువకుల కలలను చిన్నాభిన్నం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. దేశంలో ప్రస్తుత నిరుద్యోగ రేటు 9.2 శాతానికి చేరిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) నివేదిక పేర్కొంది. ఐఎల్‌ఓ నివేదిక ప్రకారం.. దేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం యువత ఉన్నారు. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం.. 2012-2019 మధ్య సుమారు 7 కోట్ల మంది యువత శ్రామిక శక్తిలో చేరారని, ఉపాధిలో సున్నా వృద్ధి -0.01 మాత్రమేనని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని 25 ఏళ్లలోపు గ్రాడ్యుయేట్లలో 42.3 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని ఖర్గే 2023 అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ నివేదికను ప్రస్తావించారు. భారతదేశంలో ఏడాదికి 1.2 కోట్ల ఉద్యోగాలు అవసరం. 7 శాతం జిడిపి వృద్ధి కూడా యువతకు తగినంతగా ఉద్యోగాలను సృష్టించదని, మోడీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో సగటున 5.8 శాతం జిడిపి వృద్ధి రేటు మాత్రమే సాధించిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ప్రైవేట్ సెక్టార్, స్వయం ఉపాధి లేదా అసంఘటిత రంగం ఏదైనా మోడీ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉపాధి లేకుండా చేయడమేనని ఖర్గే విమర్శించారు.

ఆన్‌లైన్ కొనుగోలులో ఆశాభంగం

- ఫోన్‌కు బదులుగా బెల్ట్..

నవతెలంగాణ-నవీపేట్



ఆన్‌లైన్ షాపింగ్ అలవాటు పట్నాల నుంచి పల్లెటూర్లకూ పాకింది. ఆన్‌లైన్ షాపింగ్‌ల మోజులో పలువురు అమాయకులు నిలువునా మోసపోతున్నారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని శివతండాకు చెందిన మెగావత్ జీవన్ నాయక్ 15 రోజుల క్రితం 'ఆశా కలెక్షన్' పేరుతో ఉన్న ఆన్‌లైన్ నుంచి రూ.5000 విలువగల మొబైల్ ఫోన్ ఆర్డర్ ఇచ్చాడు. పోస్టు ద్వారా మంగళవారం ఇంటికి రాగా నగదు చెల్లించి ఆర్డర్ తీసుకొని తెరిచి చూడగా అందులో బెల్ట్ ఉంది. కూలీ నాలి చేసుకొని రూపాయి రూపాయి పోగుచేసుకొని కష్టపడి సంపాదించిన సొమ్మును ఆన్‌లైన్ వ్యాపారస్తులు దోచుకున్నారని బాధితుడు వాపోయాడు. పోలీసులు స్పందించి ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగదారులకు అందుబాటులో వుండండి

- ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూ, వినియోగదారులకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలనీ, వారి ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని ఇంధనశాఖ కార్యదర్శి సెక్రటరీ రోనాల్డ్ రోస్ విద్యుత్ పంపిణీ సంస్థల అధికారులకు చెప్పారు. మంగళవారంనాడాయన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీతోపాటు చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో సమావేశమయ్యారు. సర్కిళ్ల వారీగా సమీక్షలు నిర్వహించారు. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించాలనీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వినియోగదారులతో సమావేశమై, వారి నుంచి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు స్వీకరించాలని చెప్పారు. సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి, వినియోగదారులతో గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు.

నేడే డీసెట్

- 17,655 మంది దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2024-26 బ్యాచ్ ప్రవేశాల కోసం డీసెట్-2024 ప్రవేశ పరీక్ష బుధవారం ఆన్‌లైన్‌లో జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 17,655 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం రెండు విడతల్లో రాతపరీక్షలు జరుగుతాయి. మొదటి విడతలో తెలుగు మాధ్యమం అభ్యర్థులకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 9.45 గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత గేట్లు మూసేస్తారు. రెండో విడతలో ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమం అభ్యర్థులకు మధ్యాహ్నం మూడు నుంచి ఐదు గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. మధ్యాహ్నం 2.45 గంటల వరకే అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత గేట్లు మూసేస్తారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని అధికారులు సూచించారు.

నేతన్నలకు ఉపాధి కల్పించండి

- ఇప్పటికే పది మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు రద్దు చేయడంతో ఇప్పటికే పది మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని వాపోయారు. ప్రభుత్వం ఆనాలోచిత నిర్ణయాలను వీడి చేనేతను బతికించాలని విన్నవించారు. బతుకమ్మ ఆర్డర్లు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆయన ఎక్స్‌వేదికగా పంచుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏటా రూ. 350 కోట్ల బడ్జెట్‌తో బతుకమ్మ, రంజాన్, క్రిస్ మస్ సందర్భంగా కోటి చీరలను పంపిణీ చేసేదని గుర్తుచేశారు. దీంతో నేతన్నలు, అనుబంధ కార్మికులు ఉపాధి పొందే వారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. బీఆర్ఎస్ మీద కక్షతో నేతన్నల ఉసురు తీయవద్దని వేడుకున్నారు.

డీఎస్సీ అభ్యర్థులపై అక్రమ కేసులా?

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం
- కాంగ్రెస్‌ను ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా...
- వాయిదా వేసి పోస్టులు పెంచకుంటే ఉద్యమం తప్పదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీఎస్సీ రాతపరీక్షలను వాయిదా వేయాలంటూ కోరుతున్న అభ్యర్థులను అరెస్టు చేయడం, అక్రమ కేసులను నమోదు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ చాతగాని తనాన్ని ప్రశ్నించడమే వారు చేసిన నేరమా?అని మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి మోకా వస్తే అభ్యర్థులను ఇంత ధోకా చేస్తారా?అని అడిగారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి ఇప్పుడు దగా చేస్తారా?అని నిలదీశారు. మొదటి క్యాబినెట్‌లోనే 25 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ అని మాట ఇచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా అది ఏమైందని ప్రశ్నించారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆవేదన వినపడటం లేదా?అని నిలదీశారు. ఉస్మానియా విద్యార్థులన్నా, నిరసనలు తెలిపే విద్యార్థులన్నా సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకంత కోపమని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఉస్మానియా విద్యార్థులను పోలీసులతో అణచివేస్తున్నారని పేర్కొన్నారు. అన్యాయంగా అరెస్టు చేసి అక్రమ కేసులను బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన అంటే ఇదేనా?అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను భుజాన వేసుకుని మోసిన మేధావులు ఇప్పుడెమంటారని తెలిపారు. డీఎస్సీ వాయిదా వేయాలనీ, పోస్టులను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వైద్యం వికటించి బాలుడు మృతి

- నాలుగు రోజులుగా డెంగ్యూతో బాధపడుతున్న వైనం
- చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి ఆస్పత్రిలో ఘటన
- ఆస్పత్రి ఎదుట తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన
- న్యాయం చేయాలని డిమాండ్

నవతెలంగాణ-చేవెళ్ల



వైద్యం వికటించి ఓ బాలుడు మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని పట్నం మహేందర్‌రెడ్డి జనరల్ ఆస్పత్రిలో మంగళవారం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం చన్‌వెళ్లి గ్రామానికి చెందిన కుర్వ శ్రీనివాస్, సంతోషా దంపతులకు మణీశ్వర్(11), వర్షిత్.. ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, వారిద్దరికీ నాలుగు రోజుల క్రితం జ్వరం రావడంతో ఆస్పత్రికి తీసుకురాగా, డెంగ్యూ అని తేలడంతో వెంటనే ఆస్పత్రిలో చేర్చారు. ఈ క్రమంలో మంగళవారం మణీశ్వర్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మరో బాలుడు ఆరోగ్యంగానే ఉన్నాడు. మణీశ్వర్ మృతితో తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

ఆస్పత్రి ఎదుట ఆందోళన

బాలుడు మణీశ్వర్ మృతితో ఆస్పత్రి ఎదుట మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే వైద్యం వికటించి బాలుడు మృతి చెందాడని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని, బాలుని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు మద్దతు తెలిపిన ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బాలునికి అందిన వైద్యంపై వైద్య సిబ్బంది స్పందించాలని, ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఉద్యోగాలివ్వాలా? వాయిదా వేయాలా?

- కేటీఆర్ స్పష్టం చేయాలి : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వమంటారా? పరీక్షలు వాయిదా వేయమంటారా? ఏదో స్పష్టంగా చెప్పాలంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఏ పరీక్ష ఎప్పుడు పెట్టాలో అసలు మీకు క్లారిటీ ఉందా..? అని నిలదీశారు. గతానికి ఇప్పటికీ పోస్టులు పెంచింది నిజమా? కాదా? చెప్పాలని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు 5,500 డీఎస్సీ పోస్టులు ఇస్తే, కాంగ్రెస్ సర్కారు 11వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం నిజం కాదా? అని ప్రశ్నించారు. పదేండ్లలో ఒక్క గ్రూప్ వన్ కూడా పరీక్ష నిర్వహించలేదనీ, ఏ పరీక్ష నిర్వహించినా పేపర్ లీకులే అయ్యాయని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా మిగతా డీఎస్సీ పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

బెట్టింగ్‌లో కాలేజీ ఫీజు డబ్బులు

- రైలు కిందపడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-ఘట్కేసర్

కాలేజీలో కట్టాల్సిన ఫీజు డబ్బులను బెట్టింగ్‌లో పోగొట్టుకున్న బీటెక్ విద్యార్థి మనస్తాపంతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన కొండూరు శ్రీనివాస్ కుమారుడు నితిన్(21) పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లో ఓ ప్రయివేటు హాస్టల్‌లో ఉంటూ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కళాశాల ఫీజు చెల్లించాలని తల్లిదండ్రులు రూ. లక్షా 30 వేలను నితిన్‌కు పంపించారు. అయితే, నితిన్ ఫీజు చెల్లించకుండా ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్నాడు. అనంతరం అటు కళాశాలకు వెళ్లకుండా, పోగొట్టుకున్న డబ్బుల గురించి తల్లిదండ్రులకు చెప్పకుండా తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో మంగళవారం నితిన్ ఘట్కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని యంనంపేట్ సమీపంలో ఖాజీపేట్ నుంచి సనత్‌నగర్ వైపు వస్తున్న గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతని వద్ద లభించిన సెల్‌ఫోన్ ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

కృష్ణా బేసిన్ ప్రాజెక్టులపై 'సుప్రీం'లో విచారణ

- ఆగస్టు 20కి వాయిదా



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకువచ్చే అంశంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి, ఇతర అవసరాలకు అనుమతులు లేకుండా నీటిని వినియోగిస్తున్న విషయమై ఆంధ్రప్రదేశ్ గతంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ సర్కారు ఇచ్చిన జీవో 34ను కొట్టివేయాలని కోరింది. ఆ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసి నేతృత్వంలోని ధర్మాసం మంగళవారం విచారించింది. ఈ విషయంపై కేంద్రం నుంచి తగిన ఆదేశాలు తీసుకుని తాజాగా అఫిడవిట్ దాఖలు చేస్తామని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటియా కోర్టుకు తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధిలోకి తేవడం తమకు సమ్మతమేనని ఆంధ్రప్రదేశ్ గతంలోనే చెప్పింది. ఇదే అంశంపై తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకత వ్యక్తం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు ప్రభుత్వాల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఇరు రాష్ట్రాల న్యాయవాదులు తమ వాదనల సందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. రాష్ట్రాలవారీగా నీటి కేటాయింపుల అంశంపై ట్రిబ్యునల్ విచారణ జరుగుతున్న తరుణంలో ప్రాజెక్టులను కృష్ణాబోర్డుకు అప్పగించలేమని తెలంగాణ తరపు న్యాయవాది ధర్మాసనానికి తన వాదన వినిపించారు. కాగా నోటిఫికేషన్ జారీ చేయడానికి కొన్ని సాంకేతిక కారణాలు ఉన్నాయని కేంద్రం(కేఆర్ఎంబీ) తరపు అదనపు సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి తగిన ఆదేశాలు, సూచనలు తీసుకోవాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. ఆలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది.

డ్రయినేజీ క్లీన్ చేస్తూ..

- మున్సిపల్ కార్మికుడు మృతి
- పీఎఫ్, బీమా కట్టని మున్సిపల్ అధికారులు
- నష్టపరిహారం చెల్లించాలంటూ సీఐటీయూ డిమాండ్



నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

చెత్తను తొలగించేందుకు డ్రయినేజీలోకి దిగి ప్రమాదవశాత్తు మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో వెలుగులోకి వచ్చింది. టౌన్ సీఐ కృష్ణ, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడకు చెందిన తాళ్ల గంగాధర్ (35) బాన్సువాడ గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలో 14 సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్నాడు. సోమవారం మహేశ్వరి టాకీస్ ఎదుట ఉన్న డ్రయినేజీ గుంతలోకి క్లీనింగ్ చేసేందుకు దిగి బయటకు రాలేదు. పనికి వెళ్లిన ఆయన ఇంకా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు మంగళవారం పోలీసులకు సమాచారం అందించారు. ఆయన విధులు నిర్వహించిన ప్రదేశాన్ని పరిశీలించగా.. గంగారం మృతి చెంది కనిపించాడు. దాంతో మున్సిపల్ కార్మికులు అక్కడికి చేరుకొని అధికారులకు సమాచారం అందించారు. మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా లేకపోవడంతో.. కార్మికుల ప్రాణాలకు విలువలేకుండా పోయిందని, మృతిచెందిన కార్మికునికి నష్టపరిహారం చెల్లించాలంటూ డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు ఖలీల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. స్పందించిన అధికారులు నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బాన్సువాడ టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

పాముకాటుతో చిన్నారి మృతి

- చికిత్స పొందుతున్న ఆమె తాత




నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పాము కాటు వేయడంతో చిన్నారి మృతి చెందింది. ఆమె తాత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషాదకర ఘటన కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని జోడు వైష్ణవి (7), తన తాత శంకరయ్యతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇంట్లోకి చొరబడ్డ పాము.. మొదట వైష్ణవిని కాటువేసింది. గమనించిన తాత మనమరాల్ని దగ్గరికి తీసుకోగా తాత శంకరయ్యను కూడా కాటు వేసింది. వీరి అలికిడితో లేచిన కుటుంబ సభ్యులు ఇద్దరిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎల్లారెడ్డిపేట్‌కు తరలించగా అప్పటికే వైష్ణవి మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. తాత చికిత్స పొందుతున్నట్టు ఎస్ఐ తెలిపారు. సంగమేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో కామాంధుడు

లైంగిక దాడికి యత్నం.. రైలు నుంచి పడి యువతికి గాయాలు





చిట్యాల: విశాఖ ఎక్స్‌ప్రెస్ రైల్లో కామాంధుడి చర్య కలకలం రేపింది. మద్యం మత్తులో ఓ యువకుడు ప్రయాణికురాలిపై లైంగిక దాడికి యత్నించిన ఘటనతో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ ఘటనలో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ నుంచి భువనేశ్వర్ వెళ్లే విశాఖ ఎక్స్‌ప్రెస్ మంగళవారం రాత్రి 7గంటలకు మిర్యాలగూడ స్టేషన్‌కు చేరుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే రైలు వేగం తగ్గింది. అదే సమయంలో ఎస్-2 బోగీలో ప్రయాణిస్తున్న ఓ మహిళ వాష్‌రూమ్ నుంచి తన సీటు వద్దకు వెళ్తుండగా డోర్ వద్ద మద్యం మత్తులో ఉన్న ఒడిశాకు చెందిన బిశ్వాస్.. ఆమె నడుము పట్టుకుని కిందకు లాగాడు. ఈ క్రమంలో ప్రయాణికురాలు రైలు నుంచి కిందపడిపోయింది. కొద్ది దూరం వెళ్లిన తర్వాత బిశ్వాస్ కూడా రైలు నుంచి కిందపడ్డాడు.

తండా వద్దకు వెళ్లి..

గాయపడిన బాధితురాలు సమీపంలోని తండా వద్దకు నడుచుకుంటూ వెళ్లి స్థానికులకు విషయం చెప్పింది. వారు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రైల్వే ఎస్ఐ పవన్ కుమార్‌రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకొని మహిళను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. రైలు పట్టాలపై కొంత దూరంలో మద్యం మత్తులో పడి ఉన్న బిశ్వాస్‌ను మరో అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె శ్రీకాకుళం జిల్లాలో ఓ ప్రయివేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్టు సమాచారం.

రూ.5.40లక్షల కోట్లతో రుణ ప్రణాళిక

- బ్యాంకులు వ్యవసాయానికి ఊతమివ్వాలి
- కౌలురైతులకు రుణాలు
- ఐదు అంశాలపై సబ్‌కమిటీ : ఎస్ఎల్‌బిసి సమావేశంలో ఏపీ సీఎం



బ్యాంకర్ల రాష్ట్రస్థాయి సమావేశంలో సిఎం చంద్రబాబుకు పూలమొక్క అందిస్తున్న యూనియన్ బ్యాంకు ఇడి సంజయ్‌రుద్ర

అమరావతి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 5.40 లక్షల కోట్ల రూపాయలతో రుణ ప్రణాళికను రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం (స్టేట్ లెవల్ బాంకర్స్ కమిటీ -ఎస్ఎల్‌బిసి) ఆమోదించింది. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన ఎస్ఎల్‌బిసి సమావేశంలో ఈ మేరకు రూపొందించిన రుణ ప్రణాళికను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి బ్యాంకులు ఊతమివ్వాలని అన్నారు. అదే విధంగా కౌలు రైతులకు సులభంగా అందాలని చెప్పారు. బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారని, వాటిని నెరవేర్చేందుకు తాము అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చర్యలకు బ్యాంకులు చేయూత నివ్వాలని కోరారు. వ్యవసాయ రంగంలో సాగు ఖర్చులను తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కౌలు రైతులకు రుణాల విషయంలో ఉన్న ఆంక్షలను తొలగించాలన్నారు. సంపద సృష్టించే రంగాలకు ప్రోత్సాహం ఇచ్చే అంశంపై బ్యాంకులు ఫోకస్ పెట్టాలన్నారు. డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి మూడు రాష్ట్రాల్లో ఒకటిగా ఉందని, రానున్న రోజుల్లో నెంబర్1గా నిలిచే ప్రణాళికలు అమలు చేయాలన్నారు. డిజిటల్ చెల్లింపులను బ్యాంకులు కూడా ప్రోత్సహించాలన్నారు. ఫలితంగా అవినీతి తగ్గుతుందని, ప్రొడక్టవిటీ పెరుగుతుందని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రాధాన్యత అంశాలకు సంబంధించి ప్రభుత్వ అధికారులు, బ్యాంకర్లతో కలిసి ఒక సబ్‌కమిటీని వేయనున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల విషయంపైన సబ్ కమిటీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

యువత స్కిల్ పెంచడంపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని స్కిల్ డెవలప్‌మెంట్‌కు తీసుకోవాల్సిన చర్యలపై సబ్ కమిటీ స్టడీ చేయాలని సిఎం సూచించారు. సంపద సృష్టించే జీఎస్‌డిని పెంచే రంగాలకు బ్యాంకుల ప్రోత్సాహం అవసరమన్న దానిపైన ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో సబ్ కమిటీ చర్చించాలన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ హార్టికల్చర్, ఆక్వా కల్చర్‌కు బ్యాంకులు రుణాలిచ్చి ప్రోత్సహించాలన్నారు.

నేటి నుంచి నాటో కూటమి యుద్ధ సమావేశాలు

- ఉక్రెయిన్‌పైనే ప్రధాన దృష్టి
- నిరసనలు తెలియచేసిన ప్రజలు

వాషింగ్టన్ : అధ్యక్షుడు జో బైడెన్ ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు నాటో యుద్ధ సమావేశాలు వాషింగ్టన్‌లో జరుగుతున్నాయి. ఈ సదస్సులో ప్రత్యేకించి ఉక్రెయిన్‌పై తమ ఆలోచనలను నాటో కూటమి చర్చించనుంది. సమీప భవిష్యత్తు వరకు రష్యాను యుద్ధంలో కొనసాగించాలని నాటో భావిస్తోంది. అందుకే చర్చలకు వెళ్లరాదని ఇప్పటికే ఉక్రెయిన్‌కు నాటో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆది, సోమవారాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చి నిరసనలు, ఆందోళనలు తెలియచేశారు. వాషింగ్టన్‌లో జరిగిన నిరసనలు, ప్రదర్శనలు చూస్తుంటే ఉక్రెయిన్ యుద్ధం పట్ల, ఇంకా ఇతర అనేక అంశాల పట్ల ప్రజాభిప్రాయం ఎలా వుందో అర్థమవుతోంది. కాగా, ఉక్రెయిన్ యుద్ధానికి స్వస్తి చెప్పేందుకు తక్షణమే చర్చలు జరగాలని 68శాతం మంది అమెరికన్లు కోరుకుంటున్నారని ఇటీవలే ఎకనామిస్ట్ పోల్‌లో వెల్లడైంది. నాటో 75వ వార్షికోత్సవం పేరుతో కూటమి ఈ సమావేశాలు జరుపుతున్నప్పటికీ వారి అసలు లక్ష్యం ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని కొనసాగించేలా చూడడమే. ఈ పరిస్థితుల్లో 6వ తేదీన వాషింగ్టన్ డిసిలో రోజంతా నిరసనలు, ఆందోళనలు కొనసాగగా, 7న తేదీన నాటో సమావేశం జరిగే వైట్‌హౌస్ వద్ద నిరసనలు జరిగాయి. వివిధ గ్రూపులకు చెందిన వారుఈ నిరసనల్లో పాల్గొన్నారు. గురువారం మధ్యాహ్నం ఉక్రెయిన్‌పై సమావేశం వుంటుందని దీనికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా హాజరవుతారని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బే వైట్‌హౌస్ పత్రికా సమావేశంలో తెలియచేశారు. ఉక్రెయిన్‌కు మద్దతును, సాయాన్ని పెంచడానికి ఈ వారాంతంలో నాటో కూటమి దేశాలు పలు ప్రకటనలు చేస్తాయని కిర్బే తెలిపారు.

రెండు రోజుల తరువాత...

- ముంబయి బిఎండబ్ల్యూ కేసులో నిందితుడు మిహిర్ షా అరెస్టు

ముంబయి : మహారాష్ట్ర రాజధాని ముంబయిలో బిఎండబ్ల్యూ కారుతో ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కేసులో రెండు రోజుల గాలింపు తరువాత నిందితుడు మిహిర్ షాను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ నెల 7న ముంబయిలోని వర్లీ ప్రాంతంలో బిఎండబ్ల్యూ కారుతో మిహిర్ షా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో కావేరి నఖవా అనే మహిళ మృతి చెందగా, ఆమె భర్త ప్రదీప్ నఖవా తీవ్రంగా గాయపడ్డారు. మహారాష్ట్రంలో అధికారంలో ఉన్న శివసేన (ఏక్‌నాథ్ షిండే) ఉప నాయకుడు రాజేష్ షా కుమారుడైన మిహిర్ షా ఈ ప్రమాదం జరిగిన తరువాత పారిపోయాడు. అతన్ని మంగళవారం పాల్‌గఢ్ జిల్లాలోని ముంబయి-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై విరార్ ఫటా ప్రాంతంలో అరెస్టు చేశారు. తరువాత అతన్ని వర్లీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రెండు రోజుల తరువాత మిహిర్ షాను పోలీసులు అరెస్టు చేయడం అతనిపై నమోదైన డ్రంక్ డ్రైవింగ్ కేసును బలహీనపర్చడానికే అని ఎన్‌సిపి (శరద్‌పవార్) నాయకులు, రాష్ట్ర మాజీ హోం మంత్రి అనిల్ దేశ్‌ముఖ్ విమర్శించారు. 'బార్‌లో కూర్చొని అల్కహాల్ తాగిన తరువాత తన కారును నడిపి ద్విచక్రవాహనాన్ని మిహిర్ షా ఢీకొట్టాడని అందరికి తెలుసు. రెండు రోజుల తరువాత అతన్ని అరెస్టు చేశారు. ఇప్పుడు అల్కహాల్ పరీక్ష చేస్తే నెగిటివ్ వస్తుంది' అని దేశ్‌ముఖ్ చెప్పారు.

కాగా, ఈ కేసులో రాజేష్ షాను కూడా పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. సోమవారమే బెయిల్‌పై బయటకు వచ్చారు.

మరోవైపు, శనివారం రాత్రి మిహిర్‌షా, అతన్ని స్నేహితులు మద్యం సేవించిన జూహులోని వైస్ గ్లోబల్ తపస్ బార్‌ను మహారాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంగళవారం సీల్ చేసింది. బార్ యజమాని, సిబ్బందిని విచారించింది. రాష్ట్రంలో మద్యం సేవించడానికి చట్టబద్ధమైన వయస్సు 25 కాగా, పోలీసు రికార్డుల ప్రకారం షా వయస్సు 23 ఏళ్ల మాత్రమే.

కావాలనే ఆహారం అందనివ్వడం లేదు

హమాస్ విమర్శ

- కాల్పుల విరమణ జరగాల్సిందే : 56శాతం మంది ఇజ్రాయిలీల మనోగతం



గాజా : ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొంటూ దిక్కుతోచని స్థితిలో పడిన గాజా ప్రజలకు ఆహారం, మానవతా సాయం అందకుండా చేయడం ఘోరమైన నేరమని హమాస్ వ్యాఖ్యానించింది. ఇప్పటికి 64 రోజుల నుండి గాజా తీర ప్రాంతంలోకి ఎలాంటి సాయం అనుమతించలేదని హమాస్ పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. బలవంతంగా ఆకలి చావులకు గురి చేయాలన్నది ఇజ్రాయిల్ యుద్ధ లక్ష్యంగా వుందని విమర్శించింది. కరేమ్ షాలమ్ సరిహద్దు క్రాసింగ్ వద్ద సహాయాన్ని ఇజ్రాయిల్ సెటిలర్లు ధ్వంసం చేసి, దగ్ధం చేశారని, అది పాలస్తీనియన్లకు చేరకుండా అడ్డుకోవాలన్నదే వారి వ్యూహమని హమాస్ ప్రకటన పేర్కొంది. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుసరిస్తున్న క్రిమినల్ విధాన ఫలితమే గాజాలో ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో పెరుగుతున్న ఆహార సంక్షోభమని ఆ ప్రకటన విమర్శించింది.

29మంది మృతి

నుస్రత్ శరణార్థ శిబిరంలో తెల్లవారుజామున జరిగిన దాడిలో 17మంది మరణించారని గాజా మీడియా కార్యాలయం పేర్కొంది. తొలుత 7గురే మరణించారని భావించినా, తర్వాత ఆ సంఖ్యను సవరిస్తూ ప్రకటన చేసింది. మృతుల్లో 14మంది మహిళలు, పిల్లలు వున్నారని తెలిపింది. దీంతో కేవలం కొద్ది గంటల వ్యవధిలో సెంట్రల్ గాజాలో మరణించిన వారి సంఖ్య 29కి చేరింది. బుర్జి శరణార్థ శిబిరంపై జరిగిన మరో దాడిలో ఐదుగురు పిల్లలతో సహా 9మంది మరణించారు. పిల్లలు వీధిలో ఆడుకుంటుండగా జరిగిన బాంబు దాడిలో వారు ప్రాణాలు కోల్పోయారు. సెంట్రల్ గాజాలోని నుస్రత్ శిబిరంలో గల స్కూలు సముదాయంపై తమ యుద్ధ విమానాలు దాడి చేశాయని ఇజ్రాయిల్ మిలటరీ తెలిపింది. ఈ ఊచకోత, హత్యలు ఇలానే కొనసాగితే విపత్కర పర్యవసానాలు వుంటాయని హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియె హెచ్చరించారు.

ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 38,243మంది మరణించగా, 88,243మంది గాయపడ్డారు.

కాల్పుల విరమణ జరగాలి

బందీలందరినీ విడుదల చేసి, సమగ్రంగా కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా యుద్ధానికి స్వస్తి పలకాలని మెజారిటీ ఇజ్రాయిలీలు అంటే 56శాతంమంది అభిప్రాయపడుతున్నారు. గాజా నుండి ఇజ్రాయిల్ బలగాలు పూర్తిగా వైదొలగాలని కోరుతున్నారు. ఇజ్రాయిల్ డెమోక్రసీ ఇనిస్టిటూయాట్ నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రస్తుత తరహాలోనే యుద్ధాన్ని కొనసాగించడం సరైదని పది శాతం మంది అభిప్రాయపడ్డారు. మరో పది శాతం మంది ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు

మొయినాబాద్‌లో ముజ్రా పార్టీ

- అర్ధరాత్రి ఫామ్‌హౌస్‌లో అర్ధ నగ్న నృత్యాలు
- పక్కా సమాచారంతో ఎస్‌ఓటీ పోలీసుల దాడి
- ఏడుగురు యువకులు, నలుగురు యువతుల అరెస్టు



నవతెలంగాణ-మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా మొయి నాబాద్ మండలంలోని సురంగల్ గ్రామ పరిధిలోని నజీబ్‌నగర్ శివారులోని ఓ ఫామ్‌హౌస్‌లో సోమవారం అర్ధరాత్రి ముజ్రా పార్టీ నిర్వహించారు. నగరానికి చెందిన రెహాన్ సిద్దార్థ్‌చౌహన్ అనే వ్యక్తి ఆధ్వర్యంలో ఈ పార్టీ జరిగింది. పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేసి పార్టీని భగ్నం చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను మొయి నాబాద్ సీఐ పవన్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. రెహాన్ సిద్ధార్థ్ చౌహన్ భార్య ప్రయివేట్ ఆర్కె స్ట్రాలో సింగర్‌గా పని చేస్తోంది. తనతో కలిసి పనిచేస్తున్న ఢిల్లీకి చెందిన నలుగురు అమ్మాయిలతో ఈ పార్టీకి ప్లాన్ చేశారు. ఈ పార్టీలో ఏడుగురు యువకులు సైతం పాల్గొన్నారు. ముజ్రా పార్టీలో అర్ధనగ్న నృత్యాలు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించారు. సమా చారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి, పార్టీలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకున్నారు. రెహాన్ సిద్ధాంత్ తోపాటు ఆరు గురు యువకులు, నలుగురు యువతులను అరెస్టు చేశారు. వీరి నుంచి 14 మొబైల్ ఫోన్లు, మద్యం బాటిల్స్, ఇన్నోవా, షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను మొయి నాబాద్ పోలీసు లకు అప్ప గించారు. మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి పార్టీ నిర్వహిం చడం ఇదే మొదటి సారి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

ఇద్దరు జర్నలిస్టులపై ఎఫ్ఐఆర్‌ను ఖండించిన మీడియా సంస్థలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో ఒక ముస్లిం వ్యక్తిపై జరిగిన మూకదాడి గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు ఇద్దరు జర్నలిస్టులతో సహా ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని వివిధ మీడియా సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ నెల 5న షామ్లీ జిల్లాలోని జలలాబాద్ పట్టణంలో దొంగతనం చేశాడనే ఆరోపణలతో ఖురేషి అనే స్క్రాప్ వర్కర్‌పై మూకదాడి జరిగింది. ఈ దాడిలో కొట్టిన దెబ్బలతో ఖరేషి మరణించాడు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ కూడా నమోదయింది. ఈ మూక దాడి గురించి జర్నలిస్టులు జాకిర్ అలీ త్యాగి, వసీం అక్రమ త్యాగి, మరో ముగ్గురు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మరణించిన ఖురేషి ఫోటోను, ఖురేషి కుటుంబ సభ్యులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను, దాడిలో పాల్గొన్న కొంత మంది వ్యక్తుల పేర్లను పోస్టు చేశారు. దీంతో వీరిపై ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నూతన క్రిమినల్ చట్టాల్లోని సెక్షన్ 196 (వివిధ గ్రూపుల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం), సెక్షన్ 353 (ప్రజల మధ్య విభజనకు కారణమయ్యే ప్రకటనలు చేయడం) కింద పోలీసులు అభియోగాలను మోపారు. దీనిని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా, ఇండియన్ వుమెన్స్ ప్రెస్ కార్ప్స్, డిజిపియుబి తీవ్రంగా ఖండించాయి. ఈ ఎఫ్ఐఆర్‌తో క్రిమినల్ చట్టాలను దుర్వినియోగం చేశారని విమర్శించాయి. ఈ మేరకు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. అందుబాటులో ఉన్న సమాచారాన్ని నివేదించడం, పంచుకోవడం తప్పుకాదని తెలిపాయి. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) కింద ఇలాంటి ఏకపక్ష ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)ను నేరుగా ఉల్లంఘించడం, జర్నలిస్టులను బెదిరించడంతో సమానమని విమర్శించాయి. ఇద్దరు జర్నలిస్టులపై తక్షణమే ఎఫ్ఐఆర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.

ఫాదర్ స్టాన్ స్వామి మృతిపై స్వతంత్ర దర్యాప్తు

- భారత్‌ను కోరుతూ అమెరికన్ కాంగ్రెస్‌లో తీర్మానం

వాషింగ్టన్ : కస్టడీలో వుంటూ 2021 జులై 5న మరణించిన మానవ హక్కుల కార్యకర్త ఫాదర్ స్టాన్ స్వామి అరెస్టు, కారాగారవాసం, మృతిపై స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాల్సిందిగా భారత్‌ను కోరుతూ ముగ్గురు అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు ప్రతినిధుల సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మానవ హక్కుల కోసం పోరాడే వారిని, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని తీవ్రవాద వ్యతిరేక చట్టాలను దుర్వినియోగం జరుగుతోందంటూ తీర్మానం ఆందోళన వెలిబుచ్చింది. వలస కాలం నాటి దేశద్రోహ చట్టాన్ని రద్దు చేయాలని ఇటీవల భారత సుప్రీం కోర్టు ఇచ్చిన రూలింగ్‌ను ప్రశంసించింది. శాశ్వతంగా రద్దు చేయాలని భారత పార్లమెంట్‌కు విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ సభ్యుడు జువాన్ వర్గాస్, జిమ్ మెక్ గవర్న్, ఆండ్రే కార్సన్‌లు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక మానవ హక్కని తీర్మానం స్పష్టం చేసింది. 1948లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన సార్వజనీన మానవ హక్కుల ప్రకటనలోని 19వ అధికరణలో ఈ విషయం స్పష్టంగా పేర్కొన్నారని తెలిపింది.

నోరు లేనివారి తరపున తన గళాన్ని వినిపించడానికే ఫాదర్ స్టాన్ తన జీవితాన్ని అంకింత చేశారని వర్గాస్ వ్యాఖ్యానించారు. ఆదివాసీల హక్కుల కోసం అవిశ్రాంతంగా ఆయన పోరాడారన్నారు. భారతదేశంలోని అనేక కమ్యూనిటీలకు న్యాయం కోసం ఆయన కృషి చేశారన్నారు.

ఆర్ఎస్ఎస్ ప్లేబుక్ ప్రకారమే నాపై కేసు

- సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్ కార్యదర్శి సలీం



కొల్‌కతా : ఆర్ఎస్ఎస్ ప్లేబుక్‌లోని అధ్యాయాలనే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుసరిస్తున్నారని, ఆమె ఆదేశాల మేరకే తనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆ రాష్ట్ర సీపీఐ(ఎం) కార్యదర్శి మహ్మద్ సలీం విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న 'రాజకీయ గూండాయిజం' సమస్యను లేవనెత్తినందుకే తనపై కేసు నమోదు చేశారని అన్నారు. 'గుజరాత్ అల్లర్ల కేసులో నరేంద్ర మోడీ, అమిత్ షాలు ఉపయోగించిన పద్ధతినే మమతా బెనర్జీ అమలు చేస్తున్నారు. తీస్తా సెతల్వాద్‌పై కేసు పెట్టాలని బెస్ట్ బేకరీ కేసులోని బాధితులు యాస్మీన్ బానో షేక్, జహీరా షేక్‌ల్ని పోలీసులు బలవంతపెట్టారు.' అని సలీం గుర్తు చేశారు. 'రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి మమతా బెనర్జీ ఆదేశాల మేరకే పోలీసులు నడుచుకుంటున్నారన్నది స్పష్టమైయింది. ఏది ఏమైనా, మమల్ని నిశ్శబ్దంగా ఉంచాలని మమత ఉపయోగించే భయంతో కూడిన వ్యూహాలు విజయం సాధించవు. దౌర్జన్యాలు, బెదిరింపులతో నిజాన్ని అణిచివేయలేరు' అని సలీం పేర్కొన్నారు. గత నెలలో ఒక మహిళను టిఎంసి నాయకుడు తజిముల్ హక్ దారుణంగా కర్రతో కొడుతున్న వీడియోను సలీం సోషల్ మీడియాలో షేర్ చేసిన సంగతి తెలిసిందే. వ్యభిచార ఆరోపణలతో ఒక మహిళను దారుణంగా కొట్టడం దేశవ్యాప్తంగా ఆగ్రహానికి దారి తీసింది. దీంతో పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి హక్‌ను అరెస్టు చేశారు. అయితే వెంటనే అతను బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇలా 'వీధి న్యాయం' అమలు చేయడం హక్‌కు సాధరణమైన విషయమని సలీం తన పోస్టులో తెలిపారు. అయితే తనకు తెలియకుండానే తన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిందని, ఈ వీడియోను మహ్మద్ సలీం వైరల్ చేశారని, చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే బాధిత మహిళను తాను అనుభవించిన శారీరక హింసను ప్రస్తావించలేదు.

మంత్రి దామోదరకు ధన్యవాదాలు : టీఎస్ఆర్డీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీఎస్ఆర్డీఏ) ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కార్తీక్ నాగుల తదితర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుత సీనియర్ రెసిడెంట్ల బ్యాచ్‌కు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంలో అర్హత కల్పించారని తెలిపారు. వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జడ్.చొంగ్తూ, రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డాక్టర్ వాణికి వారు కతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలకు మరింత అంకితభావంతో సేవలందించేలా తమకు ప్రోత్సాహం ఇచ్చిందని పేర్కొన్నారు.